ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 251 పేజీలు: 10+4 వెల: 6.50

## అమెరికా ఎన్నికల్లో అంతరిక్షం నుంచే సునీత ఓటు

5లో

## యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26వేల రాకెట్ దాడులు

## ధరల అదుపునకు చర్యలు

### వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



టమాటా, ఉల్లి ధరలు పెరుగుదలపై సమీక్షిస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు బజారు ద్వారా ఉల్లి.టమోటాలను మార్కెట్ కన్నా అత్యంత తక్కువ ధరకు అందిస్తాని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. టమాటా, ఉల్లి ధరలు పెరుగుదల అంశంపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వర్షాలు, వరదలు ప్రభావం,ఇతర కారణాలతో టమోటా,ఉల్లి ఉత్పత్తి తగ్గిపోయాయనే సాకుతో వాటిని బ్లాక్‌చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. >>2

## మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

### అత్యున్నత పురస్కారానికి ఎంపికైన అమెరికన్ శాస్త్రజ్ఞులు

**స్టాక్‌హోమ్, అక్టోబరు 7:** వైద్యశాస్త్రంలో విశేష పరిశోధనలు చేసినందుకుగాను శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్,గారీ కువ్‌కున్‌లకు నోబెల్ పురస్కారం లభించింది. స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ యూనివర్సిటీ, నోబెల్ అసెంబ్లీలు ఈఅవార్డుకు వీరిద్దరిని ఎంపిక చేసాయి. ఇరువురికి 11 మిలి >>2



విక్టర్ ఆంబ్రోస్



గారీ కువ్‌కున్

# ఆ 15 వేల కోట్ల నిధులివ్వండి



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### వరదసాయం రూ.7వేల కోట్లుపైగా కేటాయించండి
### ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు
### రైల్వేజోన్, విశాఖ ఉక్కు, అమరావతికి ప్రపంచబ్యాంకు నిధులు, పోలవరానికి సాయం వంటి కీలకాంశాలపై ప్రధానితో చర్చలు జరిపిన సిఎం
### రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని వినతి

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను అందివ్వడం ద్వారా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రానికి అత్యవసర సహాయక నిధులుగా రూ. 1050కోట్లుపైగా కేటాయించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక ప్రణాళికలో కేటాయించిన రూ.15వేలకోట్లు నిధులను విడుదల చేయాలని కోరారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. బుడమేరు వరదలపై నివేదిక తర్వాత తొలిసారి ప్రధానిని కలిశారు. వరద సాయంగా రాష్ట్రానికి రూ.7వేల కోట్లుకు పైగా కేటా యించాలని చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీని అభ్యర్థించారు.జ రైల్వే జోన్ ఏర్పాటు విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విధులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడటం, పోలవరం నిర్మాణానికి నిధులు విడుదలపై ప్రధానితో చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. రాజధాని అమరావతి నిర్మాణాన్ని రాష్ట్ర సర్కారు అత్యంత ప్రతిష్టాత్మకంగా బావిస్తోందని. ఈ క్రమంలోనే అమరావతి నిర్మాణం కోసం బడ్జెట్ అందించాలని కోరినట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై కీలకంగా చర్చించారు.ఈ విషయంలో సీల్‌లో ప్లాంటును కలిపివేస్తే కలిగే ప్రయోజనాలను గమనించాలని చంద్రబాబు పీఎం మోడీని కోరారు. పోలవరం నిర్మాణం నిధులపై కొంత జాప్యం జరుగుతుందని,దీనికి వెంటనే నిధులను కేటాయించాలన్నారు.కీలకంధయా ఫ్రమ్ వాల్‌ను నూతనంగా నిర్మిస్తున్నందున,ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.నిర్మాణం వ్యయం జాప్యం వలన పెరిగితే ఇబ్బందన్నారు.అందువలన పోలవరం నిర్మాణంలో నిధుల కొరతలేకుండా చూడాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకం చర్చించారు.ఆయన ఇటీవల ప్రపంచ బ్యాంకు అమరావతిలో పర్యటించి రూ.15కోట్లు నిధుల ఇచ్చేందుకు ప్రాథమికంగా అంగీకరించినట్లు సమాచారంవచ్చిందని. తొలి విడత రూ.3500లు కేటాయింపు ప్రతిపాదనలపై శ్రద్ధ తీసుకోవాలని సీఎం చంద్రబాబు పీఎం నరేంద్రమోడీని అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి,అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండిని ప్రధానిని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం ఇవ్వడంతోపాటు మౌలికవసతులను కల్పించాలని >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు. రూపే డిజిటల్ పేమెంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని

## మాల్దీవుల అభివృద్ధిలో భారత్ పాత్ర కీలకం

### ఇరుదేశాధినేతల ద్వైపాక్షిక భేటీలో ప్రధాని మోడీ
### రూపే కార్డు సేవలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని
### భారీ సాయం అందించడానికి ఒప్పందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ద్వీపకల్పదేశానికి కష్టమొస్తే ఆదుకునే విషయంలో ముందుండే తొలిదేశం భారత్ అని ప్రధానిమోడీ అన్నారు. అందుకు అనుగుణంగానే కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా,మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి తొలి లావాదే వీని మోడీ ముయిజ్జు విడియోకాన్ఫరెన్స్ ద్వారా చూసారు.ముందుగా ముయిజ్జు మాల్దీవుల >>2



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మంత్రి అనిత

## వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

### కేంద్ర సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద ఉద్యమం అణచివేతకు అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉన్నామని ఏపీ హోంశాఖా మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాద శక్తులపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నేడు వామపక్ష తీవ్రవాదంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో,విజ్ఞాన్‌భవన్ నందు ఈ సమావేశం నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా రాష్ట్రాల ముఖ్యమంత్రులు,వివిధ రాష్ట్రాల హోం మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక పోలీసు అధి >>2

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

### అడవులకు, జంతువులకు నష్టం జరిగితే సహించం
### విశాఖ ఉక్కు కోసం త్యాగాలు చేసిన వారిని మరవొద్దు
### వన్యప్రాణి వారోత్సవంలో డి.సిఎం పవన్
### సముద్ర జీవసాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిన డి.సిఎం



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వసుదైక కుటుంబంలో సమస్త జీవకోటికి చోటు ఉందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.వాటిలో మనిషి ఒకడు. మన కున్న సాంకేతికత, విజ్ఞానంతో ఇతర జీవ రాశుల కంటే మనం ఉన్నత దశలో ఉన్నాం. మనపై ఆధారపడిన మనతోపాటు జీవనం సాగించే ఇతర జీవ రాశులన్నింటినీ రక్షించుకుంటేనే మనిషి సాగిస్తున్న ఈ దశ స్వచ్ఛంగా సాగిపోతుందన్నారు. ఈ మాటలనే వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. వన్య ప్రాణులు, సముద్ర జీవులు, ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుంది. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ వన్య ప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ హాజరయ్యారు. అటవీశాఖ ఉన్నతాధికారులు, వివిధపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వన్య ప్రాణుల రక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. నల్లమల చెంచులు తమ జీవన విధానంలో వణ్యప్రాణులను దేవుళ్లగా భావిస్తారు. పెద్దపులిని పెద్దమ్మ దేవుడుగా ఎలుగు బంటిని లింగమయ్యగా, అడవిపందిని బంగారు మైసమ్మగా రేసు కుక్కను బవరమ్మగా కొలుస్తారు. మన వేదాలు, పురాణాల్లో సైతం మత్స్యావతారం, కూర్మావతారం. వరాహ అవతారానికి విశిష్టత ఉంది. మనతో పాటు వన్యప్రాణుల రక్షణ వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి పురాణగాథలు చెప్పే గొప్ప విషయాలు ఇవే. సముద్ర జీవుల్ని రక్షించడానికి ప్రత్యేకంగా ఓ సంస్థ పని చేయడం నాకు ఆనందం కలిగించింది. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం వారు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయం. వీరిలో మత్స్యకారులు ఉన్నారు. ఒకప్పుడు వలలో తాబేళ్లుపడితే వాటిని ఒడ్డుకు తీసుకొచ్చేవారు. అలాంటి వారు ఇప్పుడు తాబేళ్లు వలలో చిక్కితే వల కోసి మరీ వాటిని మళ్లీ సముద్రంలోకి వదిలేస్తున్నారు. వేటాడే మత్స్యకారులే ఇప్పుడు రక్షకులయ్యారు. కొన్ని అవసరాలరీత్యా మనిషి సముద్ర జీవులను వేటాడుతున్నాడు. విశిష్టమైన జాతులను మెడిసిన్ కోసమో, ఇతర అవసరాల కోసమంటూ సేకరిస్తున్నాం. అయితే సేకరించే మనిషే వాటి జాతిని పెంచేందుకు కూడా ఆలోచన చేయాలి. లేకుంటే భవిష్యత్తు తరాలకు ఈ విశిష్టమైన అరుదైన సంపదను ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడతాయి. పర్యావరణ వన్య ప్రాణి సంరక్షణతోనే జీవకోటి మనుగడ సాధ్యమనే విషయాన్ని తెలియజేస్తూ అటవీ >>2

## మూడు రోజులు వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెలలోనే అరేబియాలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. తూర్పుగోదావరి, ఏలూరు, అనంతపురం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, ఎన్టీఆర్, అనకాపల్లి, కర్నూలు తదితరల జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఇదే సందర్భంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వేడి వాతావరణం కొనసాగుతోంది.విజయవాడ, విశాఖపట్నం, తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, కావలి, నెల్లూరు, కడప, అనంతపురం, తిరుపతి తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగాయని వాతావరణ శాఖ వివరించింది.

## దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 7 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ఇప్పటికే వందలాది రైలు సర్వీసులను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రయాణికుల డిమాండ్ మేరకు తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం మరికొన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **తిరుపతి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు :**తిరుపతి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 5:10 గంటలకు తిరుపతి న ఉంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07441 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమ వారాల్లో మధ్యాహ్నం 03:00గం.ల >>2

## రూ.290 కోట్లతో రహదారి మరమ్మతులు

### తొలిదశలో 1393రోడ్లకు 7071కి.మీ మేర మరమ్మతులు
### వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లు విడుదల
### రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వెల్లడి

**సచివాలయం, అక్టోబరు 7,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 7071కిమీ రహదారులకు సంబంధించిన 1393 రోడ్లను గుంతలరహిత రహదారులుగా మార్చేందుకు రూ.290కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు."రాష్ట్ర రహదారుల నిర్వహణ,పునరావాసం సవాళ్ళు మరియు ఉత్తమ పద్ధతులు" అన్న అంశంపై నేడు ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది.రోడ్లు భవనాల శాఖ,ఏపి ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లు సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో మంత్రి బిసి జనార్ధన రెడ్డి తన వీడియో సందేశాన్ని అందించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారులను గుంతలు రహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామని,ఈ విషయంలో ప్రభుత్వానికి ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లు టెక్నాలజీ పరంగా సంపూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావడం, ఎంఓయు కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ, గడిచిన కొన్నేళ్ళుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్న స్థితికి చేరా యని,వీటి నిర్వహణ,పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అస్సాం,గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యయనం చేయడం జరిగిందన్నారు.సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.రానున్న కాలంలో ఏడాదికి 9వేల కి.మీ మేరక బాగుచేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ల నిర్వాహణలో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించేం >>2



సోమవారం న్యూఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చలు జరుపుతున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చలు జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రైల్వే అభివృద్ధి కేంద్రం రూ.73,43 కోట్లు పెట్టుబడులకు కేంద్రం ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో పర్యాటనలో భాగం >>2

## లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణి

### డ్వాక్రా సంఘాలకు (పిఎంఇజిపి) ఎంఎస్ఎంఇ హోదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆర్థికంగా మరింత పటిష్టవంతమయ్యేందుకు వీలుగా తమ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆ దిశలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.అయిదు లక్షల వరకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఆ దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) దీనికి అనుసంధానించాలని నిర్ణయించిందని తెలిపారు.డ్వాక్రా సంఘాలు ఎంఎస్ఎంఈ హోదాను కల్పిస్తామన్నారు.డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలను పునరుత్తేజం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు తన వ్యక్తిగత పోస్టుల్లో పలు అంశాలు వెల్లడించారు.. పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న గ్రూప్ రుణాలతోపాటు పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు కూడా అందించి ప్రోత్సహించాలని నిర్ణయించింది. బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణంగా ఇప్పిస్తారు. ఒకే సమయంలో సంఘంలో గరిష్ఠంగా ముగ్గురికి అందించే >>2



సోమవారం ప్రధాని మోడీకి జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల తదితరులు

# ఆ 15వేల కోట్ల నిధులివ్వండి

>> సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. విజయవాడతో సహా ఆగస్టు నెలలో సంభవించిన వరదలు ఊహించని విపత్తుగా ప్రధానికి చంద్రబాబు వివరించారు. వరద చేసిన నష్టం నుంచి బయటపడేందుకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేసారు. కీలకంగా రహదారుల మరమ్మత్తులు నిర్వహణకు అత్యవసర నిధులను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరారు. కీలకంగా వంతెనల నిర్మాణం, మరమ్మత్తులకు సహకరించాలని అభ్యర్థించారు. గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలు పాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లును ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మత్తులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, భోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాల వ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మాదిరికరమైన దిశలో అడుగులు వేయాలనుకుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు. చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం. కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ఇటీవల వివాదస్పదంగా మారిన తిరుమలతిరుపతి శ్రీవారి లడ్డూ అంశంపైన ఈ సందర్భంలో చంద్రబాబును ప్రధాని మోడీ అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం 6:15 కి రైల్వే సమాచార ప్రసారాల శాఖల మంత్రి అశ్వని వైష్ణవ్‌తో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. రాత్రికి లేదా రేపు ఉదయం 10:30 కి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకా నున్నట్లు సమాచారం. రేపు ఉదయం 11:30 కి రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పీయూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరితో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

# రూ.290కోట్లతో రహదారి మరమ్మతులు

>> దుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరమైన పరిశోధనకు సహకారం అందిస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరైన సిఎస్ఐఆర్ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిడా రోడ్ల నాణ్యతలకు సంబంధించిన పరిశోధనల గురించి వివరించారు. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా, ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయిముల్లా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రోడ్ల సమగ్రాభివృద్ధి, నిర్వహణకు అవసరమైన పలు నిర్ణయాలను ఈ వర్క్‌షాప్‌లో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, బిల్డర్స్ అసోసియేషన్ ఏపి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్లు డాక్టర్ రవితేజ, డాక్టర్ ప్రణవ్, డాక్టర్ భరత్, ఆర్ అండ్ బి ఇంజినీర్లు పలువురు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

>>శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఎగ్జిబిషన్ ను పవన్ కల్యాణ్ ప్రారంభించి ప్రతి గ్యాలరీని తిలకించారు. వన్య ప్రాణుల సంరక్షణ, చేపడుతున్న చర్య లపై అధికారులతో చర్చించారు. వన్యప్రాణుల విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఉన్న సముద్ర తాబేళ్ల బొమ్మలను ఆయన ఫోన్లో ఫోటోలు తీసుకున్నారు. సముద్ర జీవ సాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించారు. అక్టోబరు 2 నుంచి 8వ తేదీవరకు జరిగిన వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళగిరి ప్రాంతం పరిధిలోని స్కూళ్లలో అనేక పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన విద్యార్థులకు పవన్ కల్యాణ్ బహుమతులు అందజేశారు ఇక పవన్ కల్యాణ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు , 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరిచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పాడిన పరిశ్రమలను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్ లో పని చేసే ప్రతి ఒక్కరితోపాటు కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ స్పష్టం చేశారు. ఈ పరిశ్రమలు కాపాడుకునేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియజేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాల ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కల్యాణ్ తో సమావేశమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకాకుండా కాపాడాలని ఆ ప్రతినిధులు కోరారు. 12500 మంది ఉద్యోగులు 14 వేలమంది కాంట్రాక్ట కార్మికులు ఉన్నారని వారికి కొద్ది నెలలుగా పలు అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు. విశాఖ ఉక్కును నిలబెట్టుకొనేందుకు కార్మిక ఉద్యోగ సంఘాల తరపున మీరు చేసే ప్రతిపాదనలు వివరించారు అదేవిధంగా మనవైపుఏ నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే వివరాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు.

ఈ సందర్భంగా చర్చల్లో పవన్ కల్యాణ్ కార్మిక ఉద్యోగసంఘాల నేతలతో మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా? అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఐఎన్‌టియూసి , బి.ఎం.ఎస్, సి.ఐ.టి.యు.సి. ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ టి.ఎన్.టి. యూ.సి., డి.ఎస్, యు., యూ.ఎస్.ఈ, వి.ఎం.ఎస్ యూనియన్ యూత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జనసేన పార్టీ పిఏసి సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్రకార్యదర్శి గడసాల అప్పారావు భీమిలి పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళి అర్పిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జ

# వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

>>.కారుల గౌరవ వేతనానికి సంబంధించి రూ. 25.69 కోట్లు రియంబర్స్‌మెంటు చేయాల్సిందిగా కేంద్ర హోం మంత్రిని కోరామని రాష్ట్ర హోంమంత్రి తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. జూన్ 2023లో ఇతరేతర విధుల నిర్వహణ కోసం 5 కంపెనీల సిఆర్‌పిఎఫ్ బలగాలను రాష్ట్ర నుండి బదిలీ చేయడం జరిగిందని, వాటి పునరాగమనంపై చర్చించామని పేర్కొన్నారు. మెబైలు టవర్ ప్రాజెక్ట్ ఫేజ్-2లో భాగంగా కేంద్రం 346 మెబైల్ టవర్లను కేటాయించగా, 211 టవర్లకు సంబంధించి పనులు జరగుతున్నాయని, మిగతా 53కు సంబంధించి పనులు త్వరగా ప్రారంభించాల్సిన అవసరముందని తెలియచేసామన్నారు. రాష్ట్రం లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో 1455.23కి.మీ రోడ్లు, వంతెనల నిర్మాణ సంబంధిత ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వానికి ఇటీవలే సమర్పించడం జరిగిందని, వీటిపై తదుపరి ఉత్తర్వులను ఆశిస్తున్నట్లు తెలిపారు. కొత్తవలస మండలం, రెల్లి వద్ద గ్రేహౌండ్స్ తర్ఫీదు కేంద్రం ఏర్పాటుకు 526 ఎకరాల భూమిని గుర్తించామని, ప్రాజెక్ట్ క్లియరెన్స్ గూర్చి చర్చించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం అరికట్టేందుకు యాంటీ-నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. సామర్థ్య నిర్మాణం, ఇతర రాష్ట్రాలతో సంయుక్త టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సహాయసహకారాలందించాల్సిందిగా కేంద్ర హోంమంత్రిని కోరామన్నారు. ఈ సమావేశ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను వివరించామన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోను తెలుగురాష్ట్రాల నడుమ శాంతి భద్రతల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

>> కు శ్రీకాకుళం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 08:20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**నాందేడ్-బరంపురం మధ్య ప్రత్యేక రైళ్లు** : నాందేడ్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07431 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో మధ్యాహ్నం 3:15 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి ఆదివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07432 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారాల్లో సాయంత్రం 04:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 03:45 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ముద్ఖేడ్, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్, సికింద్రాబాద్, ఖాజీపేట్, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్చాపురం స్టేషన్లలో నిలుస్తాయి.

# లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణి

>> వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా యూనిట్ (జీవనోపాధి) ఉన్నవారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఈ రుణాలు అందిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు అందించాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ.5 లక్షల రుణాలను అందించనున్నారు. లబ్ధిదారుల ఆసక్తి, యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా రుణాన్ని భవిష్యత్తులో రూ.10 లక్షలకు కూడా పెంచుతామని పేర్కొంటున్నారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) పథకం కింద ఎంపిక చేసిన జీవనోపాధి ఏర్పాటు చేసుకున్నవారికి రుణంలో 35శాతం రాయితీ వర్తిస్తుంది. ఉదాహరణకు రూ.లక్షరుణం తీసుకుంటే రూ.35వేలు రాయితీ కింద మిన హాయిస్తారు. మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు నెలవారీ వాయిదాల్లో తిరిగి చెల్లించాలి. 35% రాయితీ వర్తించే..రూ.లక్ష నుంచి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసుకోగలిగే యూనిట్లు ఈ పరిధిలోకి వస్తాయి. కారంపొడి, పసుపు మసాలా పొడి ప్యాకింగ్ యూనిట్, తేనే తాయరీ, బేకరీ, స్వీట్ షాప్, ఐస్‌క్రీమ్, ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్, అప్పడాల తయారీ, వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్, భోజనం (బఫే) ప్లేట్ల తయారీ, డీజె సౌండ్ సిస్టమ్, డెయిరీ(పాడి పరిశ్రమ), పౌల్ట్రీ(కోళ్ళ ఫారాలు) తదితరాలకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం పరిధిలో సహకారం లభిస్తోంది. ఇవి కాక ఇన్నోవేటివ్ ఉపాధి అంశాలకు బ్యాంకర్లును ఒప్పించి రుణాలను అందిస్తారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 423604
2nd Prize Rs.7000/- 39994
3rd Prize Rs.3500/-
08493 18587 19372 32476 53181
53690 57414 60749 83995 97552
4th Prize Rs.200/-
0141 1031 1153 2092 2727
3821 4419 4870 9373 9573
5th Prize Rs.100/-
0492 1089 1639 3495 5463
6170 6676 6710 6764 7561
6th Prize Rs.50/-
0137 0954 3656 5125 7046 8300
0155 1151 3780 5237 7094 8328
0188 1163 3790 5278 7184 8429
0241 1431 3797 5403 7208 8504
0306 1462 3816 5530 7379 8528
0327 1489 3856 5531 7409 8545
0374 1538 3987 5543 7493 8702
0446 1580 4000 6120 7513 8905
0467 1713 4143 6131 7546 9139
0473 1806 4330 6243 7615 9314
0488 2375 4417 6350 7663 9414
0498 2500 4493 6441 7808 9437
0556 2732 4529 6462 7921 9616
0663 2828 4539 6649 7933 9623
0687 2912 4779 6805 7941 9725
0781 3327 4788 6830 8093
0871 3399 5004 6944 8151

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 149399
2nd Prize Rs.7000/- 25118
3rd Prize Rs.3500/-
02583 23550 41058 48459 49171
68231 77085 85580 96023 97125
4th Prize Rs.200/-
0769 1575 2819 3121 4511
5994 6016 6637 8783 9955
5th Prize Rs.100/-
0082 0112 1120 1917 2136
3616 7828 9402 9508 9641
6th Prize Rs.50/-
0210 2228 3946 5174 7002 8376
0230 2369 3965 5205 7145 8377
0331 2460 3982 5748 7216 8384
0377 2466 4010 5904 7301 8533
0395 2504 4013 6116 7544 8539
0402 2641 4108 6147 7596 8793
0637 2677 4125 6161 7665 9073
0717 2753 4138 6451 7714 9167
1104 2754 4249 6481 7730 9237
1167 2941 4414 6485 7735 9255
1221 3101 4432 6525 7819 9394
1366 3144 4639 6536 7872 9792
1492 3416 4668 6578 7946 9830
1520 3579 4831 6642 7960 9912
1704 3624 4835 6772 8034 9965
1905 3920 5061 6794 8153
2158 3934 5132 6895 8169

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 391131
2nd Prize Rs.7000/- 78092
3rd Prize Rs.3500/-
02122 04994 05495 17488 53120
59743 66558 71604 74268 79592
4th Prize Rs.200/-
3063 3389 4059 4500 4560
5653 7705 7733 8079 9828
5th Prize Rs.100/-
0890 2480 5008 5037 5370
5918 5983 7551 8052 8985
6th Prize Rs.50/-
0107 1719 3174 5061 7007 8248
0130 1767 3189 5098 7066 8326
0283 1800 3225 5131 7119 8375
0438 1849 3229 5157 7173 8397
0481 1876 3313 5161 7274 8667
0579 1879 3342 5231 7362 8772
0692 1939 3361 5354 7472 8796
0917 2306 3450 5726 7568 8861
0956 2353 3776 6139 7592 8934
1018 2356 3881 6258 7657 9118
1198 2517 3912 6276 7796 9141
1313 2526 3952 6324 7827 9246
1359 2646 4190 6345 7880 9450
1464 2686 4359 6518 7973 9517
1629 2930 4670 6816 8064 9774
1661 2938 4870 6858 8084
1705 3053 4877 6906 8188

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 454859
2nd Prize Rs.7000/- 22221
3rd Prize Rs.3500/-
09397 13236 27696 36829 46753
87366 88163 90934 93428 98611
4th Prize Rs.200/-
1429 2191 2880 3146 4721
5479 6752 7141 8010 8090
5th Prize Rs.100/-
0748 0883 4143 5332 5655
5791 7698 7764 8618 9725
6th Prize Rs.50/-
0074 1289 2931 4472 6379 7728
0091 1296 2932 4504 6423 7885
0230 1547 2953 4596 6615 7958
0323 1693 3033 4747 6804 7959
0326 1868 3129 4825 6821 8195
0388 1992 3164 5109 6837 8230
0389 2031 3210 5281 6911 8422
0400 2203 3286 5301 6922 8561
0508 2504 3300 5563 6953 8590
0560 2520 3443 5774 7047 8919
0623 2537 3532 5910 7204 9045
0736 2539 3539 5962 7303 9312
1131 2679 3769 6041 7320 9589
1159 2691 3917 6107 7390 9591
1189 2849 3992 6153 7656 9794
1254 2852 4127 6190 7658
1260 2921 4295 6260 7697

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 810597
2nd Prize Rs.7000/- 83670
3rd Prize Rs.3500/-
01444 27296 49749 52953 65535
66171 76908 79380 79401 83387
4th Prize Rs.200/-
0880 1025 1998 2088 2156
4945 5987 7088 8139 9484
5th Prize Rs.100/-
1134 2738 2871 3684 4047
6291 6308 7660 8325 8898
6th Prize Rs.50/-
0043 1883 3563 5428 6782 8918
0534 1954 3694 5473 6801 8979
0570 1991 3727 6029 6815 9036
0613 2145 3761 6073 6875 9181
0787 2161 3792 6100 7078 9256
1026 2266 3828 6103 7109 9297
1218 2364 3920 6105 7127 9417
1221 2516 4001 6108 7500 9458
1237 2537 4020 6225 7684 9472
1251 2695 4036 6232 7923 9477
1349 2780 4206 6241 7959 9509
1413 2816 4300 6253 8336 9677
1416 3092 4532 6319 8462 9758
1423 3191 4562 6378 8513 9771
1436 3229 4866 6584 8786 9842
1533 3504 5019 6595 8807
1543 3540 5312 6603 8844

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 249986
2nd Prize Rs.7000/- 81539
3rd Prize Rs.3500/-
11043 24500 50128 58068 59271
64385 75048 83379 86001 89092
4th Prize Rs.200/-
0315 0461 0481 1013 2655
3195 6045 7533 9644 9782
5th Prize Rs.100/-
0124 0621 1037 1273 1879
4297 6655 7733 8130 8335
6th Prize Rs.50/-
0005 1606 3030 5068 6732 8261
0051 1701 3033 5224 6757 8483
0132 1771 3166 5441 6829 8532
0153 1796 3447 5466 6873 8584
0180 1830 3499 5588 6975 8588
0184 2079 3630 5640 7215 8702
0306 2224 3641 5687 7277 8740
0321 2301 3759 5761 7296 8746
0426 2454 4038 5991 7507 8779
0480 2484 4247 6095 7510 8957
0794 2635 4365 6137 7593 9006
1087 2733 4433 6187 7647 9208
1107 2762 4447 6264 7784 9265
1145 2835 4594 6418 7842 9303
1243 2842 4677 6446 8042 9754
1347 2883 4814 6455 8186
1388 2959 5023 6657 8241

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 778591
2nd Prize Rs.7000/- 01849
3rd Prize Rs.3500/-
14738 18019 19191 29180 43652
56553 60748 63301 93257 97119
4th Prize Rs.200/-
1935 2009 2427 2604 5200
5427 5562 8115 9564 9807
5th Prize Rs.100/-
0795 1909 5003 5367 5905
6522 7650 8790 8886 9443
6th Prize Rs.50/-
0145 2081 3858 5202 6486 8180
0288 2191 3943 5289 6607 8313
0379 2664 4120 5451 6781 8551
0571 2758 4195 5590 7043 8558
0594 2807 4204 5706 7149 8789
0651 2845 4205 5726 7349 8858
0785 2862 4272 5875 7448 8943
0824 3195 4318 6035 7485 9153
1033 3286 4378 6078 7515 9167
1376 3394 4396 6215 7573 9341
1425 3424 4447 6284 7586 9556
1495 3451 4512 6322 7719 9717
1957 3513 4812 6326 7820 9860
1986 3682 4841 6405 7906 9933
2024 3737 4867 6439 7923 9946
2076 3758 4903 6451 8065
2080 3847 5069 6464 8099

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 637285
2nd Prize Rs.7000/- 12446
3rd Prize Rs.3500/-
03678 09476 21531 46320 50567
61603 75085 75233 85159 96878
4th Prize Rs.200/-
1669 1855 1982 4459 4745
6382 6780 8440 8546 8871
5th Prize Rs.100/-
0298 0320 0393 0696 1233
2369 4448 4551 5793 7705
6th Prize Rs.50/-
0062 0987 2607 4718 6716 7905
0101 1278 2637 4782 7016 7970
0206 1282 2717 4835 7069 8020
0257 1285 2746 4894 7090 8131
0446 1434 2893 5026 7154 8194
0477 1443 2978 5100 7172 8205
0508 1445 2990 5358 7235 8858
0509 1594 2996 5369 7308 9109
0543 1724 3018 5558 7342 9119
0555 1842 3159 5732 7425 9173
0596 1911 3296 5802 7460 9240
0641 2035 3765 5869 7524 9545
0654 2125 4084 6041 7578 9747
0656 2141 4106 6408 7760 9792
0664 2151 4231 6454 7762 9877
0723 2245 4351 6511 7800
0880 2465 4387 6585 7804

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 756145
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
12342 39766 43904 50140 58062
58598 62252 75925 83325 92345
4th Prize Rs.200/-
2063 2318 4161 4979 5219
5678 6391 7962 9806 9866
5th Prize Rs.100/-
0096 1289 1484 2100 2264
3172 4800 5922 8073 8742
6th Prize Rs.50/-
0005 1879 3499 5624 7242 8226
0104 1916 3524 5708 7297 8272
0186 1944 3639 5720 7439 8364
0209 1954 3809 5839 7451 8626
0262 1985 3991 6224 7573 8656
0485 2008 4021 6225 7623 9041
0617 2242 4383 6227 7733 9170
0625 2247 4440 6497 7761 9190
0627 2386 4450 6518 7812 9310
0672 2689 4459 6535 7893 9321
0679 2713 4483 6704 7909 9799
0695 2788 4634 6908 8017 9853
0971 2892 4681 7015 8020 9875
1261 3108 4778 7071 8094 9899
1311 3217 4822 7082 8100 9927
1570 3226 5099 7141 8118
1758 3386 5263 7240 8180

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 148732
2nd Prize Rs.7000/- 54682
3rd Prize Rs.3500/-
31798 39987 63309 65134 73327
84696 84757 90718 96778 97876
4th Prize Rs.200/-
0038 0062 1839 2476 3027
5466 6852 7236 8724 9585
5th Prize Rs.100/-
3209 3456 4600 5560 5975
6253 7292 7299 9700 9978
6th Prize Rs.50/-
0000 2126 3366 4817 6590 8080
0050 2152 3595 5027 6674 8087
0168 2190 3612 5046 6713 8230
0249 2218 3629 5201 6734 8235
0470 2224 3781 5230 6764 8858
0478 2324 3790 5312 6780 8918
0587 2397 3986 5377 6835 8953
0719 2538 4094 5422 7170 9061
0808 2586 4105 5433 7210 9242
0825 2617 4214 5550 7635 9402
0870 2636 4216 5599 7642 9491
0885 2676 4359 5616 7665 9658
0890 2712 4364 5660 7672 9868
1067 2915 4477 5687 7769 9906
1223 3098 4522 6177 7859 9968
1462 3107 4766 6271 7949
1468 3252 4803 6371 8073

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 564573
2nd Prize Rs.7000/- 16390
3rd Prize Rs.3500/-
11776 27359 39121 55436 58347
69900 73748 84309 89067 98873
4th Prize Rs.200/-
1620 2372 2504 2516 5407
6825 7455 8443 8558 9472
5th Prize Rs.100/-
0792 1721 1842 4375 5676
7063 7946 9484 9903 9920
6th Prize Rs.50/-
0066 1869 4122 5565 7114 8592
0122 1924 4301 5752 7136 8602
0162 1972 4362 5811 7302 8729
0294 2053 4374 5813 7345 9058
0910 2240 4394 5866 7413 9165
1184 2243 4406 5869 7437 9179
1219 2705 4408 5923 7441 9187
1240 2716 4484 6039 7657 9273
1269 2765 4759 6042 7669 9288
1343 3026 4829 6115 7977 9291
1553 3147 4852 6378 7991 9433
1605 3228 4915 6386 8054 9436
1712 3448 4927 6419 8202 9544
1764 3525 5281 6583 8235 9633
1767 3543 5312 6608 8362 9658
1843 3849 5330 6673 8454
1851 3875 5497 6728 8491

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 863223
2nd Prize Rs.7000/- 76483
3rd Prize Rs.3500/-
15459 19805 22677 38654 41092
55321 65385 71407 95576 98989
4th Prize Rs.200/-
0040 0923 1130 1261 1606
2453 4291 6010 6051 9688
5th Prize Rs.100/-
0192 0239 1288 2889 4586
5516 6303 7477 7945 8556
6th Prize Rs.50/-
0119 1841 3114 4608 7102 8894
0265 1933 3121 4631 7232 8901
0390 2277 3187 4777 7334 8905
0493 2331 3443 4851 7397 9063
0495 2433 3461 5173 7498 9190
0735 2654 3484 5261 7591 9299
0783 2657 3534 5461 7853 9300
1031 2678 3663 5753 7886 9449
1080 2745 3852 5869 7918 9521
1193 2749 3910 5978 8112 9553
1226 2764 3921 6390 8158 9747
1364 2809 4009 6498 8188 9852
1455 2823 4144 6834 8266 9877
1502 2971 4154 6858 8309 9884
1637 3035 4156 6859 8498 9939
1712 3093 4235 6983 8618
1762 3100 4370 7032 8830

# భారత్ పాత్ర కీలకం

>> ప్రతినిధిబృందానికి నా ఆహ్వానం అని మన బంధం శతాబ్దాల నాటిది అన్నారు. భారత్ మాల్దీవులకు అతి దగ్గరి పొరుగుదేశం అని సన్నిహిత మిత్రదేశం అన్నారు. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులకు కీలకస్థానం ఉందన్నారు. ఈ దేశంకోసం స్పందించే దేశాల్లో భారత్ ఎప్పుడూ ముందుంటుందని మోడీచెప్పారు. ఒక పొరుగుదేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించామని, మన సహకారానికి వ్యూహాత్మక దిశా నిర్దేశంచేసేలా అడుగులువేస్తున్నట్లు తెలిపారు. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువనిస్తామని, ఈక్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించామన్నారు. మీ అవసరాలకు అనుగుణంగా 400 మిలియన్ డాలర్లు, మూడు వేలకోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ ఒప్పందంపై సంతకంచేసామన్నారు. అలాగే ఒక ఎయిర్‌పోర్టు ప్రారంభించామని, 700 పక్కా ఇళ్లయూనిట్లను నిర్మించి ఇచ్చామన్నారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. అడ్డు, బెంగళూరులో దౌత్యకార్యాలయాల ఏర్పాటుపై ఇద్దరునేతలు స్పందించారు.

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

>> చంద్రబాబు ప్రధాని మోడీ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలుసుకున్నారు. ఈ విషయాన్ని ఎక్స్‌లో తన వ్యక్తిగత ఖాతాలో సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర రైల్వే ప్రాజెక్టులకు పెండింగ్ నిధుల మంజూరుతో పాటు విశాఖ రైల్వే జోన్ పురోగతిపైనా కేంద్రమంత్రి చర్చించినట్లు చంద్రబాబు తెలిపారు. డిసెంబరు నాటికి విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేసే అవకాశం ఉందన్నారు. విశాఖ రైల్వేజోన్ హామీ నేరవేర్చిన రైల్వే మంత్రికి ధన్యవాదాలు చెప్పానని తెలిపారు. ఏపీలోని మౌలిక వసతులు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడతామని చెప్పారన్నారు. ఏపీలో రైల్వే హౌరా- చెన్నై మధ్య4 లేనింగ్, 73 స్టేషన్లు ఆధునీకరణ జరుగుతుందని వెల్లడించారు, రాష్ట్రంలో మరిన్ని లోకల్ రైళ్ళు ప్రవేశపెట్టవచ్చని, ఏపీలో లాజిస్టిక్, కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. రైల్వేతో భాగస్వామ్యం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తోంది తెలిపారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ పార్లమెంటరీ లీడరు లావు కృష్ణదేవరాయలు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చంద్రబాబుతో ఉన్నారు.

## ధరల అదుపునకు చర్యలు:వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

>> ఈ పరిస్థితిపై నిఘా పెట్టాలన్నారు. దళారుల ఆటకట్టించాలన్నారు. రైతుల నుంచి నేరుగా ఉల్లి, టమోటా సేకరించాలన్నారు. ఇప్పటికి 1.35లక్షల టమోటాలు, 21వేల కిలోల ఉల్లిపాయలు సేకరించి రైతు బజార్లుకు విక్రయానికి పంపిస్తామన్నారు. ప్రతి కుటుంబం నిత్యం వినియోగించే టమోటా .ఉల్లి ధరలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఆధార్‌కార్డు ఆధారంగా వీటిని రైతు బజారులో ఏర్పాటుచేసే స్టాల్స్ ఇవ్వాలన్నారు. ఇదే సమయంలో మార్కెట్‌లో టమోటా, ఉల్లిపాయల అక్రమ నిల్వలను గుర్తించాలన్నారు. మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో టమాట, ఉల్లి కొనుగోళ్లు చేసి రైతు బజార్లలో విక్రయించాలని ఆదేశాలు. ధరలు పెరుగుదల నియంత్రించి సాధారణ ధరలకు విక్రయించే విధంగా చర్యలకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేసారు.

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

>> యన్ల స్వీడిష్ క్రోన్‌లు అంటే డాలర్లలో 1.1 మిలియన్ డాలర్లు అందుతాయి. ప్రతిఏటా నోబెల్ నిర్వాహక సంఘం ముందుగా వైద్యశాస్త్రం నోబెల్ బహుమతులనే ప్రకటిస్తుంది. సైన్స్, సాహిత్యం, మానవతాదృక్పథం విభాగాల్లో కూడా వైద్యశాస్త్రం తర్వాతనే నోబెల్ బహుమతులు ఇస్తుంది. మిగిలిన వాటిని కూడా వరుసవెంబడి ఇస్తుంది. సాహిత్యం, శాంతిస్థాపనకు చేసిన కృషి రంగాల్లో 1901 నుంచి కూడా స్వీడిష్ బిజినెస్ మాన్ ఆల్‌ఫ్రెడ్‌నోబెల్ ఈబహుమతులు అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుపొందిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌పేరిట ఈ అవార్డులు ఇస్తుంటారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మృతిచెందగా 1901నుంచి ఆయన స్థాపించిన ట్రస్టుద్వారా ఈ అవార్డులు ప్రధానంచేస్తున్నారు. శాంతి బహుమతిని మాత్రం ఓస్లోలో ఇస్తుంటారు. రెండు నార్డిక్ దేశాలమధ్య జరిగిన రాజకీయ పునరేకీకరణ సందర్భంగా శాంతి పురస్కారం మాత్రం ఓస్లోలో అందిస్తారు. జన్యునియంత్రణలో కీలకంగా ఉన్న మైక్రో ఆర్ఎన్ఎను గుర్తించడంలో వీరు ఇద్దరు కీలక కృషిచేస్తారు. గత ఏడాది వైద్యశాస్త్రంలో కొందరు ప్రముఖ పరిశోధకులకు ఈ పురస్కారాలు లభించాయి. 1904లో ఇవాన్ పావ్లోవ్ కుక్కలపై చేసిన ప్రయోగాల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషణ జరిపించారు. 1945లో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ ఇంజక్షన్‌ను కనుగొన్నందుకుగాను నోబెల్ పురస్కారం అందుకున్నారు. సైన్స్, సాహిత్యం, ఆర్థికశాస్త్రాల్లో బహుమతులు ప్రత్యేకంగా డిసెంబరు 10వ తేదీ జరిగే వేడుకలో అందిస్తారు. ఆరోజు నోబెల్ వర్ధంతి కావడంతో అదేరోజు స్టాక్‌హోం సిటీ హాల్‌లో ప్రత్యేక వేడుకగా నిర్వహించి పురస్కారాలను అందిస్తారు. అదేరోజు ఓస్లోలో నోబెల్ శాంతిపురస్కారం అందచేస్తారు. ఇతరత్రా ఈపురస్కారాలు వివిధ విభాగాల్లో మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్య విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారంరోజు నోబెల్ శాంతిబహుమతి 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 08-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.11.18,
జ్యేష్ఠ తె.4.07,
వర్జ్యం ఉ.8.24, 10.07,
దు.ఉ.8.30-9.18, 2) రా.10.45-11.33
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.6.40-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** భూములు, గృహం కొనుగోలు చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** స్థిరమైన ఉద్యోగం లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కించు కొంటారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుండును. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచు కొంటారు.

**సింహం:** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

**కన్య :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోగొట్టుకున్న వస్తువులు, పత్రాలు లభ్యమవుతాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుండును. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో చురుకుగా పాల్గొంటారు. విందు, వినోదాలు శుభకార్యాలలో చురుకగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. స్వల్పధనలాభం.

**మకరం:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కుంభం:** చాకచక్యంగా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొంటారు. ప్రముఖుల నుండి కీలకసమాచారం అందుతుంది.

**మీనం :** సంతానం నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వరద బాధితులకు

# రెడ్‌క్రాస్ సాయం..

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఢిల్లీలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయం ముందుకొచ్చింది. ముంపు బాధిత ప్రాంతాల్లో తీవ్రంగా నష్టపోయిన న్యూ రాజీవ్‌నగర్‌లోని 1100 కుటుంబాలకు సుమారు రూ.కోటి విలువగల వంట సామగ్రి దుప్పట్లను పంపిణీ చేసింది. విజయవాడలోని రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సొసైటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.కె.ఫరిడా చేతుల మీదుగా సామగ్రిని అందజేశారు. వారు మాట్లాడుతూ జెనీవాలోని అంతర్జాతీయ ప్రధాన కేంద్రం పంపిన నిధులతో జాతీయ సంస్థ తమ అభ్యర్థనల మేరకు సామగ్రిన కొనుగోలు చేసి, పంపిందని పేర్కొన్నారు. వరదల సమయంలో వైద్య శిబిరాల నిర్వహణతోపాటు ఆహార, నీటి ప్యాకెట్లు అందజేసినట్లు చెప్పారు. దేశంలోనే తొలిసారిగా విజయవాడ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 49 కళాశాలల విద్యార్థులతో క్లైమెట్ యాక్షన్ గ్రూపులు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి రామారావు, బాలాజీ పాల్గొన్నారు.

# స్కందమాతగా జ్ఞానప్రసూనాంబ

## - మహాచండీదేవిగా ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సోమవారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచు స్థలంలోనూ శీతలాంబ అలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది.సోమవారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవాని మాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మగుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళ కళ లాడింది.ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానోఆకట్టుకుంటున్నాయి. ఆలయం లోనికి భక్తులు ఉదయం నుంచి వస్తుంటారు కాబట్టి మహిళా భక్తులు ప్రధాన ఆలయంలో దర ్శనం చేసుకుంటున్నారు. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారువీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మీ అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటేత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రతి రోజూ పట్టణంలోనూ, చుట్టుపక్కల ఉన్న కళాకారులతో సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్కందమాత అలంకారం

# తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేద్దామనుకున్నారు : కాదంబరి జత్వాని

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పుడు కేసు పెట్టి,తనను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేయాలన్న పథకానికి ఉన్నత స్థాయిలోనే కుట్ర జరిగిందని నటి కాదంబరి జత్వాని ఆరోపించారు.ఇందుకు అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారి కేంద్ర కార్యాలయంలోనే వ్యూహరచన చేసారన్నారు. నాటి విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీలను నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులు సీఎంవో కార్యాలయానికి జనవరి 31న పిలిపించారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ . పోలీసు ఉన్నతాధికారులతో కుమ్మక్కయ్యారు. అందుకే నాపై ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే విమాన టికెట్లు బుక్ చేసుకుని విశాల్ గున్నీ బృందం ముంబయికి వెళ్లింది. అని బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది. శనివారం విజయవాడలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఆమె వాంగ్మూలానికి న్యాయాధికారి నమోదు చేసుకున్నారు. ఆమెతో పాటు సాక్షి అయిన గొరపర్తి శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని నమోదుచేశారు. పారిశ్రామికవేత్తపై నేను పెట్టిన అత్యాచారం కేసును వెనక్కి తీసుకోవాలనే ఒత్తిడిలోనే ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయగానే ఆఘమేఘాలపై ముంబయి వచ్చి నాతో పాటు తల్లిదండ్రులనూ అరెస్టుచేయడం కుట్రలో భాగమే. పోలీసు కస్టడీలో నన్ను ఉదయం 8 గంటల నుంచి అర్థరాత్రి 12 వరకు మగ పోలీసు అధికారులే విచారించారు. ఏసీపీ హనుమంతురావు ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ నన్ను విచారించారు. ముంబయి కేసును వెనక్కి తీసుకోవాలని బెదిరించారు .వైకాంగ్రెస్ పా నాయకుడు కుక్కల విద్యాసాగర్ ఫోర్జరీ ఒప్పంద పత్రాన్ని సృష్టించి కట్టుకథ అల్లారు. నన్ను పెళ్లి చేసుకోవాలని విద్యాసాగర్ తెచ్చిన ప్రతిపాదనను 2015లో నే తిరస్కరించా . దీన్ని మనసులో పెట్టుకుని కుట్రకు పాల్పడ్డాడు.

ముంబయిలో నన్ను నా తల్లిదండ్రులను అరెస్టుచేసిన సమయంలో అప్పటి కేసు విచారణ అధికారి సత్యనారాయణ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, శ్రీను, ఏడీసీపీ రమణమూర్తి , ఎస్. ఐ షరీఫ్, దుర్గ తదితరులు నా పట్ల దురుసుగాప్రవర్తించారు. నా ఫోన్‌ను జనవరి 1 నుంచే ట్రాకింగ్ పెట్టి నా కదలికలను తెలుసుకున్నారు.నా తాత్కాలిక డ్రైవర్‌ను బంధువుగా చూపించి అతనికి అరెస్టు సమాచారం చేరవేసినట్లు రిమాండ్ రిపోర్టులో చూపించారు. పోలీసులుబోగస్ పత్రం, తప్పుడు సాక్షులను పెట్టి నమోదుచేసిన కేసు వల్ల నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగింది అని న్యాయాధికారికి ఇచ్చిన వాంగ్మూలంలో కాదంబరీ జెత్వానీ పేర్కొన్నారు.

# లాటరీలో పాల్గొనేందుకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చు:నిషాంత్‌కుమార్



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియలో పాల్గొనేందుకు ఎవరైనా దరఖాస్తు దారు. అతని తరపున ఇతర వ్యక్తులకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. మద్యం విదానంలో ఒక వ్యక్తి ఒక దుకాణానికి లేదా వేర్వేరు దుకాణాలకు ఎన్ని దరఖాస్తులైనా సమర్పించే అవకాశం కల్పించామన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల తరపున వారి ప్రతినిధుల్ని లాటరీలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీనికోసం స్వీయ ధ్రువీకరణ సంబంధిత గుర్తింపు ఐడీతో నిర్దేశిత నమూనాలో అధికారులకు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అద్భుతం

## - మంత్రి సంధ్యారాణి



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు టిటిడి కల్పించిన సదుపాయాలు బావున్నాయని రాష్ట్రమంత్రి సంధ్యారాణి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిబంధనలు పాటించని హోటళ్లు, దుకాణాలు సీజ్


**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమలలో భక్తులను ధరల దోపిడీ చేస్తున్న హోటళ్ళు ,దుకాణాలను టిటిడి విజిలెన్స్,రెవెన్యూ విభాగం సీజ్ చేస్తోంది. వరుసగా చేపట్టిన ఈ దాడుల్లో ఇప్పటికే పలు దుకాణాలు శాశ్వతంగా మూసివేయించారు. తాజాగా బ్రహ్మోత్సవాల వేళ భక్తులను అధికధరలకు దోపిడీ చేయడం, శుభ్రత పాటించకపోవడంతో పిఎసి 2 మాధవనిలయం వద్ద అధికధరలకు ఆహారపదార్థాలు విక్రయిస్తున్న టీదుకాణం, రెండుఫ్యాన్సీ షాపులు సీజ్ చేశారు. గోవర్ధన్‌సత్రాల వద్ద టిటిడి నిబంధనలు అతిక్రమించిన అపరిశుభ్రంగా ఉన్న ఐదు ఫాస్ట్‌పుడ్ సెంటర్‌లను సీజ్ చేశారు. పిఎసి 1వద్ద 3 హాకర్‌లైసెన్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయించి లైసెన్స్ పత్రాలు తీసుకున్నారు. ఇంకా పలువురు నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు.

## బెంగళూరుకు లడ్డూలు నిలుపుదల

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో బ్రహ్మోత్సవాలు జురుగుతుండటంతో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. ఈ కారణంగా బెంగుళూరులోని తిమ్మప్ప ఆలయానికి లడ్డూలను టిటిడి తాత్కాలికంగా సరఫరా నిలిపివేసింది. కొండపై నుండి లడ్డూలు సరఫరా చేసే వాహనాల రాకపోకల్లో తేడాతో ఈనెల 12వ తేదీ వరకు బెంగుళూరుకు లడ్డూలు నిలుపుదలచేశారు.

# రాజంపేట ట్రెజరీలో మాయమైన పురాతన నాణేలు స్వాధీనం

## ట్రెజరీ అటెండర్ అరెస్ట్ - డీఎస్పీ ఎన్.సుధాకర్



పోలీసులు స్వాధీనం చేసుకున్న పురాతన నాణెలు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో తనపై అధికారి ఇబ్బందులు పెడుతుండటంతో సహించలేక ఆయన్ను కూడ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో చివరకు కటకటాలు పాలైన ఉద్యోగి వదంతం ఇది. జిల్లాలోనే ట్రెజరీలో పురాతన నాణెలు మాయం అయిన కేసులో రాజంపేట ట్రెజరీలో పనిచేస్తున్న అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని మీడియా ఎదుట రాజంపేట డీఎస్పీ ఎన్.సుధాకర్, సీఐ ఎల్లంరాజులు హాజరు పరిచారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ రాజంపేట ఎస్టీఓ రమేష్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని ఇబ్బంది పెట్టినట్లు నిందితుడు తెలిపారన్నారు. ఈ కక్షతో ఎలాగైన రమేష్‌రెడ్డిని ఇరుకున పెట్టాలన్న ఉద్ధేశంతో అటెండర్ గత నెల 13న మధ్యాహ్నం సమయంలో స్ట్రాంగ్ రూం తెరచి ఉండటం చూసి గుట్టుచప్పుడు కాకుండా అందులో ఉన్న పురాతన నాణెలు, బంగారు వస్తువులు కాజేశాడు. వీటిని పుల్లంపేట తహాసీల్దార్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే ఓబుళవారి పల్లె పోలీసులు రెండేళ్ల క్రితం 12వేల నగదును స్ట్రాంగ్ రూంలో ఓ కేసుకు సంబంధించి భద్రపరిచారన్నారు. ఈ సొమ్మును కూడ అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డి గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. అయితే గత నెల 21న ఓబుళవారి పల్లె పోలీసులు డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని ట్రెజరీకి వచ్చారు. దీంతో స్ట్రాంగ్ రూం తెరచి చూడటంతో అటు పురాతన నాణెలు(బంగారు నిధి) లేని విశయాన్ని ఎస్టీఓ పసిగట్టారన్నారు. ఈ విశయాన్ని జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్ రాజంపేట అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. డిటీఓ ఫిర్యాదు మేరకు రాజంపేట అర్బన్ సీఐ ఎల్లంరాజు ఇన్విస్టిగేషన్ చేశారన్నారు.

అటెండర్‌పై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. కడప ఎర్రముక్క పల్లెలోని విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన 20.800గ్రాముల పురాతన నాణెలు, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12వేల నగదు మాత్రం విష్ణువర్ధన్ రెడ్డి సొంత ఖర్చులకు వాడుకున్నట్లు అంగీకరించాడని పేర్కొన్నారు. ఈ కేసును త్వరగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దర్యాప్తు అధికారులను అభినందించారని పేర్కొన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

# నేటి గరుడసేవకు ఏర్పాట్లు పూర్తి

## -2 లక్షలమంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం

## టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు,చౌదరి



**తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత వున్న గరుడవాహనసేవ మంగళవారం (నేటి)రాత్రి జరగనుంది. సాయంత్రం 6.30గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 2లక్షల మంది భక్తులు ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలకు దసరా సెలవులు రావడంతో ఇప్పటికే తిరుమలభక్తజనసంద్రంగా మారిపోయింది. గరుడసేవ ఏర్పాట్లుపై తిరుమలలో మీడియాతో ఇఒ,అదనపు ఇఒలు మాట్లాడారు. నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వున్నాయన్నారు. తిరుమలలో మొత్తం 27ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 11గంటల నుండే భక్తులను గ్యాలరీల్లోకి అనుమతినిస్తారు. నిరంతరాయంగా భక్తులకు సాంబార ్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, టీ,పాలు, కాఫీ తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు, పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారని, భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ఉద్యోగులు అందుబాటులో వుంచామని తెలిపారు. తిరుమలలో 8వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు పంపుతామన్నారు. భక్తులకు సంతృప్తికరంగా మూలవర్ల దర్శనం ,గరుడసేవవాహన వీక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు, ప్రణాళికలు సిద్దం చేసుకుని అంకితభావం సేవలందిస్తారన్నారు.

# స్వామివారి చెంత సేవకులుగా తన్మయత్వం

## - వాహనసేవలో ఆకట్టుకున్న కళాప్రదర్శనలు



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో వేంకటేశ్వరునిగా తనను ఏ విధంగా శరణు జొచ్చిన భక్తులను అదేవిధంగా కాపాడుతానని ఇచ్చిన మాటతో దేవుని కొలిచేందుకు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలివస్తుంటారు. తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం కల్పవృక్షవాహన సేవలో జార్ఖండ్,కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాలు ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వికారాబాద్ అశోక్ బృందం కోయనృత్యం,కేరళడ్రమ్స్, జార్ఖండ్‌కు చెందిన కళాకారులు ఛండాలి నృత్యం అద్భుతంగా నిలిచాయి. ఆలయ నాలుగుమాఢవీధుల్లో భక్తితో సేవకులైన జనులు తమకు తోచినరీతిలో ఆడిపాడారు. అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో నేడు భక్తితో కలియుగంలో భక్తులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులవుతున్నారు.

# 'కల్పవృక్ష'ం పై కోనేటిరాయుడు



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై కన్నులపండువగా జరుగుతున్న శ్రీవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్స వాలలో నాల్గవరోజు సోమవారం ఉదయం వేణుగోపాలస్వామి అలంకారంలో శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనాన్ని అధిరోహించారు. ఉదయం నిత్యకైంకార్యలు పూరిచేసుక ్న తరువాత ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని కల్పవృక్షవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి.

ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే భవిష్యత్తు




**విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** సెయిల్ లో కలిపితేనే స్టీల్‌ప్లాంట్ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం ఉంటుందని ఇప్పటికే కేంద్రఉక్కుశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక ్టర్ సాగి విశ్వనాధ్ రాజు అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖస్టీల్ ప్లాంట్ సమస్యపై ఎంపీలు ఎమ్మెల్యేలు తో నారా లోకేష్ సమీక్ష నిర్వహించారని సెయిల్ సభ్యునిగా తనను ఆహ్వానించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అంతా కలిసి సెయిల్ లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనమే అని తీర్మానించార న్నరు. సెయిల్ లో స్టీల్ ప్లాంట్ కలిపితే ఉక్కు టన్నుకు 10వేలు తగ్గుతుందని. ఏడాదికి ఒక బొడ్డు విషయంలో 1200 కోట్లు అదనంగా చెల్లిస్తున్నారని. ఏపీ నుంచి ప్రజా ప్రతినిధులు అంతా కలిసి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ఉద్యమానికి అభినందనలు తెలిపారని చెప్పారు. ఎక్కడ ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఉద్య మాన్ని చేస్తున్నారని సెయిలలో ఉన్న పాలసి స్వల్ప మార్పు చెయ్యాలని మంగళవారం ఢీల్లీలో స్టీల్ ప్లాంట్ మీద కీలక సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నాదని. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ కూటమి ఎంపీలు చిత్తశుద్దితో పనిచేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత ్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ తీసేసి అక్కడ రాజధాని భవనాలు నిర్మాణం చేయాలని ఆలోచిం చిందని. స్వయంగా అప్పటి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ విషయం వెల్లడించారని చెప్పారు. ఒక్కసారి సెయిల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయి ఆయన అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి దర్శనంచేసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ - మాధురితో రావడంపై విమర్శలు

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ సోమవారం ఉదయం తిరుమలకు మాధురితో కలసి వచ్చారు. ఆయన ఆమెతో కలసి రావడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కుటుంబసభ్యులుండగా ఏడుకొండలవాని దర్శనానికి ఎంఎల్‌సి తన ప్రోటోకాల్‌లో ఆమెను తోడుగా తీసుకురావడం విమర్శలు వ్యక్తమయ్యాయి. సోమవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 07382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com.**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 06 | Karimnagar, Kurnool, Mahabubnagar, Secunderabad - I, Secunderabad - II, Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/ | 03 | Golconda & Secunderabad-I (02) |
| Medical Officer | MBBS | 75,000/- | 24 | Anantapur, Eluru, Giddalur (03), Golconda (02), Guntur (02), Kadapa, Khammam, Karimnagar, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad - I (07) & Vijayawada (02) |
| Gynaecologist | MD/MS in General Medicine | 1,00,000/- | 01 | Secunderabad-I |
| Dental Officer | BDS | 75,000/- | 08 | Anantapur, Eluru, Golconda, Kurnool, Mahabubnagar, Secunderabad - II (02) & Vijayawada |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 03 | Anantapur, Mahabubnagar & Secunderabad - II |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 12 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad - I (02), Secunderabad - II & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 07 | Anantapur, Golconda, Guntur, Karimnagar, Mahabubnagar Secunderabad-I, Secunderabad-II |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces). | 28,100/- | 01 | Golconda |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 03 | Kadapa, Kurnool & Mahabubnagar, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | Chittoor, Giddalur & Golconda |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking, Computer Application | 28,100/- | 01 | Secunderabad - I |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Khammam & Vijayawada |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Anantapur, Eluru, Guntur, Khammam, Mahabubnagar & Nellore |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 05 | Eluru, Giddalur, Guntur, Khammam & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Golconda, Kadapa, Khammam, Karimnagar, Mahabubnagar, Secunderabad - I & Secunderabad - II |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 05 | Golconda, Karimnagar, Kurnool, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 02 | Golconda & Vijayawada |
| Poen | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 01 | Secunderabad - I |

**Please Read All Instructions Carefully - (2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see **website www.echs.gov.in.** Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No 07382361574 & email ID: echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **20 Oct 2024 (1800hours).** Any application received after **20 Oct 2024** will not be accepted. **Online applications will not be accepted. (4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW.**

వార్త

ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో, దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.

-స్వామి వివేకానంద

# యుద్ధాలతో మరింత ఆర్థిక సంక్షోభం

**ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి.**



డాక్టర్ చిట్యాల రవీందర్

రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్-హమాస్ యుద్ధాలు ఒక ప్రపంచవ్యాప్త సంక్షోభానికి దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు కేవలం ఆయా దేశాలకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలకు ప్రభావం చూపిస్తున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, ప్రజల జీవన విధానాలు ఇలా అన్ని విభాగాల మీద యుద్ధాల ప్రభావం తీవ్రంగా కనపడుతోంది. ఈ రెండు ప్రధాన యుద్ధాల కారణంగా జరుగుతున్న పరిణామాలు, ఆర్థిక అస్తవ్యస్తానికి కారణం అవుతున్నాయి. రష్యా,ఉక్రెయిన్ మధ్య జరిగిన ఘర్షణలకు ఒక చారిత్రక నేపథ్యం ఉంది. 2022లో మొదలైన ఈ యుద్ధం నిజానికి సోవియట్ యూనియన్ కాలం నాటి భౌగోళిక, రాజకీయ విభేదాలకు పునాదిగా ఉంది. రష్యా, ఉక్రెయిన్‌పై చేసిన దాడి వారి పొరుగువారి గుండెల్లో భయాన్ని నింపింది. ఆ ప్రాంతంలో దౌత్య సంబంధాలు సంక్లిష్టమైన పరిస్థితులకు దారితీశాయి. ఉక్రెయిన్ ఎల్లకాలం ఒక సమాధాన పూర్వక పరిష్కారం కోరుకుంటూ వచ్చినప్పటికీ, పరిస్థితులు మరింత దిగజారాయి. ముఖ్యంగా నాటో, పాశ్చాత్య దేశాల మద్దతుతో ఉక్రెయిన్ తాము స్వతంత్రతను కాపాడుకోవాలని నిర్ణయించుకుంది. ఈయుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ మౌలిక సదుపాయాల ధ్వంసం ఒక విపత్కర దశలోకి చేరుకుంది. విద్యుత్‌గిడ్లు, నీటిపారుదల వ్యవస్థలు, రవాణా మార్గాలు, అనేక ముఖ్యమైన సౌకర్యాలు నాశనం అయ్యాయి. ఈ విధ్వంసం అనేక శతాబ్దాల సాధనను, ప్రగతిని తుడిచిపెట్టేసినట్టుగా చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ రెండు దేశాలూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైనవి. ఉక్రెయిన్, గోధుమల, సన్‌ఫ్లవర్ ఆయిల్, ఇతర కీలక వ్యవసాయ ఉత్పత్తుల ప్రపంచ దిగుమతి, ఎగుమతుల్లో ప్రధాన పాత్ర వహిస్తోంది. అలాగే రష్యా గ్యాస్, పెట్రోల్, ఇతర ఖనిజ సంపదల రవాణాకు ప్రధాన కేంద్రంగా ఉంది. ఈ యుద్ధం ఆ ప్రభావాన్ని అసమానమైన స్థాయికి తీసుకెళ్లింది. రష్యా మీద విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా ఆయా ఉత్పత్తుల సరఫరా గణనీయంగా తగ్గిపోయింది. గోధుమల ఎగుమతి తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార సమస్యలు తీవ్రంగా ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యదేశాల్లో గోధుమల ధరలు పెరగడం వల్ల ఆహారసంక్షోభం తలెత్తింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి పాశ్చాత్య దేశాలు రష్యాపైన ఎన్నో ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు రష్యా ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. రష్యా మీద దాదాపుగా అన్ని ప్రధాన ఆర్థిక వనరులకూ పాశ్చాత్య దేశాలు ఆంక్షలు



విధించాయి. ఉక్రెయిన్‌కి సాయంగా ఆయుధాలు, రక్షణ సంబంధ ఉత్పత్తులు అందించడంతో యుద్ధం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. పాశ్చాత్యదేశాల సహాయం ఉక్రెయిన్‌కి ప్రాణదాయకంగా నిలిచినప్పటికీ రష్యాపైన దీని ప్రభావం మరింత భీకరంగా మారింది. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఉత్పత్తి విధానాలు స్తంభించిపోయాయి. విదేశీ వాణిజ్యాలూ తగ్గిపోయాయి. ఫలితంగా స్థానిక మార్కెట్లలో ధరలు పెరిగాయి. విదేశీ పెట్టుబడులు రష్యాలో తగ్గడంతో ఆ దేశానికి ఉన్న నాణ్యతను తగ్గించాయి. అంతర్జాతీయ సంస్థలు రష్యా నుండి ఉపసంహరించుకోవడం కూడా,రష్యా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలను తెచ్చింది. ఇజ్రాయిల్, హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం పరిస్థితి కూడా చాలాక్లిష్టంగా మారింది. హమాస్ రాకెట్ల దాడులు, ఇజ్రాయిల్ సైనిక చర్యలు గాజా ప్రజలపై తీవ్ర ప్రతికూలతను చూపించాయి. ఇజ్రాయిల్‌కు ఉన్న ఆధునిక ఆయుధాలు, రక్షణ వ్యవస్థలు ఈ విభేదాన్ని మరింత ఉద్రిక్తతకు గురిచేశాయి. ఇజ్రాయిల్ తన ప్రజలను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుండగా, హమాస్ వారి దాడులను కొనసాగిస్తూ, ఆ దేశపు భద్రత వ్యవస్థను పాడు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ యుద్ధం అక్కడి మౌలిక సదుపాయాల ధ్వంసానికి దారితీసింది. విద్యుత్,నీటి వనరులు, ఆస్పత్రులు వంటి ముఖ్యమైన సౌకర్యాలు యుద్ధం వల్ల దెబ్బతిన్నాయి. గాజాలో వేలాది ప్రజలు తమ జీవితాలను కోల్పోతుండగా, ఇజ్రాయిల్ సైనికులపై కూడా ప్రభావం పడింది. ఈయుద్ధం ఫలితంగా ఆర్థిక సంబంధాలు కుదిపేయబడ్డాయి. ఇజ్రాయిల్‌లో సాంకేతిక రంగంలో ఉన్న కంపెనీలు కూడా యుద్ధపు పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ పెట్టుబడులు కోల్పోతున్నాయి.ఈ యుద్ధాలు కేవలం ఆదాయ దేశాలకే కాదు, సమీప ప్రాంతాలకు కూడా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాల్లో ఇంధన కొరత ఏర్పడింది. యూరోపియన్ యూనియన్ ప్రధానంగా రష్యా నుండి గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూ ఉంది. ఈయుద్ధం తర్వాత, వారు ఇతర దేశాల నుండి ఇంధనాన్ని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధం కూడా ఈ మధ్యప్రాచ్య ప్రాంతంలో దౌత్య సంబంధాలను పూర్తిగా మార్చేసింది. ఇరాన్, సిరియా, ఇతర అరబ్ దేశాలు కూడా ఈయుద్ధం పట్ల తమ ప్రతిస్పందనను వ్యక్తపరుస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి. ●

# పొంచి ఉన్న పాల సంక్షోభం!


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నం ఏమాత్రంఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పౌష్టికాహారంగా, వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులాఅంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారుకరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. ఇదేదో మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. ప్రధానంగా పెరుగుతున్న అవసరానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెంచడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కొరతను తీర్చేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. భారతదేశంలోనేకాదు, ప్రపంచవ్యాప్తంగా కల్తీపాలు మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణమిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో న్యాయస్థానాలు కూడా కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సంఘటనలు బయటపడినప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గుతీసి అడిగింది. ఈ దురాగాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. భారత్‌లో యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు. దేశవ్యాప్తంగా ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్టు అనధికార అంచనాలు. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. వాస్తవంగా పాల కొరత సమస్య ఈనాటిది కాదు. 1970కి పూర్వమే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం భారీగా ఉండడంతో దాన్ని అధిగమించేందుకు దేశంలో శ్వేతవిప్లవానికి నాందిపలికారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతులను ప్రోత్సహించారు. మొత్తానికి అటు ప్రభుత్వం, ఇటు రైతులు చేసిన కృషి ఫలితంగా 1998 నాటికి అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా భారత్ అవతరించింది. 2022-23 దేశీయంగా రోజువారీ తలసరి పాల లభ్యత నాలుగువందల యాభై తొమ్మిది గ్రాములు. ప్రపంచ సగటు కన్నా అధికస్థానంలో నిలబడింది. అటు రైతులకు కూడా ఎంతో చేయూతగా మారింది. దాదాపు ఎనిమిది కోట్ల మందికిపైగా రైతులకు అంతోఇంతో ఉపాధి కల్పిస్తుంది. గత దశాబ్దకాలంలో పాల ఉత్పత్తి ఆరుశాతం వృద్ధి చెందింది. కానీ ఉత్పత్తితోపాటు సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి.ముఖ్యంగా దాణా ధరలు అందుకోలేనంతగా పెరగడంతో పోషకాలతో కూడిన మేత కరవు ఏర్పడింది. ప్రభుత్వం కల్పిస్తున్న పశువైద్యం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. ఇటీవల కాలంలో కార్మికుల కొరతతోపాటు సమస్యలు కూడా పెరగడంతో చాలా డెయిరీలు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో ఉన్నాయి. కేవలం పాడినే నమ్ముకున్న రైతులు నష్టాలఊబిలో కూరుకుపోతున్నారు.మరొక పక్క డెయిరీ ఉత్పత్తులైన పెరుగు,ఐస్‌క్రీమ్,నెయ్యి,వెన్న, పన్నీరు తదితరాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఆ స్థాయిలో పాల ఉత్పత్తులు పెరగడం లేదు. వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు విపరీతంగా కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీఎత్తున కల్తీ తనిఖీల్లో వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఇప్పుడు తాజాగా సాక్ష్యాత్తు తిరుపతి వెంకన్న ప్రసాదం లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లుబుకాయి. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం కమిటీని కూడా వేసింది. డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కల్తీ పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ముఖ్యంగా దాణా నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఈపరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో, పథకాలతో ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి పాల పదార్థాలను ఉత్పత్తి చేస్తూ విదేశాలకు ఎగుమతులు చేయాలి. పశువైద్య సేవలను మరింతగా విస్తరించే ఏర్పాటు చేయాలి. అప్పుడే పాల కొరత సమస్యను అధిగమించి కల్తీ ముప్పు తప్పుతుంది.

> మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

> మనకు గల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

## ప్రజావాక్కు



### కేంద్ర నేర దర్యాప్తు సంస్థలు నిర్లిప్తత వీడాలి!

రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల వైకాపా పాలనలో అనేక విధానపరమైన నిర్ణయాల్లో వేల కోట్ల రూపాయలు అక్రమంగా పాలకుల జేబులోకి వెళ్లినట్లు పత్రికల్లో పూర్తి ఆధారాలతో కథనాలు వస్తున్నాయి. ఇసుక, మద్యం వ్యాపారాల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర బిజెపి నేతలు కేంద్ర మంత్రులకు రాతపూర్వక ఫిర్యాదులు ఇచ్చారు. అవకతవకల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు పాలకుల ఆదేశాలను ధిక్కరించే పరిస్థితి లేదని ఇప్పుడు నీళ్లు నములుతున్నారు.అంటే అక్రమాలు జరిగినట్లు అంగీకరించినట్టే కదా?తాజాగా తిరుమల తిరుపతిదేవస్థానం వారు కొనుగోలు చేసిన నెయ్యిపైనా తీవ్ర ఆరోపణలు వచ్చాయి. చివరకు సుప్రీంకోర్టు దర్యాప్తునకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.పర్యావరణ హాని ఇంతా అంతా కాదు. అయినా ఏ ఒక్క అంశంలోనూ కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేసింది లేదు. సిబిఐ విచారణకు చేపట్టిన అనేక కేసులు యేళ్ల తరబడి అంగుళం ముందుకుపోవడం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అనుమతులను వ్యతిరేకించాలి

భారతదేశం స్వాతంత్ర్యం పొందడానికి కాంగ్రెస్ పార్టీ అవలంబించిన కలుపుకుపోయే విధానం, ఐక్యత రాగం, నిర్మాణాత్మక విధానాలు, హిందూముస్లిం సమైక్యంగా ఉండాలని కోరుకుంది.ఫలితంగా మహాత్మాగాంధీని కోల్పోయింది. స్వతంత్ర భారత తొలిప్రధాని పండిట్‌జవహార్‌లాల్ నెహ్రూ సామ్యవాదం తీసుకు వచ్చారు.ఫలితంగా ఉన్నత వర్గానికి చెందిన సనాతన వాదుల ఓట్ బ్యాంకు కోల్పోయింది. నేటి కాంగ్రెస్ తెలంగాణ విడదీసింది. కన్‌స్ట్రక్షన్ కంటే డిస్ట్రక్షన్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుమతులు ఇచ్చేది ప్రభుత్వాలే.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ల కంటే కొంత పెంచి ఇస్తున్న సామాజికపెన్షన్లను అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు.అనేనిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖుకల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపివేస్తారనే ప్రచారం భయ పెడుతోంది.

-బి.నరసింహారావు, నల్గొండ

### పండుగ పేరుతో అదనపు దందా

యేటా దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండగ రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ప్రయాణికుల నుంచి ఇష్టానుసారం సొమ్ము వసూలుచేస్తున్నారు.ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. సాధారణ రోజుల్లో వీటికి పెద్దగా డిమాండ్ ఉండకపోవడంతో ప్రయాణికుల నుంచినిర్ణీత మొత్తంలో సొమ్మును వసూలు చేస్తుంటారు. పండగ రోజుల్లో మాత్రం వీరిని నియంత్రించలేకపోతున్నారు.ఏరోజుల్లోనైనా సరే ప్రయాణించే దూరాన్ని బట్టి నిర్ణయించిన టికెట్‌ల ధరల ప్రకారమే ప్రయాణికుల నుంచి సొమ్మును వసూలు చేయాల నేదినిబంధన. దీన్నిఅతిక్రమించే వారిపై రవాణా చట్ట ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రవాణా శాఖ అధికారులకు ఉం టుంది. కానీఆశాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి

కేంద్ర రైల్వేశాఖ పలు స్టేషన్‌ల ప్రాముఖ్యతను గుర్తించి ఆ స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి. ప్రస్తుతం కొన్ని స్టేషన్‌లలో పలు రైళ్లు నిలపడం లేదు. ఈ కారణంగా ముందు స్టేషన్‌లలో దిగి చాలా వ్యయప్రయాసలతో తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి వస్తుంది. ప్రతి సామాన్యుడు రైలు ప్రయాణం కోరుకుంటాడు. కానీ ఇలా కొన్ని స్టేషన్‌లలో నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలుపుటకు రైల్వే శాఖ వారు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి

నిజానికి తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థం అవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి ఒక శాతం మాత్రమే.

-బి. అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అంతరిక్షం అంతుచిక్కని ఓ మహాద్భుతం

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో శాస్త్ర సాంకేతిక డిజిటల్ యుగపు నవ విప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంలో ఊహించలేనంతగా మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి నక్షత్ర గ్రహాలదాకా మానవుడు సృజించని తావులేదు. అర్థం చేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడానికి అంతరిక్ష పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు గ్రహశకలాలు లాంటి అతి భారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోని సూర్యమండలంలో భానుడు కేంద్రంగా ధరణితో కూడిన నవగ్రహాలు, చందమామ లాంటి సహజ ఉపగ్రహాలున్నాయి. అనేక గ్రహాల్లో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు గ్రహ ఉపగ్రహాలలో దాగిన మూలకాలు, పదార్థాల విశ్లేషణ, అంతరిక్ష గ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుగుతూనే ఉన్నాయి. భారత ప్రతిష్టాత్మక ఇస్రో సంస్థ ప్రయోగించిన 'చంద్రయాన్-3' విక్రమ్ లాండర్ విజయవంతంగా చందమామ ఉపరితలంపై వాలడం, ప్రజ్ఞారోవర్లు ఉపరితలం మీద పరిశోధిస్తూ కదలడం లాంటి అసాధారణ ఫలితాలు దేశ ప్రజలను విస్మయపరిచింది. అదే విధంగా ఇస్రో ప్రయోగించిన 'ఆదిత్య ఎల్1 విజయవంతంగా దూసుకుపోతూ 9.2 లక్షల కి.మీ దాటి గురుత్వాకర్షణ పరిధి వదిలి భానుడి గుట్టు విప్పేందుకు ముందుకు సాగుతోంది. అంతరిక్ష అంతుచూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈక్రమంలోనే ప్రతియేటా అక్టోబరు నాలుగునుండి




పది వరకు విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.06.12.1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయి.2016లో నాసా ప్రయోగించిన 'ఓసిరిస్-రెక్స్' స్పేస్‌క్రాఫ్ట్ బెన్నెటా అనే భారీ గ్రహశకలం చేరి, యేడేళ్లుగా తర్వాత అక్కడ లభించిన గులకరాళ్లు, ధూళి కణాల సాంపుల్స్ తీసుకొని వచ్చి ఇటీవలే ఎంపిక భూఉపరితల ప్రాంతానికి చేరడం ఓ అద్భుత ప్రయోగంగా నిలుస్తున్నది. అదేకాకుండా గతంలో భూగ్రహాన్ని ఢీకొట్టే అవకాశం ఉన్న గ్రహశకలాలను ధ్వంసం లేదా దారి మళ్లించడానికి కూడా అమెరికన్ నాసా సంస్థ చేసిన డార్ట్ ప్రయోగాలు సఫలం కావడం ప్రపంచ మానవాళికి శుభవార్తగా వ్యాపించింది. 24 నవంబర్ 2021న ప్రయోగించిన డార్ట్ స్పేస్ క్రాఫ్ట్ 11 మిలియన్ కిమీ దూరంలో 526 అడుగుల వ్యాస పరిమాణం ఉన్న డైమార్ఫోస్' గ్రహశకలాన్ని 26 సెప్టెంబరు 2022న ఢీ కొట్టడంతో గ్రహశకలం ముక్కలు కావడం,దారి మళ్లడం జరిగింది. ఇలాంటి అద్భుత అంతరిక్ష ప్రయోగాలతో విశ్వమానవాళి మనుగడ సుగమం అవుతున్నది. డార్ట్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో భూమిని ఢీకొట్టే అవకాశం కలిగిన గ్రహశకలాల దారిని మళ్లించడానికి మార్గం సుగమం అయింది. ఈ యేడాది ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2024 థీమ్‌గా అంతరిక్షం, వాతావరణ మార్పులు అనబడే అంశాన్ని తీసుకున్నారు. విశ్వఅంతరిక్ష పరిశ్రమలో దాదాపు 22శాతానికిపైగా మహిళా శక్తి వినియోగించబడుతున్నది. అంతరిక్షంలో మహిళలు దూసుకుపోవడానికి ఐరాస్ 'స్పేస్ 4 వుమెన్' అనేనినాదంతో అంతరిక్ష వైజ్ఞానిక శాస్త్రం, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఎక్స్‌ప్లోరేషన్ రంగాల్లో పలు ప్రణాళికలు వేస్తున్నారు.ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయం ప్రతిపత్తిగల 'భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ' ఇస్రోను నెలకొల్పడం జరిగింది. ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ ప్రయోగించడం జరుగుతోంది. ●

# తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

నిజంగానే నిషేధిత మావోయిస్టు పార్టీకి మరోసారి కోలుకోలేని గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా ఒకేసారి 36 మందికిపైగా గెరిల్లాలు ఇటీవల అక్టోబరు నాలుగున అబూజ్‌మాడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మరణించారు.మరి కొందరు తీవ్రంగా గాయపడి ఉంటారని భావిస్తున్నారు. వీరికి చెందిన ఆధునిక ఎకె.47తో సహా పలు ఎస్‌ఎల్‌ఆర్ ఇతర ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే వారికి సంబంధించిన డాక్యుమెంట్లు విప్లవ సాహిత్యం కూడా లభ్యమైంది. ఈ సంవత్సరం ఆరంభం నుంచి మావోలకు ఇలాంటి ఎన్నో గట్టి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆయుధాలను కోల్పోతూనే ఉన్నారు. కేంద్ర కమిటీ, ఆయా రాష్ట్రాల కమిటీ సభ్యులు సైతం ఎన్‌కౌంటర్లలో కన్నుమూసిన విషయం విదితమే. తమకు పెట్టని కోటగా భావించే దండకారణ్యంలోని అబూజ్‌మాడ్ ఇకఎంతమాత్రం రక్షణ కవచం కాదని తేలిపోయింది. అయినా దింపుడు కళ్లెం ఆశతో తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తా అని మావోలు నినదించడం విడ్డూరం. ప్రజాస్వామ్యవ్యవస్థలో అలాంటి యత్నాలకు, నినాదాలకు మాన్యత లేదని, ఫలవంతం కావని దశాబ్దాల క్రితమే రుజువైనా మొండిగా, మూర్ఖంగా అదే నినాదంతో ముందుకెళుతూ అమూల్యమైన పేదల ప్రాణాలను బలిఇస్తున్నారు. ఇదెంతవరకు ఆమోదయోగ్యమవుతుంది? అమరుల వారోత్సవాలు, వార్షికోత్సవాల పేరిట పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ)ను కదంతొక్కించాలని ఆశపడటం అత్యాశగానే పరిణమిస్తోంది. దాదాపు వంద సంవత్సరాలక్రితం చైనాలో అక్కడి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావో ఇలా కొండ, గుహల్లో, అరణ్యాలలో తలదాచుకుంటూ 'లాంగ్‌మార్చ్' చేసి 1949 లో విజయం సాధించాడు. కాబట్టి ఆ నమూనాలో ఆ మార్గంలో గెరిల్లా సైన్యాన్ని నడిపి విజయం సాధిస్తామని భారత మావోయిస్టులు చాలాకాలంగా కలగంటున్నారు.కాని వందేళ్ల క్రితపు సామాజిక,ఆర్థిక,రాజకీయ పరిస్థితులు నేడు ఉన్నాయా? అంతర్జాతీయ సమీకరణలు నిశ్చలంగా అలాగే కొనసాగుతున్నాయా? అన్న ప్రశ్నలను మాత్రం వారు వేసుకోకుండానే మార్క్స్, లెనిన్ మావో ఆలోచనా మార్గంలో ముందుకు సాగుతామని దశాబ్దాల పాటు అడవులను ఎరుపెక్కించడంలో అర్థమేముంటుంది? ఇది నిరర్థకమని అతి సాధారణ పౌరుడికి సైతం తెలుస్తోంది. అయినా మావోలు కాలం చెల్లిన ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. హేమాహేమీలైనా తమ 'థింక్‌ట్యాంక్' ఈ మాత్రం అవగాహన ఆలోచనలు లేకుండా, కుతర్కాలతో, మొండి,మూర్ఖపు వాదనలతో ఉసిగొల్పడం మహావిషాదం.చైనాలో పోరాటాన్ని ప్రారంభించిన పాతికేళ్లలోనే మావోనాయకత్వంలో ఆనాడు అధికారం చేపట్టారు. ఆ ఉచ్ఛదిశలో అంటే 1940 దశకంలో భారత్‌లోనూ ఆ రకమైన పోరాటాలు, ఉద్యమాలు కొన్ని జరిగాయి. ఉదాహరణకు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని పేర్కొనవచ్చు.ఇక్కడ ఆ పోరాటాన్ని విరమించుకుని, 1952 లో తొలి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంటామని అప్పటి సిపిఐ బీరాలు పలికింది. వారి అంచనాలు ఎంత పేలవమైనవో దీన్నిబట్టి ఊహించుకోవచ్చు.



అలా భారతదేశంలో మార్క్సిస్టు, మావోయిస్టు భావజాలానికి ఆదిలోనే హంసపాదు పడింది. భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ప్రజలే కేంద్రంగా వారి అభివృద్ధి, దేశాభివృద్ధిగా భావిస్తూ ప్రపంచంలో సగర్వంగా తలెత్తుకుని ముందుకు సాగుతున్న 'దృశ్యం' అందరికి తెలిసిందే. వామపక్ష తీవ్ర వాద భావజాలంగల వారు ప్రజల ముఖ్యంగా పేద కార్మిక, కర్షకుల పేర వారి నెపంతో 'రాజ్యాధికారం' సాధించాలని, అదీ తుపాకిగొట్టం ద్వారా మాత్రమే సాధిస్తామని స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల నుంచి కలలుకంటూ ప్రయత్నాలు ఆరంభించారు. ఆ తానులోని ముక్కలే నేటి మావోయిస్టులు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని వందేళ్లకు పూర్వమే మహాకవి గురజాడ అన్నప్పటికీ మావోయిస్టులకు 'దేశమంటే రాజ్యాధికారమే' అనిపించడం,కనిపించడం ఎంత విచిత్రం? కోట్లాదిమంది శ్రామిక జనం పేదల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం అవసరమని, తుపాకి గొట్టం ద్వారా సాధిస్తామనడం ఎంతటి అజ్ఞానం? ప్రజల పేదరికం, అమాయకత్వం,అజ్ఞానం, వెరసి బలహీనతను ఆసరా చేసుకుని మావోలు ఇలా కాలం చెల్లిన ప్రణాళికలతో పోరుబాట పట్టి వందల వేల మంది ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసేలా చేయడం,వారి సంపదతో కొనుగోలు చేసిన మారణాయుధాలు, మందుగుండు విధ్వంసానికి, వినాశనానికి ఉపయోగించడం విజ్ఞత ఎలాఅనిపించుకుంటుంది. చైనాలో మావో మరణానంతరం ఆయన సహచరుడు డెంగ్ జియావోపింగ్ అధికా రం చేపట్టాక మార్క్సిజాన్ని మావోయిజాన్ని పూర్తిగా పక్కనపెట్టి కోట్లాదిమంది చైనా పేద ప్రజలబతుకు మార్చాలంటే కమ్యూనిజం కాదు,మార్కెట్ ఎకానమి ముఖ్యమని తలచి భారీవిదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచాడు. ఆ తరువాతనే అక్కడ పేదరికం, అజ్ఞానం క్రమంగా కరిగిపోసాగింది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. విచిత్రమేమిటంటే డెంగ్ జియాంగ్‌పింగ్ మార్కెట్ ఎకనామిని ఆహ్వానించిన సమయంలో అంటే 1980ప్రాంతంలో భారతదేశంలో వామపక్ష తీవ్రవాదులైన నక్సల్,మావోయిస్టులు మాత్రం మావో ఆలోచనల ద్వారానే శ్రామికజనం విముక్తి సాధిస్తారని, సోషలిజం ఫలాలు ఆస్వాదిస్తారని ప్రజల్ని మభ్యపుచ్చుతూ ఆయుధాలతో దండకారణ్యంలోకి ప్రవేశించారు. ఇదెంతపరస్పర విరుద్ధాంశం? మావో అనుచరుడిగా సహచరుడిగా దశాబ్దాలపాటు కొనసాగిన డెంగ్ ముందుచూపునకు, భారత నక్సల్స్, మావోలకు ఎంత వ్యత్యాసమో ఎవరికి వారే అంచనా వేసుకోవచ్చు. డెంగ్ విజనిస్టు తిరోగమనవాది అని ఓ ట్యాగ్ తగిలించి నిందా పూర్వక వ్యాసాలు,రచనలు చేస్తూ తమ దూకుడును ప్రదర్శించసాగారు. ఆ దూకుడు, దుందుడుకు వ్యవహారం గతఐదున్నర దశాబ్దాలుగాభారత్‌లో కొనసాగుతూనే ఉంది. దాని ఫలితాలు దేశం చవిచూస్తూనే ఉంది.అవేవీ సకారాత్మకమైనవి కావు. పూర్తిగా నకారాత్మకమైన చైనాలో తిరస్కరణకు గురైన సిద్ధాంతాలను భారత్‌లో అమలు చేసేందుకు దశాబ్దాలుగా వేలాదిమంది ప్రజల ప్రాణాలు మావోలు బలిగొనడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం ఎలా అద్భుత, వీరోచితమైన చర్య అనిపించుకుంటుందో వారికే తెలియాలి. ఆత్మ విమర్శకు, ఆత్మ పరిశీలనకు తావుఇవ్వకుండా ఇలా ప్రపంచమంతటా తిరస్కరణకు గురైన ముఖ్యంగా పొరుగు దేశమైన చైనాలోనే చెల్లుబాటుగాని సిద్ధాంతాన్ని మావోలు భారత్‌లో ఇంత విధ్వంసాలతో, బలిదానాలతో, తరాలకు తరాలను పణంగాపెట్టి నిష్ప్రయోజనకరంగా కాలం సాగదీస్తే ఎవరికి ప్రయోజనం కలుగుతోంది? ఏ వర్గానికి మేలు చేకూరుతుంది? ప్రజలు సృష్టించిన సంపద ఆధారంగానే పాలన సాగుతుంది తప్ప మరో విధంగాకాదు.ఇప్పుడు జరుగుతోంది అదేకదా? మరెందుకు అసహనం?ఎందుకంత అధికార దాహం?తుపాకిగొట్టం ద్వారానే రాజ్యాధికారమంటూ ఎందుకింత తహతహ?అందరూ నిశితంగా ఆలోచించాల్సిన అంశమే కదా? ●



# యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26వేల రాకెట్ దాడులు

## కీలక డేటా వెల్లడించిన ఐడిఎఫ్

**టెల్‌అవీవ్, అక్టోబరు 7:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిచేసి యేడాది పూర్తయిన సందర్భంగా ఐడిఎఫ్ కీలక డేటాను వెల్లడించింది. గాజా పట్టీలో 17,000 మంది హమాస్ ఆపరేటివ్‌లను, ఇజ్రాయెల్‌లో 1,000 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ప్రకటించింది. ఆ గ్రూప్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపింది. వీరిలో 30 మంది హమాస్ బెటాలియన్, 165 మంది కంపెనీ కమాండర్లను మట్టుబెట్టినట్లు తెలిపింది. గాజాపట్టీలో 40,300 లక్ష్యాలపై దాడులు చేశామని.. మొత్తం 4,700 సొరంగ ప్రవేశ మార్గాలను ధ్వంస చేసినట్లు పేర్కొంది. అక్టోబరు 8 నుంచి లెబనాన్‌లోని హెజ్‌బొల్లా కూడా తమపై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ సైన్యం చెప్పింది. దీంతో తాము ఎదురుదాడుల్లో సంస్థకు చెందిన మొత్తం 800 మందిని మట్టుబెట్టగా వీరిలో 90 మంది టాప్ కమాండర్లు ఉన్నట్లు పేర్కొంది. అదే సమయంలో 11,000 హెజ్‌బొల్లా స్థావరాలను పేల్చేమని పేర్కొంది. యేడాది వ్యవధిలో 26,000 రాకెట్లతో దాడులు జరిగాయని.. వీటిల్లో గాజా నుంచి 13,200, లెబనాన్ నుంచి 12,400 దూసుకురాగా.. మిగిలినవి యెమన్, సిరియా, ఇరాన్‌ల నుంచి ప్రయోగించారని తెలిపింది. వీటిల్లో వందల సంఖ్యలో రాకెట్లు ఆయా ప్రాంతాల్లోనే కూలిపోయినట్లు చెప్పింది. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పైకి హమాస్ బలగాలు విరుచుకుపడ్డాయి. నాటి దాడుల్లో మొత్తం 1,200 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో 251 మంది కిడ్నాప్‌నకు గురయ్యారు. వీరిలో కొందరిని విడిపించగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ వద్ద ఇప్పటికే దాదాపు 100 మంది వరకు బందీలుగానే ఉన్నారు.

# వైద్యురాలి కేసులో సంజయ్‌రాయ్ ప్రధాన నిందితుడు



## కోర్టుకు సిబిఐ ఛార్జిషీట్

**కోల్‌కత్తా, అక్టోబరు 7:** కోల్‌కత్తా వైద్యురాలిని ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ అత్యాచారం చేసి హత్యచేసాడని సిబిఐ తన ఛార్జిషీటులో వెల్లడించింది. పోలీస్‌శాఖలోని సివిక్ వలంటీర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రాయ్ ఈ నేరాన్ని ఆతడే చేసాడని వైద్యురాలు ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో విశ్రాంతికోసం వెళ్లిందని బ్రేక్ సమయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సిబిఐ వివరించింది. ఈ కేసుకు సంబంధించి సుమారు 200 మంది వాంగ్మూలాలను రికార్డుచేసామని, సంజయ్‌రాయ్‌ప్రధాన నిందితుడని తేలిందని వివరించింది. అయినా కూడా కేసు ఇప్పటికీ దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐ తన ఛార్జిషీటులో వివరించింది. ఈకేసులో ఇప్పటికీ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగిందన్న ఆరోపణలున్నాయని అందుకే తాము దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 9వ తేదీ వైద్యురాలు ఆసుపత్రిలోనే చనిపోయి పడి ఉందని తదుపరి తర్వాత నిర్వహించిన దర్యాప్తులో ఆమె నరకం చవిచూసిందని పరిస్థితులు చెపుతున్నాయన్నారు. కోర్టు ఆదేశాలమేరకు సిబిఐ దర్యాప్తుచేపట్టిందని ఛార్జిషీటులో వివరించారు. రాష్ట్రపోలీసులుఅ రెస్టుచేసిన సంజయ్‌రాయ్‌ను తాము అదుపులోకి తీసుకుని విచారణచేసినట్లు తెలిపారు. పోలీసులు అప్పటివరకూ సేకరించిన వివరాలను కూడా తీసుకున్నట్లు సిబిఐ ఛార్జిషీటులో వివరించింది. కళాశాలప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను కూడా అరెస్టు చేసామని అలాగే ఈడీ కూడా ఆయన విధినిర్వహణలోని అవకతవకలను దర్యాప్తుచేస్తోందని సిబిఐ కూడా ఆర్థిక అవకతవకలపై ఆధారాలను భగ్నంచేసిన నేరం కింద కూడా దర్యాప్తుచేస్తున్నట్లు వివరించారు. బాధితురాలి సహజరులు రెండునెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ వారు నిరవధిక సమ్మెలోనే కొనసాగుతూ ఆర్‌జికర్ కేసులో న్యాయంజరగాలని కోరుతున్నారని సిబిఐ తన నివేదికలో కోర్టుకు వివరించింది.



# చెన్నై ఎయిర్‌షో మరణాలకు తొక్కిసలాట కారణం కాదు: డిఎంకె

**చెన్నై, అక్టోబరు 7:** తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్‌షోలో చోటుచేసుకున్న విషాదంలో అయిదుగురు మృతి చెందారు. దాంతో డిఎంకె ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం అ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన చాలా మంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డిఎంకె నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14,15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడిఎంకె, బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడంవల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడిఎంకె చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. అయిదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డిఎంకె ప్రభుత్వాన్ని నిందిస్తుంది అని శరవణన్ స్పందించారు. ఈ విషయమై డిఎంకె ఎంపి కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు. ఎయిర్ షో చూసేందుకు వచ్చి రద్దీ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా అయిదుగురు మృతి చెందారనే వార్తలు ఎంతగానో కలచివేశాయి. నిర్వహణ సాధ్యం కాని సమూహాలను నివారించాలి అని ఆమె వ్యాఖ్యానించారు.

## 'భూమిస్తే ఉద్యోగం' కేసులో

# లాలూప్రసాద్, ఇద్దరు కుమారులకు బెయిల్


**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** కేంద్రరైల్వేమంత్రిగా పనిచేసిన కాలంలో భూమిస్తే రైల్వేలో ఉద్యోగం పేరిట నడిచిన కుంభకోణంలో ఆర్జేడీ అదినేత లాలూప్రసాద్ యాదవ్ ఆయన కుమారులు తేజస్వియాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్‌లకు స్థానిక కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి విశాల్ గోగ్నే నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ లక్ష రూపాయలు చొప్పున ఒక్కొక్కరు ధరావత్తు చెల్లించాలని విచారణ జరుగుతున్నంతసేపు వారిని అరెస్టుచేయరని న్యాయమూర్తి వివరించారు. ఢిల్లీకోర్టు అంతకు ముందు సమన్లు జారీచేయడంతో వీరంతా కోర్టుకు హాజరయ్యారు. ఈకేసులో సప్లిమెంటరీ చార్జిషీటు దాఖలుచేసిన తర్వాత నిందితులకు సమన్లు జారీ చేసారు. ఇదే కేసులో ఈడీ అధికారు లు కూడా గత ఆగస్టు ఆరో తేదీన తుది నివేదిక ఇచ్చారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్ ఆధా రంగా ఈడీ అధికారులు కూడా కేసులు నమోదు చేసారు. రైల్వేశాఖలో గ్రూప్‌డి నియామకాలకు సంబంధించి పశ్చిమ సెంట్రల్ జోన్ రైల్వేల్లో ఈ కుంభకోణం జరిగిందని, మధ్య ప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో రైల్వేమంత్రిగా లాలూ యాదవ్ ఉన్నకాలంలోనే జరిగిందని చెపుతున్నారు. 2004నుంచి 2009వరకూ ఆయన మంత్రిగా ఉన్న కాలంలో ఉద్యోగం ఇస్తే తమకు భూములు బహుమతిగా ఇవ్వాలన్న విధానంలో భారీఎత్తున అవినీతి జరిగిందని సిబిఐ దర్యాప్తులో తేల్చింది. ఆర్జేడి సుప్రీంకుటుం బసభ్యులు, ఈడీఅధికారులు కేసులు నమోదు చేసారు.



# మాల్దీవుల్లో పర్యటించండి: మహమ్మద్ ముయిజ్జు

## భారత పర్యాటకులకు ప్రత్యేక వినతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నాలుగు రోజుల పర్యటనకు భారత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. భారత టూరిస్టులు తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానించారు. వారు తమ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నారని వ్యాఖ్యానించారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న నిర్ణయాలు, ఆ ప్రభుత్వ మంత్రులు చేసిన వ్యాఖ్యలతో భారత్-మాల్దీవుల సంబంధాలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఈ తరుణంలోనే ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. 'భారత భద్రతను బలహీనపరిచేలా మాల్దీవులు ప్రభుత్వం వ్యవహరించదు. న్యూఢిల్లీ మాకు విలువైన భాగస్వామి. రక్షణ సహా ఇతర రంగాల్లో ప్రాధాన్యం ఉంటుంది. మేం వివిధ రంగాల్లో ఇతర దేశాలతో సహకారాన్ని పెంపొందించుకుంటున్నప్పుడు మా చర్యలు మా ప్రాంత భద్రత, స్థిరత్వంపై రాజీ లేకుండా ఉండేలా చూసుకుంటాం. మా పొరుగువారు, స్నేహితులపై గౌరవంతో వ్యవహరించడం మా డిఎన్ఎలో ఉంది' అని వెల్లడించారు. అలాగే మాల్దీవ్స్ ఫస్ట్ విధానం గురించి ప్రస్తావిస్తూ.. 'అంతర్జాతీయ సంబంధాల్లో వైవిధ్యతను చూపడం మాల్దీవులకు చాలా అవసరం. అలాగే ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం తగ్గించుకోవాల్సి ఉంది' అని అన్నారు. అయితే దాని వల్ల భారత ప్రయోజనాలు దెబ్బతినవని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగానే భారత పర్యాటకులకు ఆహ్వానం పలికారు. ఈ యేడాది జనవరిలో మోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేదతీరారు. అనంతరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ జాబితాలో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని కోరుతూ.. అక్కడి ఫొటోలను షేర్ చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై అప్పటి మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. పర్యాటక రంగంలో మాల్దీవులతో పోలిస్తే.. లక్షద్వీప్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందని పోస్టు పెట్టారు. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. అలాగే భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ వివాదాలు మాల్దీవుల పర్యాటక రంగంపై పెనుప్రభావం చూపాయి. ఇదిలా ఉంటే ఈ నెల 10 వరకు భారత్‌లో ముయిజ్జు పర్యటన కొనసాగనున్నది. ఇటీవల ఇరుదేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు



## బీహార్ ఎన్నికల్లో

# జెడియుకు 20 స్థానాలు సైతం గగనమే

## జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్

**పాట్నా, అక్టోబరు 7:** బిహార్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 220 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర సిఎం నితీశ్‌కుమార్ చేసిన ప్రకటనకు జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నేత ప్రశాంత్ కిషోర్ కౌంటర్ ఇచ్చారు. నితీశ్‌కుమార్ పార్టీకి 20 సీట్లు కూడా రావని అన్నారు. బిజెపి, నితీశ్‌కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ గత కొంతకాలంగా నితీశ్‌కుమార్‌పై విమర్శలు గుపించారు. నితీశ్‌కుమార్ రాజకీయంగా భారంగా మారారని, ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదని, ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. నితీశ్‌కుమార్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. ఆయన ఎన్‌డిఎ కూటమితో వెళ్లినా, మహాకూటమితో వెళ్లినా ప్రజలు ఓడించడం ఖాయమని చెప్పారు. బిజెపికి కూడా అదే పరిస్థితి ఉంటుందని, బీహార్ సర్కారులో భాగస్వామిగా ఉన్న బిజెపి ఇక్కడి ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీలో పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆరోపించారు.

# ఆప్‌ఎంపి సంజీవ్ ఆరోరా ఇంట్లో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన మరో పార్లమెంటుసభ్యుని ఇంటిపై ఈడీ అధికారులు దాడులునిర్వహించారు. పంజాబ్‌లోని లూథియానాకు చెందిన సంజీవ్ అరోరా ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించినట్లు చెపుతున్నారు. మనీలాండరింగ్ అభియోగాలపై ఎంపి అరోరాపై ఈడీ అధికారులు నజర్ పెట్టారు. రాజ్యసభ ఎంపిగా సంజీవ్ అరోరా కొనసాగుతున్నారు. కోట్లాదిరూపాయల భూమిని అక్రమంగా ఆయన పేరిట ఆయన కంపెనీ పేరిట కొనుగోలుచేసినట్లు ఆరోపణలున్నాయి. ఈడీ కార్యాచరణపై అరోరా మాట్లాడుతూ తనపై దాడులు, సోదాలకు గల పూర్తికారణాలు తెలియడం లేదన్నారు. చట్టాలను గౌరవించే



బాధ్యతాయుత పౌరుడిననని తనిఖీలు ఎందుకు చేస్తున్నారో తనకు తెలియడంలేదని, దర్యాప్తు ఏజెన్సీలకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. వారు అడిన ప్రశ్నలన్నింటికీ జవాబిచ్చానని, వారు కోరిన పత్రాలు మొత్తం సమాచారం అందచేస్తామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం నుంచి కూడా ఈడీ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి సంజీవ్ అరోరా ఇంట్లో సోదాలుచేస్తున్నారు. గడచిన రెండేళ్లుగా ఆప్ నేతలపైనే ఈడీ నజరొపెట్టింది. ఢిల్లీ మజాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఇల్లు, మంత్రి సత్యేంద్రజైన్ ఇంట్లోను సోదాలు చేసారని, కానీ వారికి ఏమీ లభించలేదని మాజీ డిప్యూటి సిఎం మనీశ్‌సిసోడియా తెలిపారు. సిసోడియాను సిబిఐ 2023 ఫిబ్రవరి 26వ తేదీ అరెస్టు చేసింది. మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి ఈడీ ఆయన్ను అరెస్టుచేసింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆయనపై కేసు నమోదుచేసింది. ఇపు అరోరాతోపాటు అరవిం ద్‌కేజ్రీవాల్, సంజయ్‌సింగ్; సత్యేంద్రజైన్‌లు కూడా ఈడీ కేసులను ఎదుర్కొంటున్నారు. వీరిలో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌లకు బెయిల్ లభించింది. సత్యేంద్రజైన్‌ను 2022 మేనెలలోనే అరెస్టుచేసారు. ఇప్పటికీ ఆయనకు బెయిల్ రాలేదు.

# రాజ్యాంగపదవుల్లో 23యేళ్లు కొనసాగిన మోడీ

## కేంద్ర మంత్రుల అభినందనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** రాజ్యాంగబద్ధమైన పదవుల్లో 23 ఏళ్లపాటు నిరాఘాటంగా కొనసాగిన ప్రధాని మోడీకి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుభాకాంక్షలు తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధాని వరకూ నరేంద్ర మోడీ వివిధ పదవుల్లో నిరాఘాటంగా కొనసాగారని ప్రజాజీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా ప్రధాని మోడీ రికార్డుల కెక్కారని అన్నారు. తన యావత్‌జీవితాన్ని జాతి శ్రేయస్సుకోసం, ప్రజాసేవల కోసం ధారపోసారని అన్నారు. ఆయన అంకితభావానికి నిదర్శనం 23ఏళ్లపాటు కొనసాగడమని అన్నారు. నరేంద్రమోడీజీతోపాటు ఆయన వెన్నంటి నడిచే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అమిత్‌షా తెలిపారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి ఎలా ఉండాలో ప్రధానిమోడీచ ఏసి చూపించారన్నారు. దేశభద్రత, ప్రపంచ స్థాయిలో భారత్‌గుర్తింపును మరింత పటిష్టం చేయడం ఏకకాలంలో వీటిని సాధించిన ఘనత ప్రధాని మోడీదేనని అన్నారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి సహేతుకమైన పరిష్కారం కూడా మోడీజీ చూపించారని అన్నారు. జాతినిర్మాణం, రూపశిల్పిగా ప్రధాని మోడీ అభినందనీయులని అన్నారు. ఎలాంటి విసుగు విరామం లేకుండా సుదీర్ఘకాలం ప్రజాసేవలో 23 ఏళ్లుపూర్తిచేయడం అత్యంత అరుదైన సందర్భం అని అమిత్‌సా వివరించారు. 2001అక్టోబరు ఏడో తేదీన ప్రధానిమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించేంతవరకూ ముఖ్యమంత్రిగానే కొన సాగారు. ఇక అప్పటినుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూవస్తున్నారు. 2014నుంచి దేశప్రధానిగా కొనసాగిన మోడీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచిమూడోసారి ప్రధానిపదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్తలనుంచి సీనియర్ నాయకులు,విభిన్నరంగాలకు చెందిన ప్రముఖులు ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు.



# 'గర్బా'పై పాట రాసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పర్వదినాల సందర్భంగా గర్బానృత్యంపై ప్రధాని మోడీ ప్రత్యేకమైన పాటను రాశారు. ఈ పాటను గాయని పూర్వా మంత్రి ఆలపించారు. నేడు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఆ పాట వీడియోను షేర్ చేశారు. ఈ పవిత్ర నవరాత్రుల్లో దుర్గాదేవిని ప్రజలు ఐక్యంగా వివిధ రకాలుగా ఆరాధిస్తారు. ఈ ప్రత్యేక సమయంలో అమ్మవారి శక్తి, దయను కీర్తిస్తూ అవటికలయ అనే గర్బా పాటను నేను రచించాను. మనందరిపైనా ఆమె కృప ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన గాయని పూర్వా మంత్రి తన అద్భుతమైన స్వరంతో దీనిని ఆలపించారని ప్రధాని మరో పోస్టులో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. గతేడాది కూడా ప్రధాని శరన్నవరాత్రుల వేళ గర్బాపై ప్రత్యేకమైన కవితను రాశాను. అది మ్యూజిక్ వీడియో రూపంలో నాడు విడుదలైంది. చాలాఏళ్లక్రితం దీన్ని రాశానని ఇప్పుడు ఈ గీతాన్ని వింటుంటే పాత స్మృతులు గుర్తుకు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అంతేకాదు గర్బాపై మరో పాటను కూడా తాను రాశానని తెలిపారు. చాలా ఏళ్ల నుంచి రాయలేదు. కానీ గత కొన్ని రోజుల్లో గర్బాపై కొత్త పాటను రాయగలిగాను. నవరాత్రి సందర్భంగా అందరితో ఆ పాటను పంచుకుంటాను అని నాడు ఆయన పోస్టు చేశారు.

ఆ పాటను గాయని ధ్వని భానుశాలి గాత్రాన్ని ఇవ్వగా, స్వరాలను బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చి సమకూర్చారు. జేజస్ట్ మ్యూజిక్ సంస్థ ఆ పాటను చిత్రీకరించింది.

# భారత్ సరిహద్దుల్లో చైనా డ్రోన్లు

## కేంద్రానికి నివేదిక ఇచ్చిన హిమాచల్‌మంత్రి

**సిమ్లా, అక్టోబరు 7:** హిమాచల్‌ప్రదేశ్‌లోని భారత్ చైనా సరిహద్దుల్లోడ్రోన్లు కలకలం రేపాయి. రాష్ట్రంలోని కిన్నార్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనావేనని ప్రభుత్వం అంచనా వేస్తోంది. నిఘా గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నదని రాష్ట్రమంత్రి జగత్ సింగ్ నేగీ అనుమానం వ్యక్తంచేసారు. సరిహద్దు వెంబడి ఉన్న షిప్కీలా, రిషిడోగ్రీ గ్రామాల్లోడ్రోన్ల కదలికలు ఇటీవల పెరిగాయనిజగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తమకు చెప్పారన్నారు. వాస్తవాధీన రేఖ వెంట రోడ్డు నిరాణ పనులు సాగుతున్నాయని, ఈక్రమంలో నిఘా గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతోపాటు సైన్యం కూడా గుర్తించిందని మంత్రి చెప్పారు. కిన్నూర్ జిల్లాలోని రెండుగ్రామాలు కలిసి చైనాతో సుమారు 240 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే తొమ్మిది అత్యంత ఎత్తయిన పర్వతాలున్నాయి. భారత గగనతలంలో చైనాడ్రోన్లు ఉల్లంఘనకు పాల్పడుతున్నాయని దీనిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్రమంత్రి వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇదే జిల్లాలో ఉన్న 55 సరిహద్దుగ్రామాలను వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతులతో సహా అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు పొరుగుదేశాలపై నిఘా వేయడానికి చైనా ప్రత్యేక బెలూన్లను వినియోగిస్తుందన్న వాదన ఉంది. ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన ఇటీవల తీవ్ర సాధన చేసింది. సుమారు 15 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై కొన్ని నెలలక్రితం తూర్పు ఎయిర్‌కమాండ్‌లో శిక్షణ జరిగినట్లు కథనాలు వస్తున్నాయి.

## 12 గంటల సెర్చ్ ఆపరేషన్..

# అదృశ్యమైన వ్యాపారి మృతదేహం గుర్తింపు

**బెంగళూరు, అక్టోబరు 7:** కర్ణాటకలో అదృశ్యమైన ప్రముఖ వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ అలీ (52) శవమై తేలారు. నిన్నటి నుంచి దాదాపు 12 గంటలపాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన పోలీసులు సోమవారం అతడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు మంగళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్ బవ సోదరుడు కావడం గమనార్హం. బిఎం ముంతాజ్ అలీ ఆదివారం ఉదయం అదృశ్యమైన ఘటన కర్ణాటకలో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ధ్వంసమైన అతడి కారును కుల్లూరు వంతెన సమీపంలో వదిలివెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ అంశంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే అతడి ఆచూకీ కోసం 12 గంటలుగా శ్రమించి చివరకు ఫాల్గుణి నది ముఖద్వారం వద్ద అతడి మృతదేహాన్ని గుర్తించారు. ప్రముఖ వ్యాపారిగానే కాకుండా అతడు మిస్బా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆదివారం తెల్లవారుఝామున 3 గంటల సమంయలో అలీ తన ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో కుల్లూరు వంతెన సమీపంలో తన



వాహనాన్ని పార్కింగ్ చేసేముందు నగరమంతా చక్కర్లు కొట్టినట్లు పేర్కొన్నారు. అలీ చివరి మాటలతో అప్రమత్తమైన అతడి కుమార్తె పోలీసులను సంప్రదించడంతో పెద్ద ఎత్తున అతడి ఆచూకీ కోసం గాలించారు. అలీ అదృశ్యమైన వ్యవహారంపై కావూరు పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతడిని డబ్బుల కోసం బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేసిన ఆరోపణలపై ఓ మహిళతో పాటు ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. సోమవారం అలీ మృతదేహాన్ని వెలికితీసినట్లు మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ వెల్లడించారు. మరణానికి గల కారణాలను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నగరంలోని ఎజె ఆసుపత్రికి తరలించామన్నారు.

# అంతరిక్షం నుంచే సునీత ఓటు

**న్యూయార్క్, అక్టోబరు 7:** నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధం అయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంనుంచే వినియోగించుకుంటున్నారు. బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్‌మిషన ద్వారా వ్యోమగాములు సునీత విలియమ్స్ బుచ్‌విల్‌మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. తిరుగుప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపం తలెత్తడంతో వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలో ఈఏడాది నవంబరులోజరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరూ అంతరిక్షంనుంచే తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కమాండర్‌గా విధులునిర్వర్తిస్తున్న ఆమె భూమి ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్లపైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటుహక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలువురు ఐఎస్ఎస నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంతరిక్షంనుంచి ఓటుహక్కు వినియోగించుకున్న తొలి అమెరికన్‌గా డేవిడ్ వూల్ఫ్ రికార్డు సాధించారు. మీర్‌స్పేస్ స్టేషన్ నుంచి ఆయన ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2020 ఎన్నికల్లో కేట్‌రూబిన్స్ కూడా ఇలాగే ఓ టువేస్తే ఇపుడు సునీత కూడా అంతరిక్షంనుంచే ఓటు వేస్తున్నారు. విదేశాల్లోని అమెరికన్లు ఎలా ఓటుహక్కు వినియోగించుకుంటారో అలాగే సునీత కూడా ఓటువేస్తారు. ఇందు కోసం ఆమె తొలుత ఫెడరల్‌పోస్టుకార్డు అప్లికేసన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అది వచ్చాక ఐఎస్ఎస్ కంప్యూటర్ సిస్టంనుంచి ఎలక్ట్రానిక్ బ్యాలెట్ పద్ధతిలో తన ఓటువేస్తారు. నవంబరు ఐదో తేదీ అమెరికా అధ్యక్షపదవికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లి కన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షు రాలు కమలా హారిస్ బరిలోకి దిగారు. ఇద్దరి మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈనేప థ్యంలో ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్న దానిపై ఉత్కంఠనెలకొంది.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రెండు నెలల వరకు సరిపడే ఇసుక నిలవలు

- జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి వెల్లడి.
- ఇసుక అక్రమ రవాణా, దళారి వ్యవస్థలకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షించం...
- గతంతో పోలిస్తే 300% అధికంగా ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశాం
- ప్రజలకు పారదర్శకంగా ఉచిత ఇసుక అందించటమే ప్రభుత్వం లక్ష్యం
- జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ వెల్లడి



ఏలూరు, అక్టోబరు, 7: ప్రభాతవార్త జిల్లాలో మరో నెలరోజుల్లో పట్టిసీమ, గూటాల, గూటాల-1 ప్రాంతాల్లో ఇసుక రీచ్ లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఉచిత ఇసుక అమలు విధానంపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ తో కలిసి జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ త్వరలోనే పోలవరం మండలం పట్టిసీమ, గూటాల , గూటాల-1 డీ-సిల్టేషన్ పాయింట్స్ ద్వారా ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని, తద్వారా సుమారు 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యమయ్యే అవకాశం ఉందన్నారు. ఉచిత ఇసుక అమలు విధానంలో ప్రజలకు వెసులుబాటు కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్ ద్వారా జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా ప్రజలకు సేవలు అందిస్తుందన్నారు. సెప్టెంబర్, 20 నుంచి ఉచిత ఇసుక విధానాన్ని ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ www.sand.ap.gov.in ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అమలు చేస్తున్నామన్నారు. ఈ విధానంలో ఇసుకకు ఎలాంటి ధర వసూలు చెయ్యటం లేదని, ఇసుక పూర్తిగా ఉచితమని, కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు రీచ్ నిర్వహణ , రవాణా చార్జీలు మాత్రమే వసూలు చేయబడుతున్నాయన్నారు. ప్రతి శనివారం 70% వరకు ఉచిత ఇసుక బుకింగ్స్ స్వీకరించడం జరుగుతుందని, అలాగే అత్యవసర విధానంలో ప్రతిరోజూ 30% బుకింగ్స్ స్వీకరిస్తామన్నారు. అపార్ట్ మెంట్ లు, బహుళ అంతస్తుల నిర్మాణాలను బల్క్ ప్రోసెస్ కింద పరిగణలోకి తీసుకొని ఇసుక సరఫరాకు అవకాశం కల్పించామన్నారు. 7వ పేజీలో

# పిజిఆర్ఎస్ లో 239 అర్జీలు స్వీకరణ

- పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు క్షుణంగా పరిశీలించాలి...
- అర్జీదారుని సమస్యల పరిష్కారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.



**ఏలూరు, అక్టోబరు, 7: ప్రభాతవార్త:** ప్రమాణాలతో అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం లో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె. భాస్కర్, అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి 239 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లా నుంచి వస్తున్న అర్జీదారుల అర్జీలు పూర్తి నాణ్యత ప్రమాణంతో పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని జెసి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పిజిఆర్ఎస్ కు సంబంధించిన నియమనిబంధనలు అధికారులు అవలంభించి అర్జీలు పరిష్కరించాలని సూచించారు. ఈ అర్జీల్లో భూమి తగాదాలు, హౌసింగ్, ల్యాండ్ సర్వే, పారిశుధ్యం, రోడ్లు, ఎలక్ట్రికల్, కో-ఆపరేటివ్ సొసైటీ తదితర వాటికి సంబంధించిన అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు.

**అందిన అర్జీల్లో కొన్ని...**

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ఏలూరు జిల్లాలోని లబ్దిదారులకు శిక్షణ ఏలూరు జిల్లాలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. శివకేశవరావు జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ఫథకం పట్ల సాంప్రదాయ హస్తకళ కళాకారుల భాగస్వామ్యంతో అవగాహన కల్పించేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు. మండవల్లి మండలానికి చెందిన నాంచారయ్య లింగాల గ్రామంలో ఉన్న సుబ్బచెరువు పూర్తిగా కాలుష్యంగా మారి పశువులకు కూడా త్రాగడానికి నీరుకూడా లేకుండా ఉందని, ఈ చెరువులో వ్యర్ధాలు వేయకుండా చూడాలని కోరుతూ అర్జీ అందజేశారు. కొప్పాక గ్రామానికి చెందిన సురేష్ బాబు చికెన్ షాపు తన నివాసం ప్రక్కనే నిర్వహించడం వల్ల వ్యర్ధ పదార్ధాలతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. టి. నర్సాపురం మండలం అల్లంచర్లరాజుపాలెం కు చెందిన విజయ రమేష్ తమ గ్రామంలో రామాలయం దగ్గర ఒక వ్యక్తి రోడ్డును ధ్వంసం చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. అయ్యప్పరాజుగూడెంకు చెందిన నాగయ్య తమ ఇంటి స్థలంకు సంబంధించిన డాక్యుమెంట్స్ ను ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**ప్రభాతవార్త నరసాపురం :**

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. సోమవారంమండలంలోని మల్లవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభకు సర్పంచ్ సంధి సుజాత అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గాలికి వదిలేసిందని, అభివృద్ధి పక్కన పెట్టి, సొంత అభివృద్ధి చేసుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని, అవసరాన్ని బట్టి పథకాలకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. నియోజకవర్గంలో పలు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని రోడ్ల అభివృద్ధి కోసం రూ 3 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ను ఘనంగా సత్కరించారు. గ్రామంలోఅభివృద్ధికి ఉచితంగా స్థలాలు ఇచ్చిన దాతల కుటుంబ సభ్యులను, పంచాయతీ సర్పంచ్ గా, కోపరేటివ్ అధ్యక్షులుగా, ఎంపీటీసీగా గతంలో పనిచేసిన వారందరినీ సత్కరించి, మెమొంటోలు అందజేశారు. గ్రామంలో ప్రధాన సమస్యలు పరిష్కరించవలసిందిగా తెలుగుదేశం పార్టీ నాయకులు సంది నరసింహారావు ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను ఎప్పుడూ ప్రజాసేవలోనే ఉంటానని రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. గత కొన్ని ఏళ్లుగా మూతపడిన ఆర్ ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మార్కెట్లో షాపుల నిర్మాణానికి, డ్రైన్ నిర్మాణానికిభూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్, ఆకన చంద్రశేఖర్, వలవల నాని,జడ్డు మల్లికార్జునరావు, పులకండం చంటి, చలంకూరి బోస్, కొక్కెర గడ్డ వెంకటరత్నం, తంగిళ్ళ నాగేశ్వరరావు, జనసేన,టిడిపి,బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నూజివీడు జిల్లా కేంద్రం కనుందా?

## - పెరిగే జిల్లాలలో నూజివీడు ఉందని విస్తృత ప్రచారం - 26 జిల్లాల నుండి 30 కు పెంపుకు కసరత్తు

**నూజివీడు/ చాట్రాయి, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో మరో నాలుగు కొత్త జిల్లాలు వస్తాయని ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలతో పాటు మరో నాలుగు జిల్లాలు కొత్తగా ఏర్పాటు చేయబోతున్నాయని ప్రచారం విస్త ృతంగా జరుగుతుండగా నూజివీడు జిల్లా కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. నూజివీడు ఎప్పటినుండో రెవెన్యూ డివిజనల్ కేంద్రంగా ఉంది. అయితే నూజివీడు జిల్లాగా మార్చేందుకు రాష్ట్రస్థాయిలో కసరత్తు ప్రారంభమైనట్టు తెలుస్తోంది. నూజివీడు జిల్లాగా ఏర్పడితే 274 పంచాయతీలు 14 మండలాలు కలిసి అవకాశాలు ఉన్నాయని నివేదికలు బయటికి వస్తున్నాయి. నూజివీడు జిల్లాలో 29 పంచాయతీలు ఉన్న నూజివీడు తో పాటు, 21 పంచాయతీలో జి కొండూరు, 10 పంచాయతీలతో మైలవరం, 22 పంచాయితీలతో గంపలగూడెం, 20 పంచాయితీలతో తిరువూరు, 11 పంచాయతీలతో రెడ్డిగూడెం, 16 పంచాయతీలతో ముసునూరు, 16 పంచాయితీలతో ఏ కొండూరు,18 పంచాయతీ తో చాట్రాయి, 25 పంచాయతిలతో ఆగిరిపల్లి 11 పంచాయతీలతో విస్సన్నపేట, 21 పంచాయతీలతో గన్నవరం, 27 పంచాయతీలతో బాపులపాడు, 27 పంచాయతీలతో ఉంగుటూరు కలిసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. నూజివీడు జిల్లా కేంద్రం అయితే రూపు రేఖలే మారిపోతాయని ఈ ప్రాంత ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలు పెరిగితే నూజివీడుకు మంచి రోజులు వస్తాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. బ్రిటిష్ కాలం నుండి నూజివీడు కు జమీందారీ పాలన ఉండేది. జిల్లా కేంద్రం అయితే కలెక్టర్ పాలన వస్తుందని నూజివీడు ప్రాంతం అభివ ృద్ధి పదంలో నడుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నూజివీడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు జిల్లా కేంద్రంగా చేస్తారనే ఆశ ప్రతి ఒక్కరిలోనూ ఉంది. గత రెండు రోజుల నుండి నూజివీడు జిల్లా కేంద్రం అవుతుంది అనే




వార్త వెలుగులోకి రావడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిసమస్య పరిష్కారదిశకు చేరాలి :కలెక్టర్ నాగరాణి


**భీమవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త :** 'ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ"లో వచ్చిన ప్రతి ఒక్క వినతిని క్షుణ?ంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. "ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 146 అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, జిల్లాలో దృష్టి సారించాల్సిన అంశాలపై శ్రద్ద వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని అర్జీదారుల సమస్యలను క్షుణ?ంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద దినసరి కూలీలకు పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార




మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందని అధికారులను ఆదేశించారు. అర్జీల స్వీకరణ అనంతరం శాఖల వారీగా అర్జీలు రీఓపెన్ అయిన కేసులపై క్షుణ?ంగా సమీక్షించారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఎట్టి పరిస్థితుల్లో రీ ఓపెన్ కాకూడదని తెలిపారు. అర్జీని క్షుణ?ంగా చదివి మీ శాఖ పరిధిలోనిది కానట్లయితే నిరీ?త గడువు ముగిసే వరకు వేచి ఉండకుండా, సంబంధిత శాఖకు వెంటనే పంపాలని ఆదేశించారు. కాలయాపంతో సరైన పరిష్కారం చూపకపోవడం కనిపిస్తున్నదని, ఇలా జరగరాదానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, డ్వామా పిడి డా.కె సి హెచ్ అప్పారావు, జిల్లా గ్రామం వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, వయోవృద్ధుల అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా చండి దేవిగా కనక దుర్గ అమ్మవారు

అత్తిలి - అక్టోబర్ 4 ( ప్రభాత వార్త ): అత్తిలి రామన్నపేట లో గల ఐశ్వర్య దుర్గాదేవీ వారి ఆలయంలోదేవి నవరాత్రులు ఉత్సవాలు సందరరేగా దుర్గాదేవి అమ్మవారికిగొర్రెల వెంకట్రావు దంపతులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. దాసరి నాగరాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. అత్తిలి బస్టాండ్ సమీపంలో గల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సందరరేగా మహా చండి దేవి గా కనక దుర్గ అమ్మవారు దర్శనం ఇచ్చారు. . భవాని భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు. . ఆలయ ధర్మకర్త కాకర్ల త్రిమూర్తులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలను ఆలయ అర్చకుడు నాగ సురేష్ శర్మ నిర్వహించారు. అత్తిలి పోలేరమ్మ దేవాలయం వద్ద గల భవాని మందిరంలో గల కనకదుర్గమ్మ అమ్మవారిని విశేషంగా అలంకరించారు ఆలయ అర్చకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు.కాలువ గట్టున ఉన్న ఐశ్వర్యదుర్గ అమ్మవారిని మహా చండి దేవి గా అలంకరించారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అత్తిలి శివాలయంలో గల పార్వతి అమ్మవారికి భక్తులు కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకుడు ఐలూరి రాజశేఖర శర్మ , శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు జరిపారు..



# పాఠశాలలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు పనిచేయడం లేదు

## - ఎంపీపీ నిర్మల



చాట్రాయి,అక్టోబర్ 7, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో గతంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ లో పనిచేయటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని దీనిపై అధికారులు దృష్టి సారించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు లంకా నిర్మల అధికారులకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎండిఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూవిద్యార్థులకు స్వఛమైన నీరును అందించాలని ఉద్దేశంతో నాటి వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అవి పని చేయకపోతే విద్యార్థులు కలుషిత నీరు తాగి రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎండిఓ రాణి స్పందిస్తూ అన్ని అన్ని పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు చెక్ చేసి బాగు చేయించాలని దీనిపై పూర్తి నివేదికవాలని మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారిని ఆమె ఆదేశించారు. త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారి శివశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం 40% రాయితీతో డ్రోన్ యంత్రాలను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉందనికావలసినవారు తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సంజయ్ మాట్లాడుతూ త్వరలోనే కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని గ్రామాలలో 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేసేందుకు నూతనంగా లైన్లు ఏర్పాటు చేస్తున్నామని పూర్తి అవుతాయని చెప్పారు. చనుబండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ భవన నిర్మాణం ఎందుకు చేయటం లేదని నరసింహారావు పాలెం ఎంపీటీసీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి ప్రశ్నించగా స్థలం అనుకూలంగా లేదని మరొక స్థలం కోసం సేకరణ జరుగుతుందని మండల వైద్య అధికారిని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చెలికాని అనూష,ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టమాటాలు, బంగాళాదుంపలు, ఉల్లి తక్కువ ధరలకు అందించే చర్యలు

## జె సి. రాహుల్ కుమార్

భీమవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త : టమాటాలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి సివిల్ సప్లైస్, మార్కెటింగ్, హోల్ సేల్ కూరగాయల వర్తకులతో సమావేశమై వినియోగదారులకు అందుబాటు ధరలలో కూరగాయలు, ఉల్లిపాయలు అందించేందుకు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రోజు రోజుకు కూరగాయలు, ఉల్లిపాయల ధరలు అధికంగా పెరిగిపోవడం వినియోగదారులకు భారంగా మారిందని అన్నారు.. బంగాళదుంపలు, ఉల్లిపాయలు బల్క్ గా కొనుగోలు చేసి నియోజకవర్గాల వారీగా మార్కెటింగ్ శాఖ ద్వారా అమ్మకాలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే టమాటాలను లాభనష్టాలు లేకుండా హోల్ సేల్ ధరకే అమ్మకాలు చేపట్టేందుకు



టమాటాలను మార్కెట్ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హోల్ సేల్ వర్తకులు వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని స్థిరమైన ధరకు అమ్మేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, ఆర్డిఓ కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సునీల్ కుమార్, డీఎస్ఓ ఎన్.సరోజ, సివిల్ సప్లై స్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, హోల్ సేల్ వర్తకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కళాజాతకు యన్ కె మాస్టారు ఆహ్వానం



పెనుమంట్ర, అక్టోబర్-07, ప్రభాతవార్త: ఈనెల 19వ తేదీన తాడేపల్లిగూడెంలో అంతర్జాతీయ సాహితీ, సంస్కృతిక, కళా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగే కళాజాతాకు స్థానిక ప్రముఖ కవి, రచయిత,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్. కనక నాగేశ్వరరావు కు ఆహ్వానం వచ్చింది. వివిధ పత్రికల్లో వేలాది రచనలు చేసిన యన్ కే. మాస్టారుని ఈ సందర్భంగా స్థానిక పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# పబ్లిక్ పిరమిడ్ కు శంఖుస్థాపన



అత్తిలి – అక్టోబర్ 7 ( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం అర్జునుడి పాలెం గ్రామంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీస్ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో పబ్లిక్ పిరమిడ్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పోతుల గంగాధరరావు ఆధ్వర్యంలో భూమి పూజ చేసారు. అర్జునుడి పాలెం గ్రామంలో సుమారు 50మంది ధ్యానమిత్రులు పిరమిడ్ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో మొదట సామూహిక ధ్యానం చేసారు. ఈ పిరమిడ్ నిర్మాణం త్వరగా పూర్తి అయి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకుని రావడానికి అందరూ తమ సహకారం అందించాలని వెలగల సత్యనారాయణ రెడ్డి, నాగలక్ష్మి, ఓసూరివెంకన్న విజయకనకదుర్గ కోరారు.

## ఉచిత ఇసుక విధానాన్ని అమలుచేయాలి



అత్తిలి – అక్టోబర్ 7 ( ప్రభాత వార్త ):ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ ఇరగవరం మండల కార్యదర్శి కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరగవరం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బిల్డింగ్ కార్మికులు, ప్రజలు ఉచిత ఇసుక కోసం ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా కామనమును స్వామి మాట్లాడుతూ నూతన ప్రభుత్వము ఎన్నికల ముందు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తానని బిల్డింగు రంగాన్ని కాపాడుతానని వాగ్దానం చేశారని అన్నారు .అధికారంలో నికి వచ్చిన తరువాత బిల్డింగు కార్మికుల గురించి ప్రభుత్వము పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఈ రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది బిల్డింగ్ కార్మికులు ఉన్నారని వారికి సరైన పని లేక పస్తులతో కాలం గడుపుతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు అయిన సందరరేగా తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటని రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వము తిరుపతి లడ్డు గురించి మాట్లాడటం సిగ్గు చేటని అన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని వెంటనే అమలు చేయాలని, బిల్డింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, బిల్డింగు మెటీరిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల సభ్యులు ఇల్లింద్రపర్తి సత్యనారాయణ ,దానాల అప్పారావు తమరపు ముసలయ్య,పాల సత్యనారాయణ పెచ్చట్టి నాగేశ్వరరావు, పిల్లి ఏడుకొండలు ఫే చ్చేటి సుబ్బారావు పిల్లి కోటేశ్వరరావు పి .సత్యనారాయణ దంపనబోయిన కనికేశ్వరరావు , బొంతూ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# కందిపప్పు సరఫరా పై నిఘా పెట్టండి

### - సిపిఐ మండల కార్యదర్శి ఆనందం వినతి



చాట్రాయి, అక్టోబరు 7, ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ సరుకులలో ప్రధానంగా కందిపప్పు పై పూర్తిగా నిఘా పెట్టాలని కనీసం పేదవాడికి సైతం కందిపప్పు ఇవ్వటం లేదని డాక్టర్ మండల సిపిఎం కార్యదర్శి కుమ్ము ఆనందం తాసిల్దార్ డి ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. చాట్రాయి మండలంలో కొన్ని నెలలుగా నెలలుగా కందిపప్పు సరఫరా చేయటం లేదని అక్టోబర్ నెలలో విడుదల చేసినప్పటికీ ప్రజలకు ఇవ్వటం లేదని ఆయన ఆరోపించారు. ఒక్కొక్క షాపుకు 150 కేజీలు చొప్పున ఇచ్చినట్లు గణాంకాలు చెబుతున్నప్పటికీ కనీసం 10 కుటుంబాలకు కూడా కందిపప్పు అందలేదని ఏ విధంగా కందిపప్పు అక్రమ రవాణా జరుగుతుందో నిగ్గు తేల్చాలని ఆయన కోరారు. కార్డులకు సరిపడా కందిపప్పు రాకపోతే నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు సరఫరా చేయాలని ఆయన కోరారు. కందిపప్పు నల్ల బజారుకు తరలిపోతుందని వార్త పత్రికలో కథనం వచ్చిందని దీనిలో వాస్తవం ఉందని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి ఈ కార్డుదారుడికి కందిపప్పు అందజేశారో డీలర్ల ద్వారా సేకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఉల్లిపాయ నూనె చింత పండు కూడా పేదవాడు కొనుక్కునే పరిస్థితిలో లేదని వాటిని కూడా యాక్షన్ షాపులు ద్వారా పేద ప్రజలకు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్యాబినెట్ నిర్ణయాల కోసం ఉద్యోగులు ఎదురుచూపులు

### భూపతిరాజు రవీంద్ర రాజు

పెనుమంట్ర, అక్టోబర్-07, ప్రభాతవార్త: రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరూ ఈనెల 10వ తేదీన జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు దసరా సందరరేగా ప్రభుత్వం ఉద్యోగులకు ఏమి ప్రకటిస్తుందోనని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు అన్నారు. సోమవారం పెనుమంట్రలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఉద్యోగుల అందరూ కూడా కూటమి ప్రభుత్వం వస్తే మేలు జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద ఎంతో ఆశలు పెట్టుకున్నారన్నారు. డిఏలు ప్రకటిస్తారా, ఐఆర్ ప్రకటిస్తారా, పి .ఆర్. సి. కమిషన్ వేస్తారా, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలు దశలవారీగా విడుదల చేయడానికి నిర?యం తీసుకుంటారా? అని ఉత్కంఠతో ఉద్యోగులందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. తప్పని సరిగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తారని మాకు నమ్మకం ఉందని తెలియజేశారు

## అభివృద్ధి చేద్దాం... కలిసి రండి - ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి ఎంపీపీ అధ్యక్షురాలు మైలాబత్తుల సోని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రజా ప్రతినిధులను ఉద్దేసించి మాట్లాడుతూ, అధికార మరియు ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులు అందరూ నరసాపురం నియోజికవర్గ అభివృద్ధికి కృషి చెయ్యాలని సూచించారు. నియోజికవర్గ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తా అని చెప్పారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సర్పంచులు టీసీలు అధికారులు పాల్గొన్నారు.

# బాణాసంచా గొడౌన్ తనిఖీ



పోడూరు, అక్టోబర్-07, ప్రభాతవార్త: మండలంలోని పెనుమదం గ్రామంలో దీపావళి సందర్భంగా బాణాసంచా గొడౌన్ ను తనిఖీ చేసినట్లు స్థానిక తహసిల్దార్ మౌలానా అబ్దుల్ పాజీల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎల్ఈ -03 లైసెన్సు, స్టాకు, గోడౌన్ ను పరిశీలించండి తెలిపారు.

## పశువుల పెంపకానికి సాయం

ప్రభాతవార్త నరసాపురం : మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శివరాం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసాపురం శాసనసభ్యులు నాయకర్ ప్రభుత్వం ఇలాంటి శిబిరాల కోసం ఎన్నో నిధులను వెచ్చిస్తోందని కావున పశువుల పోషకులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాళీపట్నం వెస్ట్ సర్పంచ్ శ కౌర్ సావిత్రి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ శిబిరంలో పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డా జేసురత్నం, పశు వైద్యాధికారులు డా వై. సుధాకర్, డా సురేంద్ర కుమార్, డా జి. నీలిమ, డా" మహేష్ పశువులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు నాయకులు కొల్లాటి గోపికృష్ణ , జోగి పండు కవురు శ్రీనివాస్ నిప్పులేటి తారక రామారావు , శ్రీ రామాని చిన్నారి , జక్కం శెట్టి ఏడుకొండలు మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

### బాణాసంచా తయారుచేస్తున్న మహిళ అరెస్ట్

అత్తిలి – అక్టోబర్7 ( ప్రభాత వార్త ): అత్తిలి లో లైసెన్స్ లేకుండా తరాజువ్వలు తయారుచేస్తున్న సత్తుశెట్టి సత్యవతి అనే మహిళను అరెస్ట్ చేసినట్లు అత్తిలి ఎస్.ఐ పి. ప్రేమరాజు తెలిపారు. మోగల్లు గ్రామానికి చెందిన సత్యవతి అత్తిలి లో నివాసం ఉంటూ తరాజువ్వలు తయారుచేస్తున్నట్లు ఫిర్యాదు రావటంతో 13 వందలు విలువ చేసే 65 తరాజువ్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితురాలిని అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ ప్రేమరాజు తెలిపారు.

## తెదేపా సభ్యత్వ నమోదుపై అవగాహన సదస్సు

భీమవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ 2024-26 సంవత్సరములకు సంబంధించిన సభ్యత్వ నమోదు,తూర్పు పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటర్ల నమోదుపై అవగాహన సదస్సును 9 వ తేదీ సాయంత్రం 3 గంటలకు భీమవరం పట్టణం బలుసుమూడిలోని నియోజవర్గ టిడిపి కార్యాలయము నందు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పాలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఈసమావేశమునకు టిడిపి రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ అనుబంధ సంస్థల నాయకులు వీరవాసరం భీమవరం మండలాలు మరియు పట్టణ కమిటీల నాయకులు క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్చార్జులు హాజరు కావలసినదిగా కోరారు.

## తణుకు హెూటల్‌లో భారీ కోతాట

### -పోలీసుల అదుపులో 40 మంది పేకాటరాయుళ్ల



తణుకు ( ప్రభాత వార్త) : తణుకు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని స్పార్క్ హెూటల్‌లో కోతాట స్థావరంపై పోలీసులు సోమవారం రాత్రి మెరుపుదాడి చేశారు. హెూటల్లోని అయిదో అంతస్తులో గల సూట్ రూములో కోతాట ఆడుతున్న వచ్చిన సమాచారంతో తణుకు పట్టణ, రూరల్ సీఐలు కె.కొండయ్య, బి.కృష్ణకుమార్, ఎస్సైలు కె.శ్రీనివాస్, జీఎస్వీ మూర్తి ఆధ్వర్యంలో మెరుపుదాడి చేశారు. ఘటనా స్థలంలో కోతాట ఆడుతున్న 40 మందిని అదుపులోకి తీసుకున్న వారి వద్ద రూ. 1,17,020 నగదు, 40 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తణుకు రూరల్ పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే స్పార్క్ హెూటల్ ఉండగా తణుకు తెలుగుదేశం పార్టీ నేత, మాజీ కౌన్సిలర్ సప్పా వీరరాఘవులు అలియాన్ రాజు ఈ హెూటల్ నిర్వహిస్తున్నారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో రౌడీషీటర్‌గా కొనసాగుతున్న వ్యక్తి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా భారీ ఎత్తున కోతాట, పేకాట జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిందితులపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## జాతీయస్థాయి ఏ టివి వెహికిల్ రేసింగ్ లో

### ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు విజయం ! .



భీమవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భోపాల్ లో జరిగిన ఏ టి వి డిజైన్ అండ్ రేసింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని విభాగాల్లో అదుతే ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. ఐ ఎస్ ఎన్ ఈ ఈ మోటార్ స్పోర్ట్స్ జాతీయస్థాయిలో ఫార్ములా ఆఫ్ రోడ్ మినీ బజా(ఫామ్ బి),- 2024 పేరిట సెప్టెంబర్ 27వ తేదీ నుండి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వివిధ విభాగాలలో పోటీలను భోపాల్ లోని సాగర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లొ నిర్వహించింది. ఈ పోటీలలో " టీం గోదావరి" పేరిట ఎస్ ఆర్ కే ఆర్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని పలు విజయాలు సాధించారు. ఈ పోటీల్లో ప్రధానంగా విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా నిర్వహిస్తారు. ఇందులో వెహికల్ డిజైనింగ్ లో దెంగేటి శ్రీ సాయి సుప్రీత్, సుదవల్లి చంద్రశేఖర్, బొగ్గవరపు శ్రీ సాయి సూర్య దీప్, వాహనం డ్రైవర్లు గా రెడ్డి పూర?చంద్ర, ఆర్ధాన్ని పుష్కర్ వికాస్ వర్మ, ఉత్తమ కెప్టెన్ గా పాలు పూరి వెంకట దుర్గా సాయిరాం ప్రత్యేక ప్రశంసా బహుమతులు కూడా అందుకున్నారు. ఈ సందరరేగా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీక ృష?ంరాజు ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో విజయాలు అందుకున్న విద్యార్థులకు అభినందన సత్కారం జరిగింది. ఈ సందరరేగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష? నిశాంత్ వర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతిరాజులు మాట్లాడుతూ జాతీయస్థాయిలో మట్టి గుట్టల పైన, మూడు అడుగులలోతు నీటిలో కూడా సాహసోపేతముగా వాహనం నడపడమే కాకుండా వాహనం అత్యుత్తమంగా డిజైన్ చేసిన విద్యార్థులు విజయాలు సాధించటం అబ్బురపరుస్తుందన్నారు. జాతీయస్థాయిలో విద్యార్థులు సాధించిన విజయం కళాశాల ప్రగతికి సంకేతం గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందరరేగా వివిధ విభాగాల్లో మెమెంటోల్లు సాధించిన విద్యార్థి బ ృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు, డాక్టర్ పి రామ్మూర్తి రాజు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ఎం అనిల్ మాట్లాడుతూ గతంలో కూడా తమ మెకానికల్ ఆటో మోటివ్ క్లబ్ విద్యార్థులు స్వయంగా వాహనాన్ని రూపొందించుకొని జాతీయస్థాయిలో ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు. విద్యార్థుల సమిష్టి కృషి,ధైర్యం, సాహసం వీరికి విజయాలను తెచ్చిపెట్టిందని ప్రశంసల వర్షం కురిపించారు. మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపక బ ృందం విద్యార్థి బ ృందం విజేతలకు అభినందనలు తెలిపారు.

## శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలి - సీపీఎం పార్టీ డిమాండ్



తణుకు (ప్రభాతవార్త): హిందువులు – క్రిస్టియన్స్ సమాధులు చేసే శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తణుకు ఎమ్మార్వో ఆఫీసులో జరిగిన స్పందన కార్యక్రమంలో వేల్పూరు సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ డి.వి. ఎస్.ఎస్ అశోక్ వర్మ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామంలో హిందువులు మరియు క్రిస్టియన్స్ మతంతో సంబంధం లేకుండా చనిపోయిన వారికి ఒకే చోట అంత్యక్రియలు జరుపుకునే లాకులు వద్ద ఉన్న స్మశాన వాటిక పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నదని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరైనా చనిపోయిన వ్యక్తిని తీసుకువెళ్లి ఖననం చేయడానికి స్మశానం లోపలికి వెళ్లడానికి సరైన రహదారి, నీటి సౌకర్యం లేకపోవడం ఆలాగే చెత్త చెదారంతో అపరిశు భ్రంగా ఉండడం వలన చనిపోయిన వారికి అంత్యక్రియలు అయిన తరువాత మత ఆచారం ప్రకారం అక్కడ కూర్చుని పూజలు నిర్వహించాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక రాత్రి సమయంలో అయితే మరీ దారుణమన్నారు. స్మశానంలో పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లు లేక అంత్యక్రియలు నిర్వహించేందుకు చాలా ఇబ్బంది కలుగుతుందని వీరభద్ర రావు పేర్కొన్నారు. పుట్టిన ప్రతి మనిషి చనిపోయిన తర్వాత శాశ్వతంగా విశ్రమించే శాంతివనం వంటి స్మశానవాటికలో మాత్రం ఎలాంటి శుభ్రం లేకుండా అపరిశు భ్రతతో అశాంతి మాత్రమే కనిపిస్తుందని. విమర్శించారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కుబడి పనులు కాకుండా స్మశానంలో రహదారులు, నీటి వసతి, విద్యుత్ లైట్లు వంటి మౌలిక వసతులు కల్పించి శాశ్వతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని వీరభద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి వాసా వెంకటేశ్వర్రావు, యండమూరి నాగేంద్ర. కుడకా వీరభద్రరావు. వాసా పోసియ్య ఇతర సీపీఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





మల్లవరంలో జరిగిన సభలో పాల్గొన్న పుత్తూరు రామరాజు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ (ప్రభాతవార్త):

# ఉపసర్పంచ్ లకు శిక్షణపై సమావేశం



అత్తిలి – అక్టోబర్ 7 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9 నుండి 2 రోజులు పాటు ఉపసర్పంచులు , వార్డ్ మెంబర్లకు నిర్వహించే శిక్షణ పై అధికారులతో ఎంపిడిఓ పి . శామ్యూల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక , పారిశుద్యం , వ్యర్థాల నిర్వహణ , త్రాగు నీరు సరఫరా , లేఔట్లు , వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విస్తరణాధికారి , పంచాయతీ కార్యదర్సులు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రెండు నెలల వరకు సరిపడే ఇసుక నిలవలు

ఇందుకోసం సంబంధిత భవన నిర్మాణ యాజమాన్యం ధరఖాస్తు చేసుకుంటే మున్సిపల్ కమీషనరు లేదా తహశీల్దార్లు ఫీల్డ్ విజిట్ చేసి ధృవీకరించిన అనంతరం ఇసుక సరఫరాకు అవకాశం కల్పిస్తామన్నారు. సెప్టెంబరు 28 నుండి అక్టోబరు 6వ తేదీ వరకు 546 మంది 10 టన్నుల పైబడి ఇసుక బుక్ చేసుకున్నారన్నారు. ఇసుక తరలించే లారీలకు జిపిఎస్ అమర్చి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు. కుక్కునూరు మండలం ఇబ్రాహీంపేట రీచ్ లో ప్రస్తుతం 26 వేల టన్నులు ఇసుక నిల్వలు ఉన్నాయన్నారు. నిత్యం 500 టన్నులు సుమారు బుకింగ్స్ జరిగిన మరో నెల రోజుల వరకు సరిపడేలా జిల్లాలో ఇసుక నిల్వలు ఉన్నాయన్నారు. ఉచిత ఇసుక అమలులో ప్రజలకు వెసులు బాటు కల్పించేలా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. 8886542999, 9533922444, 9493040757, 8074462376, 9550434613, 7842684296 ఫోన్ నెంబర్లతో నిత్యం ప్రజలకు ఈ కేంద్రం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉంటూ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఇసుక బుకింగ్ చేసుకున్న వారికి ఫెసిలిటీ సెంటర్ నుంచే కాల్ వస్తుందన్నారు. ఇంకా ఎవరికైనా ఉచిత ఇసుక విధానంలో ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాస్థాయి టోల్ ఫ్రీ నెం. 1800-425-6025 మరియు 08812-234014 ద్వారా ఫెసిలిటీ సెంటర్ ను సంప్రదించ వచ్చునన్నారు. ఎవరైనా వినియోగదారులు పొరుగుజిల్లా తూర్పుగోదావరి జిల్లానుండి ఇసుక పొందేందుకు ఆసక్తి కలిగియుంటే ఎరినమ్మఘాట్, దొండగుంటరేవు, ఔరంగబాద్ డి-సిల్టేషన్ పాయింట్, పంధలపర్రు, పెండ్యాల, వాడపల్లి, ఓపెన్ ఇసుక రీచ్ ల నుంచి ఇసుకును పొందవచ్చున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వినియోగదారులు ఎపి శాండ్ పోర్టల్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చున్నారు. టాస్క్ ఫోర్స్ ద్వారా జిల్లాలో నిరంతరం ఇసుక తవ్వకం జరిగేప్రదేశాలను పర్యవేక్షణ చేయబడుతుందన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాచేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టంచేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏదైనా అక్రమాలకు పాల్పడిన, దళారి వ్యవస్థలు ఉంటే చర్యలు ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం ద్వారా ఉచిత ఇసుక అమలు విధానాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే 300% అధికంగా ఎన్ఫోర్స్ మెంట్ కేసులు నమోదు చేశామన్నారు. ఎక్కడైనా అక్రమాలు చోటుచేసుకుంటే 112 కి కాల్ చేసి సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్య ఉంటే స్పష్టంగా ఫిర్యాదు అందిస్తే వాటిపై చర్యలు చేపడతామన్నారు. ఎటువంటి అపోహలకు ఎవరు తావివ్వవద్దని ఆయన సూచించారు. అంతర రాష్ట్ర సరిహద్దులు దాటి ఇసుక రీచ్ లకు రావటం, స్థానిక రహదారుల సమస్యల వల్ల ఉన్న ఇబ్బందులను సైతం త్వరిత గతిన అధిగమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జీలుగుమిల్లి వద్ద చెక్ పోస్టును ఏర్పాటు చేశామన్నారు.

## ఆకివీడులో ప్లాస్టిక్ కనికల పరిశ్రమకు అనుమతి ఇవ్వొద్దు :కలెక్టర్ కు వినతి



భీమవరం అక్టోబర్ 7 ప్రభాతవార్త : ఆకివీడులో నిబంధనలకు విరుద్ధంగా పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్లాస్టిక్ కనికల తయారీ పరిశ్రమకు ఎటువంటి అనుమతులు ఇవ్వద్దని గ్రామస్తులు కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులను కోరారు. సోమవారం భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో ఈ మేరకు కలెక్టర్, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లకు వినతి పత్రాలు ఇచ్చారు. వివరాలను ఆ ప్రాంత నాయకులు బైరి ఆంజనేయులు, కల్యాణి పత్రికలకు తెలిపారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, కొల్లేరు 5వ కాంటూరు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో మూతపడిన రైస్ మిల్లులో కాలుష్యాన్ని వెదజల్లే ప్లాస్టిక్ పరిశ్రమ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు అని తెలిపారు. రెండు నెలల క్రితం అధికారులకు ఫిర్యాదు చేయడంతో గోడౌన్ గా వాడుకుంటానని చెప్పి పరిశ్రమ పెట్టేందుకు లోపల పనులన్నీ పూర్తి చేసుకొని ఇప్పుడు గతంలో రైస్ మిల్ పేరుతో డిష్ కనెక్షన్ లో ఉన్న విద్యుత్ సర్వీసు (నెంబరు 1531485101001762) ను పునరుద్ధరించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. విద్యుత్ సర్వీసును పునరుద్ధరించవద్దని అధికారులను కోరామని తెలిపారు. స్పందించిన అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విద్యుత్ కలెక్షన్ కు అభ్యంతరం చెప్పిందని వారి అనుమతి లేకుండా సర్వీసు పునరుద్ధరించబడదని హామీ ఇచ్చారని తెలిపారు.

ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

8-9-TERA PAGE 8:8-9-TERA PAGE 8.qxd 10/7/2024 7:37 PM Page 1



# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'మా నాన్న సూపర్ హీరో'

నవ దళపతి సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మా నాన్న సూపర్ హీరోతో అలరించబోతున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎం ఎంటర్ టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సాయి చంద్, సాయాజీ షిండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో సుధీర్ బాబు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**ఫాదర్-సన్ ఎమోషన్ యూనివర్సల్ కదా..ఈ సినిమాలో ఆ ఎమోషన్ చూపించడానికి ఎలాంటి కేర్ తీసుకున్నారు?** మా నాన్న సూపర్ హీరో కాన్ఫ్లిక్ట్ పాయింట్ బాగా సెట్ అయింది. ఇద్దరు తండ్రులు-ఒక కొడుకు చుట్టూ తిరిగే కథ ఇది. తండ్రిని చూసుకోవడానికి కొడుకు పడే తపనలో చాలా కొత్త సిచువేషన్స్ ఇంట్రెస్టింగ్‌గా క్రియేట్ అయ్యాయి. ఫాదర్ సన్ ఎమోషన్ ఆల్రెడీ ఉంది. అది జనానికి గుర్తు చేస్తే చాలా. నాన్నని ప్రేమిస్తున్న కథ చెబుతున్నప్పుడు ఎక్స్ప్లెయిన్ చేయాల్సిన అవసరం లేదు.

**ట్రైలర్‌లోనే దాదాపుగా కథని రివిల్ చేయడం గురించి?** ఇది థ్రిల్లర్ కాదు. తొలి రెండు సీన్స్‌లోనే కథ ఏమిటనేది ఆడియన్స్‌కి క్లియర్‌గా తెలుస్తుంది. అయితే ఆ సిచువేషన్స్ ఎప్పుడు వస్తాయి. అవి వచ్చినప్పుడు ఎలా ఫేస్ చేస్తారు అనేది ఇంపార్టెంట్. హ్యూమన్ రిలేషన్స్ మీద ఉన్న పాయింట్ ఇది.

**ఇందులో రియల్ లైఫ్‌ని గుర్తు తెచ్చిన మూమెంట్స్ ఏమిటి?** ఇందులో దాదాపు అన్ని సీన్స్ నన్ను ఇమోట్ చేశాయి.

**హరోం హర లాంటి యాక్షన్ సినిమా తర్వాత ఇలాంటి సెంటిమెంట్ ఉన్న సినిమా చేయడానికి కారణం?** ఫలానాదే చేయాలని ప్లాన్డ్‌గా అనుకోను. యాక్టర్‌గా అన్నీ జోనర్ సినిమాలు చేయాలి.

**మ నాన్న సూపర్ హీరో ఎలా స్టార్ట్ అయింది?** అభిలాష్ చేసిన లూజర్ సిరీస్ చూశాను. అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఫ్రెష్‌గా అనిపించింది.

**నిర్మాతల గురించి?** యూవీ క్రియేషన్స్ నా ఫ్రెండ్స్. విక్కీ, వంశీ, సునీల్ మేమంతా కలిసి 2002లో సినిమాల్ని డిస్ట్రిబ్యూట్ చేసేవాళ్లం. ఆర్యనుంచి నాలుగైదు సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేశాం.


హీరో సుధీర్ బాబు

# విశ్వం చిత్రంలో ప్రతీదీ ఛాలెంజ్‌గా అనిపించింది

గోపీచంద్, కావ్యథాపర్ జంటగా డైనమిక్ దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం విశ్వం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. వేణు దోనేపూడి, టిజి విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 11న థియేటర్‌లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా కావ్య థాపర్ విలేకరుల సమావేశంలో విశ్వం గురించి పలు విషయాలు తెలియచేశారు.

**విశ్వం చిత్రం మీకు ఎంత వైవిధ్యంగా ఉండబోతోంది?** విశ్వంలో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. విశ్వంలో అన్నీ వైవిధ్యంగా ఉంటాయి.

**పాత్రపరంగా మీకు ఛాలెంజింగ్ అనిపించిన అంశాలేవి?** నా క్యారెక్టర్ భిన్నంగా డిజైన్ చేశారు. దర్శకుడు శ్రీనువైట్ల సన్నివేశపరంగా సీన్స్ చెప్పి నాచేత చేయించడం అనేది పెద్ద ఛాలెంజింగ్ అనిపించింది.

**పెద్ద ప్రొడక్షన్ హౌస్‌లో చేయడం ఎలా అనిపించింది?** ముందుగా చిత్రాలయ బేనర్ సినిమా చేసింది. ఆ తర్వాత పీపుల్స్ మీడియా కలవడంతో రేంజ్ పెరిగింది. నిర్మాణ విలువలు చాలా హైలో ఉన్నాయి. వారు చాలా కేర్ తీసుకున్నారు.

**గోపీచంద్‌తో నటించడం ఎలా అనిపించింది?** నేను చాలా ఫాస్ట్‌గా జోవియల్‌గా ఉంటాను. గోపీచంద్ చాలా కామ్‌గా ఉంటారు. సెట్లో చాలా సైలెంట్. తన పనేదో తాను చేసుకుంటారు.

**దర్శకుడు గురించి చెప్పాలంటే ఏమి చెబుతారు?** శ్రీనువైట్ల డెడికేషన్‌కు హ్యాట్సాప్ చెప్పాలి. ముఖ్యంగా ట్రైన్ ఎపిసోడ్ చాలా నేచురల్‌గా ఉంటుంది. అంతమంది కమేఇయన్స్ ట్రెయిన్‌లో ఉన్నా వారంతా సన్నివేశంగా ఉంటారు. గతంలో ఆయన చేసిన సినిమాతో ట్రెయిన్ ఎపిసోడ్ పోల్చలేం.

**మీ నుంచి కామెడీ ఆశించవచ్చా?** తప్పకుండా. నాపాత్ర కూడా కామెడీ చేస్తుంది.

**చాలా మంది నటులున్నారు గదా? మీకేమనిపించింది?** ఎంతమంది ఉన్నా ఎవరి పాత్ర వారిదే. ఎవరిశైలి వారిదే. అందరినీ మెప్పించేలా దర్శకుడు స్క్రిప్ట్ రాసుకున్నారు.

**పాటల గురించి మీకేమనిపించింది?** విశ్వంలో రెండు పాటలున్నాయి. రెండూ నాకు బాగా నచ్చాయి. ఒకటి శేఖర్ మాస్టర్, మరోటి శిరీష్ మాస్టర్ కంపోజ్ చేశారు.

**ఎటువంటి పాత్రలు చేయాలనుంది?** ఇందులో గ్లామర్ పాత్ర చేశాను. నటిగా అన్ని పాత్రలు చేయాలనుంది. ఎటువంటి టఫ్ పాత్రనైనా చేస్తానే ధైర్యం కూడా వచ్చేసింది.

**సక్సెస్, ఫెయిల్యూర్‌ను ఏవిధంగా చూస్తారు?** అది నా చేతుల్లో లేదు. నా వరకు నేను పాత్రకు న్యాయంచేస్తాను. ఇచ్చినపాత్రకు కష్టపడి పని చేయడమే తెలుసు. మిగిలింది దేవుడిపై భారం వేస్తా.

**ఈ సినిమాలో మీకు ఫిజికల్ ఛాలెంజ్ అనిపించిన సందర్భాలున్నాయా?** ఉన్నాయి. ఔట్ డోర్ షూట్‌లో చాలా ఛాలెంజింగ్ అనిపించింది. టెంపరేచర్ ఎక్కువగా ఉన్నప్పుడు, హిమాచల్ వంటి చోట్ల మైనస్ డిగ్రీలో వాతావరణం ఉన్నప్పుడు యాక్ట్ చేయడం అనేది ఫిజికల్ ఛాలెంజ్.

**విశ్వంలో యూనిక్ పాయింట్ ఏమిటి?** కథే యూనిక్ పాయింట్. దర్శకుడు శ్రీను వైట్ల తీసిన విధానం యూనిక్. కెవి మోహన్ కెమెరా పనితనం యూనిక్. ఇందులో నేను గ్రే తరహా పాత్ర చేశాను. అది కూడా యూనికే.


కావ్య థాపర్

# 'కిల్లర్' పోస్టర్ లాంచ్

పలు సూపర్ హిట్ సీరియల్స్, సినిమాలల్లో నటించిన పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియా ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధాన పాత్రలో శుక్ర, మాటరాని మౌనమిది ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ కిల్లర్ అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని అనౌన్స్ చేశారు. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ టైటిల్‌తో పాటు మోషన్ పోస్టర్ లాంచ్ చేశారు మేకర్స్. పవర్ ఫుల్ లేడీ, గన్, చెస్ కాయిన్స్‌తో ఆల్ట్రా మోడరన్‌గా డిజైన్ చేసిన కిల్లర్ మూవీ మోషన్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్. ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణ మవుతున్న రెండవ చిత్రమిది. పూర్వాజ్ కిల్లర్ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియ చేయనున్నారు.



# 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' ఫస్ట్ లుక్

కార్తికేయ 2 చిత్రంతో నేషనల్ రేంజ్ పాపులారిటీని సంపాదించుకున్న హీరో నిఖిల్ ఇప్పుడు పలు క్రేజీ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంటోన్న విషయం విదితమే. అందులో భాగంగా నిఖిల్ కథా నాయకుడిగా వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు సుధీర్ వర్మ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది. బ్లాక్ బస్టర్ చిత్రాలు స్వామి రారా, కేశవ తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా కావడం విశేషం. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి తమ 32వ చిత్రంగా దీన్ని రూపొందిస్తోంది. ఎన్నో బ్లాక్ బస్టర్‌చిత్రాలను అందించిన సీనియర్ నిర్మాత బి.వి.ఎన్.ప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. కారుకు సంబంధించిన అంశాలను ఇందులో ఉన్నాయని తెలుస్తుంది. ఫస్ట్ లుక్‌ను గమనిస్తే హీరో నిఖిల్, హీరోయిన్ రుక్మిణి వసంత్ నడుస్తూ వస్తున్నారు. నిఖిల్ స్టైలిష లుక్‌ను ఉంటే, రుక్మిణి వసంత్ గ్లామర్‌తో ఆకట్టుకుంటు న్నారు. ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. స్వామి రారా, కేశవ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల తర్వా నిఖిల్, సుధీర్ వర్మ కలయికలో రాబోతున్న సినిమా కావడంతో ఆడియెన్స్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ హిట్ కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. కన్నడ సినీ ఇండస్ట్రీలో మంచి పాపులర్ హీరోయిన్‌గా అందరినీ అలరిస్తోన్న రుక్మిణి వసంత్, అప్పుడో ఇప్పుడో ఎప్పుడో చిత్రంతో తెలుగులోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుండడం విశేషం. మరో బ్యూటీ డాల్ దివ్యాంశ కౌశిక్ కీలకపాత్రలో నటిస్తోంది.






# నవంబరు 14న 'దేవకీ నందన వాసుదేవ'

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా కథానాయకుడిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ దేవకి నందన వాసుదేవతో వస్తున్నాడు. ఇందులో సరికొత్త అవతారంలో కనిపిస్తాడు. గుణ 369తో పేరుగాంచిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాత బాలక్రిష్ణ మాట్లాడుతూ, మా సినిమా టైంలో మట్కా, కంగువా సినిమాలు రిలీజ్‌లున్నాయి. అవి వచ్చినా సరే మా సినిమా మాదే. మాది సక్సెస్ అవుతుందనే నమ్ముతున్నాను. మేం కొత్త వాళ్లమే అయిన మంచి ఔట్ పుట్‌తో మంచి ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నాం అన్నారు. కథానాయిక మానస మాట్లాడుతూ, గత యేడాది ఈ సినిమాతో నా జర్నీ మొదలైంది. నా మొదటి సినిమాలో సీనియర్స్‌తో నటించడం వల్ల చాలా నేర్చుకున్నాను. ఇందులో నా పాత్ర పేరు సత్యభామ. దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ, గొప్ప చిత్రం చేశానని చెప్పగలను. ప్రశాంత్ ఇచ్చిన కథ యూనిక్ స్టయిల్‌లో ఉంది. కథ ఇచ్చాక సోల్ దెబ్బతినకుండా మీకు నచ్చిన రీతిలో చేయమని అన్నారు. ఇందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పక్కా కమర్షియల్‌తో కూడిన సినిమాగా తీశాం అన్నారు. హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ, ఇది నాకు రెండో సినిమా. ముందుగా ప్రశాంత్ వర్మకు థాంక్స్ అన్నారు. ఆయన కథ అంటే ఆడియన్స్‌కు ఏదో గట్టి కథ ఉంటుందని గ్రహించేస్తారు. ఇంత కమర్షియల్ సినిమాను దర్శకుడు అద్భుతంగా తీశారు అన్నారు.



# కొత్త కాన్సెప్ట్‌తో 'మిస్టర్ సెలెబ్రిటీ'

కంటెంట్ ప్రధాన చిత్రాలను ఆడియెన్స్ ఆదరిస్తారు. తాజాగా మిస్టరీ సెలెబ్రిటీ అంటూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరించారు. పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు పరుచూరి సుదర్శన్ హీరోగా అక్టోబర్ 4న మిస్టర్ సెలెబ్రిటీ అనే చిత్రం వచ్చింది. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మించిన ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఇక ఈ మూవీకి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడంతో సక్సెస్ మీట్ నిర్వ హించింది. ఈ కార్యక్రమంలో పరుచూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, మా మనవడు హీరోగా వచ్చిన మిస్టర్ సెలెబ్రిటీ చిత్రాన్ని ఆడియెన్స్ అద్భుతంగా ఆదరిస్తున్నారు. మేం ఎన్నోచిత్రాలకు కథ, స్క్రీన్ ప్లే అందించాం. కానీ ఇప్పుడు వస్తున్న వారు కథ, కథనం, దర్శకత్వం, మాటలు ఇలా అన్నీ రాసుకుంటున్నారు. మిస్టర్ సెలెబ్రిటీ చిత్రానికి చందిన రవి కిషోర్ అన్నీ తానై ముందుండి తీసుకెళ్లాడు అన్నారు. బి.గోపాల్ మాట్లాడుతూ, నాకు పరుచూరి బ్రదర్స్‌తో ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇంద్ర కోసం పగలూ రాత్రి తేడా లేకుండా కలిసి పని చేశాం. మా చిన్నబ్బాయ్. పెద్దబ్బాయ్‌లంటే అందరికీ ఇష్టమే అన్నారు. రఘు బాబు మాట్లాడుతూ, మిస్టర్ సెలెబ్రిటీని జనాలు ఆదరించారు. పెద్ద హిట్‌ను అందించారు. అన్నారు. కొత్త అమ్మాయి అయినా హీరోయిన్ కూడా చక్కగా నటించింది. నాజర్, ఆమని, వరలక్ష్మి ఇలా అందరూ అద్భుతంగా నటించారు అన్నారు. నిర్మాత పాండు రంగారావు మాట్లాడుతూ, మిస్టర్ సెలెబ్రిటీని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. దర్శకుడు చందిక రవి కిషోర్ మాట్లాడుతూ, మిస్టర్ సెలెబ్రిటీకి అన్ని చోట్లా మంచి రెస్పాన్స్ వస్తోంది. కథ విన్న వెంటనే బాగుందని పరుచూరి వెంకటేశ్వర రావు అన్నారు. స్క్రిప్ట్ మీద ఆయన చేయి పడింది కాబట్టే ఈ మూవీ ఇంత పెద్ద హిట్ అయింది అన్నారు.




# అక్టోబర్ 25న 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా పొట్టెల్. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన అజయ్ ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పొట్టేల్ అక్టోబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, వారి కుమార్తె ఇంటెన్స్ ఫేస్‌లతో ప్రజెంట్ చేసింది. మరో పార్ట్‌లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఈ సినిమా పాటలు ఇప్పటికే సూపర్ హిట్ అయ్యాయి. టీజర్ స్ట్రాంగ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.



# అక్టోబరు 12న 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందించిన చిత్రం జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా జనక అయితే గనక అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్‌లు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, జనకఅయితే గనక ఈవెంట్‌ను బందరులో నిర్వహించడం ఆనందంగా ఉంది. నేచురల్ హీరో సుహాస్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మలయాళీ హీరోయిన్ అయినా సంగీర్తన తెలుగులో బాగా మాట్లాడారు. డైరెక్టర్ సందీప్‌కి ఈ చిత్రం మంచి విజయాన్ని తెచ్చిపెట్టాలి అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, మా సినిమా కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర రావడం ఆనందంగా ఉంది. నా మిత్రుడు నారాయణ రావు ఎపిఎస్ ఆర్టిసి ఛైర్మన్‌గా నియమితులవ్వడం సంతోషంగా ఉంది అన్నారు. డైరెక్టర్ సందీప్ బండ్ల మాట్లాడుతూ, మా సినిమా ఈవెంట్‌కు వచ్చిన మంత్రి కొల్లు రవీంద్రకి థాంక్స్. దిల్‌రాజు ఎప్పుడూ కొత్త వాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉంటారు. హన్షిత, హర్షిత్ నాకు ముందు నుంచీ సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు. ప్రభాస్ సలార్ సినిమాకు రైటర్‌గా పనిచేశాను అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ, ఈ సినిమా మీద నాకు చాలా నమ్మకం ఉంది. అందుకే ఈ మూవీతో డిస్ట్రిబ్యూటర్‌గా మారుతున్నా. ఓవర్సీస్‌లో ఈ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాను. నాకు ఇంత మంచి పాత్ర, సినిమాను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అన్నారు. హీరోయిన్ సంగీర్తన మాట్లాడుతూ, మా మూవీ ఈవెంట్‌కు వచ్చిన మంత్రికి థాంక్స్. మా చిత్రం అక్టోబర్ 12న రాబోతోంది. నాకు ఈ సినిమాలో ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. సుహాస్‌తో నటించడం ఆనందంగా ఉంది. విజయ్ బుల్గానిన్ సంగీతం అద్భుతంగా వచ్చింది. అందరూ మా సినిమాను చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. ఎపిఎస్‌ఆర్టిసి ఛైర్మన్ నారాయణ రావు మాట్లాడుతూ, దసరా సందర్భంగా జనక అయితే గనక చిత్రం రిలీజ్ అవుతోంది. ఈ చిత్రంలో నటించిన సుహాస్ ఎంత కష్టపడి ఈ స్థాయికి వచ్చాడు.



## తడి స్పాంజితో ఫ్రెష్‌గా..



మేకప్ సరిగా వేసుకోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.

ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృత కణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది. ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి. నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి. ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపిరుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసే లిప్‌స్టిక్. మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ◻

## ఇరవయ్యేళ్ల కల నిజమైంది..



**చదరంగంలో భారత్‌కి చారిత్రాత్మక విజయం! ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తరవాత చెస్ ఒలింపియాడ్‌లో మనతొలి 'పసిడి' కల నెరవేరింది. బుడా పెస్ట్ వేదికగా జరిగిన ఈ పోటీలో మన మహిళలు,పురుషుల జట్టు రెండూ ఈ ఘనత ఆధించాయి. మహిళా బృందంలో మన తెలుగమ్మాయి ద్రోణవల్లి హారిక ఒకరు ఆమె గూర్చి తెలుసుకుందాం.**

ఆటలో గెలుపోటములు సహజమే కానీ ప్రయత్నలోపం ఉండకూడదన్నది నా అభిప్రాయం. ఎందుకంటే ఇది ఎంతటి క్లిష్టపరిస్థితులనైనా తట్టుకుని నిలబడగలిగే స్థైర్యాన్ని ఇస్తుంది. నా ఇరవై ఏళ్ల కెరియర్‌లో పది చెస్ ఒలింపియాడ్ పోటీల్లో పాల్గొన్నా. తాజా ఒలింపియాడ్ బృందంలో నేనే అందరికంటే సీనియర్‌ని. ఒక్కోసారి ఎంత అనుభవమున్న క్రీడాకారిణి అయినా ఒత్తిడికి తలొగ్గక తప్పదు. ఇలాంటప్పుడు ఓర్పు, సహనం చాలా అవసరం. అనుభవంతోనే ఈ విషయాన్ని నేర్చుకున్నా. తాజా పోటీల్లో మొదటి నాలుగు గేముల్లో తడబడినా..తిరిగి పుంజుకుని నా తోటి క్రీడాకారిణులైన వంతిక, దివ్య, వైశాలి, తానియాల్లో స్ఫూర్తిని నింపగలిగా. దీంతో సమష్టిగా శ్రమించి పడిసి పతకాన్ని సాధించి భారత పతాకాన్ని ఎగరేయగలిగాం.



**బేబీ కిక్ కొట్టేది..** నాకు 13 ఏళ్లున్నప్పుడు చెస్‌లోకి అడుగుపెట్టాను. అప్పట్నుంచీ ప్రతిసారి భారత మహిళల బృందం..పోడియంపై నిలబడి పతకం అందుకోవలని కలలు కన్నా.తాజాగా సాధించిన బంగారుపతకంతో అది నెరవేరింది. దీంతో పాటు 2022లో చెన్నైలో జరిగిన ఒలింపియాడ్ కూడా నాకు ప్రత్యేకం. కెరియరా? పిల్లలా?.. అనడిగితే దేన్నీ వదులుకోలేరు చాలామంది మహిళలు. జీవితం ఎంత క్లిష్టంగా మారినా..రెండింటినీ సమనవ్వయం చేసుకోవడానికే శాయశక్తులా ప్రయత్నిస్తాం. నేనూ అదే చేశా. తొమ్మిది నెలల గర్భిణిగా, అదీ ప్రసవానికి రెండు వారాల ముందు ఈ పోటీలో పాల్గొన్నా. అంతా సాహసం చేస్తున్నావన్నారు. కానీ, డాక్టర్ సలహాతో ధైర్యంగా ముందడుగు వేశా. బోర్డు ముందు కూర్చుని ఎంత ఏకాగ్రతతో గేమ్ ఆడుతున్నా.. కడుపులోని బిడ్డ కాళ్లతో తన్నడం తెలిసేది. ఆ మధుర క్షణాలను కూడా ఆస్వాదిస్తూ గేమ్‌లో ముందుకుసాగాను. ఆ ఒలింపియాడ్‌లో దేశానికి తొలి పతకం కాంస్యం అందించడం ఎంతో సంతోసాన్నిచ్చింది. తరవాత నాకు పాప పుట్టింది. హారిక, కార్తీక్.. ఈ రెండు పేర్లు కలిసేలా తనకు 'హన్విక' అని పేరు పెట్టుకున్నాం. పాపకి నాలుగు నెలలు వచ్చినప్పటి నుంచే తిరిగి పోటీలకు వెళ్లడం మొదలుపెట్టా. నెమ్మదిగా, అమ్మమ్మలకు తనని అలవాటు చేశా. చుట్టూ ఎవరో ఒకరు ఉంటారు కాబట్టి. నేను లేనని గ్రహించలేకపోయేది. కానీ, తల్లిగా నాకు మాత్రం చాలా గిల్టీగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపే సమయం తక్కువే. అయినా సరే, నన్ను, నా ఆశయాలకు నా భర్త, ఇతర కుటుంబ సభ్యులు అర్థం చేసుకుని ప్రోత్సహిస్తున్నారు.

**చదరంగమే నా ప్రపంచం..** చాలామంది శారీరక శ్రమ అవసరం లేకుండా చెస్ ఆడేయొచ్చు అనుకుంటారు. కానీ, చదరంగం ఆడటం అంత సులవేం కాదు. ఎత్తుకు పైఎత్తులేస్తూ మెదడును పరుగెత్తించాలి. ఆట పూర్తయ్యేవరకూ స్థిరంగా కూర్చోవాలి. ఇందుకు శారీరకంగానూ, మానసికంగానూ దృఢంగా ఉండాలి. నాకు చిన్నప్పటి నుంచీ చెస్ తప్ప మరో ప్రపంచం తెలియదు. నిత్యం సాధన పోటీలే. అందుకే ఫిట్‌నెస్ కోసం రోజు ఒక గంట బ్యాడ్మింటన్, టెన్నిస్,పిలాటిస్ వంటి వర్కవుట్లు సాధన చేస్తా. ఇవి ఎప్పటికప్పుడు నన్ను రిఫ్రెష్ చేస్తాయి. మరిన్ని లక్ష్యాలను ఏర్పరుచుకోవడానికి సిద్ధం చేస్తాయి. ఒలింయాడ్ విజయం స్ఫూర్తితో విమెన్స్ వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ గెలవడం లక్ష్యంగా పెట్టుకున్నా. ◻

### నేటి అలంకరణ

## శ్రీమహాలక్ష్మీదేవిగా దుర్గమ్మ



"లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం త్రైలోక్య
కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం"

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజున కమలాలను రెండు చేతులతో ధరించి, వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, ఇరుదిశలా గజరాజులు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. మహాలక్ష్మి దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక, చంద్రుని సహోదరి, శ్రీహరి పట్టపురాణి, డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత. శక్తిత్రయంలో ఈమె మధ్య శక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రంగా కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. 'యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ స ంస్థితా' అంటే అన్ని జీవులలోను ఉండే లక్ష్మీ స్వరూపమే దుర్గాదేవి అని చండీసప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవిని పూజిస్తే సర్వమంగళ మాంగల్యాలు కలుగుతాయి.

**అలంకారం:** అమ్మవారిని నెమలి పింఛం వర్ణం లేదా నీలి రంగు వర్ణం పట్టుచీరతో అలంకరిస్తారు.


**మంత్రం:** "ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఎరుపు రంగు పూలతో, లక్ష్మీ స్తోత్రాలు పఠిస్తూ లక్ష్మి యంత్రాన్ని పూజించాలి.

**నివేదన:** శ్రీమహాలక్ష్మీదేవి అమ్మవారికి పూర్ణాలు నివేదన చేయాలి.

- భట్టిప్రోలు నటరాజకుమార్

## బాదం తింటున్నారా ?

**డ్రైఫ్రూట్స్ విషయంలో చాలామందికి అపోహలుం టాయి. ఇవి తింటే శరీరంలో కొవ్వు పెరిగి లావవుతామని, ఫలితంగా లేనిపోని ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లవుతుందని కొంతమంది భావిస్తారు. అయితే ప్రత్యేకించి బాదం విషయంలో ఈ అపోహలన్నీ సరికాదం టున్నారు నిపుణులు.**



అంతేకాదు..వీటినితీసుకోవడం వల్ల బరువు పెరగకుండానే, శరీరానికి ఉపయోగపడే విటమిన్ 'ఇ', పీచు.. వంటి ఎన్నో పోషకాలతో మిళితమైన బాదం పప్పు బరువు తగ్గించడంలో ఎలా ఉపయోగపుతుందో తెలుసుకుందాం..

మంచి స్నాక్ .. ఇంట్లోనైనా, ఆఫీసులోనైనా లేదంటే బయటికి వెళ్లినప్పుడైనా సాయంత్రం పూట స్నాక్స్ తినందే కొందరు ఉండలేరు. అందుకే ఈ సమయంలో వారికి నచ్చినవేవో చేసుకొని లేదా బయటికి వెళ్లే కొనుక్కొని ఆరగిస్తుంటారు. అయితే ఇవి అంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్ట వీటనిననంటికి బదులు ఓ గుప్పెడు బాదం పప్పులినన తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులో అధిక మొత్తంలో ఉండే పీచు పదార్థం కడుపునిండుగా ఉండేలా చేసి ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేస్తుందా తద్వారా ఇతర ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

కడుపు నిండుగా.. ఉప్మా, ఓట్‌మీల్, కిచిడీ, నూడుల్స్, వంటి బ్రేక్‌ఫాస్ట్‌లో బాదం పప్పును వేయడం లేదంటే బ్రేక్‌ఫాస్ట్ పూర్తయిన తర్వాత కొన్ని బాదం పప్పుల్ని తినడం వల్ల కడుపు నిండుగా అనిపించి చాలా సేపటి వరకు ఆకలేయకుండా ఉంటుంది. తద్వారా ఏది పడితే అది తినకుండాఉండి.. బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు.

◆ పొట్ట తగ్గాలంటే.. పొట్ట తగ్గించుకునే క్రమంలో వివిధ వ్యాయామాలు చేయడం మామూలే దాంతో పాటు రోజూ బాదం పప్పుల్ని కూడా తినడం అలవాటు చేసుకుంటే పొట్ట భాగంలో పెరిగిపోయినకొవ్వుల్ని తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

**ఇవి కూడా..** ◆ బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎకునకవగా తినాలన్న కోరిక తగ్గుతుంది.

◆. శరీరంలోని చెడు కొవ్వుల్ని తగ్గించి, మంచి కొవ్వుల్ని పెంచే శక్తి బాదం పప్పుకి ఉంది. తద్వారా బరువు అవుపులో ఉండడంతో పాటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

◆. రాత్రంతా నానబెట్టిన బాదం పుప్పుల్ని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. బాదం నానబెట్టడం వల్ల లైపేజ్ అనే ఎంజైమ్ ఉత్పత్తవుతుంది. ఇది మన ఆహారం ద్వారా తీసుకున్న కొవ్వులు కరిగేందుకు దోహదపడు తుంది. ◻

## ఎక్కువగా స్పందించారట ..



కొన్ని రకాల కీటకాలకు అమ్మాయిలు భయపడు తుంటారుని తెలుసు. అయితే, ఈ భయాలు పెరిగి పెద్దయ్యాక ఏర్పడతాయనుకుంటాం కానీ,పసి వయసేఉలోనూ అలానే స్పందిస్తారట. 11 నెలల వయసున్న పాప, బాబులకు సాలీడు ఫోటోలను చూపించి స్టడీ చేశారట పెన్సిల్వేనియా లోని శాస్త్రవేత్తలు. పాప వాటిని చూసి భయపడగా, బాబు అంతగా స్పందించ లేదట. ◻

## వేప కాయ బతుకమ్మ



బతుకమ్మ సంబురాల ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరసల ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు. వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

ఈ రోజు **నైవేద్యం :** సకినాల పిండిని వేపకాయ పరిమాణం చేసి నూనెలో వేయిస్తారు. ◻

## దూద్‌పేడా సులువుగా !

సాయిబాబాకి నివేదించే నైవేద్యాల్లో 'దూద్ పేడా' ఒకటి. పిల్లలకి కూడా ఇదంటే మహా ఇష్టం.కానీ



బయట అమ్మే పేడా పంచదారతో చేసానతరు. అది ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి కొందరు బెల్లంతో చేస్తారు. అది కూడా చాలా లేలికైన పద్ధతిలో. ఎలా చేయాలంటే కప్పు బెల్లంలో కప్పు వేడి పాలు పోసి కాసేపు పక్కనుంచాలి. బెల్లం కరిగిపోయాక.. వడకట్టి..అందులో రెండు కప్పుల మిల్క్ పౌడర్ జతచేసి బాగా కలపాలి. దీన్ని సన్న సెగ మీద ఉడికిస్తూ ఇక స్పూన్ రోజ్ వాటర్, నాలుగు స్పూన్ల నెయ్యి జోడించి కలియ తిప్పుతుండాలి. దగ్గరగా అయ్యాక దించేసి చిన్న చిన్న పేడాలు చేసుకోవాలి. అంతే స్వీట్ షాపుల్లో దొరికే వాటికి ఎంతమాత్రం తీసిపోని మిఠాయితయారైపోతుంది. ఇంత సులువా అని ఆశ్చర్చపోతున్నారు కదూ.. మీరూ ప్రయత్నించి చూడండి మరి. ◻

## ఫ్రెండ్‌తో బ్రేకప్పా?

**కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అను బంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు నిపుణులు.**

◆ అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆఫీలింగ్ మొదలైందంటే.. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టదిది.



◆ ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రేండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటిరు పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుం పట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూదం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.

◆ స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరక పోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయే వారూ లేకపోలేదు.

◆. స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకు ముందు లాగా సమయం గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.

◆ చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి వారి గురించి మీకు చెడగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు.

◆ నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచేఇద్దరి మధ్యదూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు. ◻

## గ్యాస్‌స్టౌవ్‌తోనూ సమస్యే..

ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం వరకూ మన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలుగుతూ ఉండాల్సిందే. అయితే గ్యాస్ స్టవ్ వెలిగించి, వంటచేసేటప్పుడు దాన్నుంచి వెలువడే నానో పార్టికల్స్ మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగించే ప్రమాదం ఉందని పర్డ్యూ యూనివర్సిటీ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. అధిక సంఖ్యలో గాల్లోకి విడుదలయ్యే ఈ నానో పార్టికల్స్ మనలో, ముఖనయంగా పిల్లల్లో ఆస్తమా లాంటి అనేక రకాల జబ్బులకు కారణమవుతు న్నాయట. ఈ ప్రయోగం కోసం ఓ చిన్న ఇంటిని ఏర్పాటు చేసుకుని, అందులో రోజు వారీ పనులు చేశారట. ఇంట్లో సెన్సార్లను అమర్చి, గాలి నాణ్యతను నిశితంగా పరిశీలించారట. కారు పొగగొట్టం నుంచి విడుదలయ్యే కాలుష్యం కంటే 10-100 రెట్లు ఎక్కువగా ఏరోసాల్ నానో క్లస్టర్స్ ఈ మంట వల్ల విడుదలవుతాయట. కంటికి కనిపించని ఇవి, శ్వాసకోశ వ్యవస్థలోకి తేలిగా చేరి, వాటి పనితీరుని దెబ్బతీస్తాయట. కేవలం 20 నిమిషాలు నీళ్ళు చాలు.. ట్రిలియన్ల కొద్దీ పరమాణువులు బహిర్గతమవుతాయట. అందుకే వంట చేసేటప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తప్పనిసరిగా ఆన్ చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అది లేని సమయంలో వంట గదిలోకి గాలీ, వెలుతురూ వచ్చేలా చూసుకోవాలి. లేదా



## వారికి ప్రత్యేకమైన స్థలం..

**బాగా చదువుకొమ్మని పిల్లలకు చెబుతాం కానీ.. ఇంట్లో అందుకు తగ్గ** వాతావరణం ఉందా అని ఎప్పుడైనా గమనించారా? ప్రత్యేకించి వాళ్లకంటూ ఓ స్థలం లేకపోతే చదువుపై ఏకాగ్రత ఎలా పెంచుకుంటారు పిల్లల చదువుకొనే చోటే కదా ఎక్కడో అక్కడ కాస్త జాగా ఉంటే చాలు అనుకోవద్దు. పిల్లలు చదువుకొనే స్థలం. వంటగది పక్కన, బాత్‌రూమ్, బెడ్ రూమ్‌లకు దూరంగా ఉండేట్టు చూడండి. అలాగే మెట్ల పక్కన కూడా వద్దు. ఎందుకంటే ఆ శబ్దాలకి చదువుపై మనసు పెట్టలేరు. అలాగే స్టడీ రూమ్‌ని గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేచోట ఏర్పాటు చేసు కోవాలి.



స్టడీ టేబుల్ దీర్ఘ చతురస్రాకారంలో సౌకర్యంగా ఉండేట్టు చూసుకోవాలి. అలానే గదిగోడలు ఆకుపచ్చ, నీలం, పసుపు, తెలుపురంగుల్లో ఉంటే మంచిది. ఈ రంగులు ఏకాగ్రతను పెంచుతాయి. పిల్లలను చురుగ్గా ఉంచుతాయి. ఎరుపు, నలుపు వంటి రంగులైతే.. పిల్లల జ్ఞా 'పకశక్తిపై ప్రభావం చూపిస్తాయి. పిల్లల గదిలో వాళ్లకు ఇష్టమైన రోల్‌మోడల్స్, మ్యాప్స్, గడియారం వంటివి పెడితే ఇవన్నీ వారికి కొంత జ్ఞా 'నం, సమయపాలన, క్రమశిక్షణ దిశగా నడిపిస్తాయి. టివి, మ్యూజిక్ సిస్టమ్, అద్దాలు ఏర్పాటుచేయొద్దు.ఇవి వాళ్ల దృష్టిని పక్కకు మళ్లిస్తాయి. చిన్న కుండీలో మనీప్లాంట్ వంటి మొక్కల్ని పెంచితే పిల్లలు చదివే వాతావరణం ఆహ్లాదంగానూ, ఆరోగ్యవంతంగానూ ఉంటుంది. ◻

## అందంలో పువ్వులు

**బతుకమ్మలో ఎన్ని రకాల పూలను పేర్చినా.. అన్నింటికంటే బాగా హైలైట్ అయ్యి దాని అందాన్ని మరింత పెంచేవి బంతి పూలు మాత్రమే! ఈ క్రమంలో- అందమైన ముద్దబంతిలాంటి మోము కావాలంటే ముద్దబంతి రేకులను చర్మ సంరక్షణలో ఉపయోగిస్తే సరి.**

దీనికోసం కొన్ని బంతి పూల రేకులను తీసుకొని, ముందులో ఐదారు తేనె చుక్కలు, టీస్పూన్ క్రీమ్, అర టీస్పూన్ శెనగ పిండి వేసి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్నిముఖానికి అప్లై చేసుకోవాలి. కళ్లకింది భాగాన్ని మాత్రం విడిచిపెట్టాలి. అలా 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి, తడి బట్టతో తుడిచేయాలి. దీనివల్ల సహజసిద్ధమైన కాంతి చర్మానికి అందుతుంది. ఇంతే కాదు.పాల పొడి, బంతి పూరేకులు, పెరుగు, తురిమిన క్యారట్‌ను కలిపి మెత్తగా చేసిన ప్యాక్‌ని కూడా చర్మానికి అప్లై చేసుకోవచ్చు. దీన్ని తరచూ వేసుకొని పావు గంట తర్వాత చల్లని నీటితో కడిగేస్తూ ఉండడం వల్ల చర్మంపై ఉన్న మృత చర్మం పోయి చర్మఛాయ పెరుగుతుంది.



చక్కటి సౌందర్యనికి చామంతి. చామంతి కూడా అందాన్ని ఇనుమడింపజేయడంలో చక్కగా ఉపయోగపడుతుంది. ఇవి చర్మాన్ని మెత్తగా, పట్టులా మెరిసేలా చేస్తాయి. చర్మపు రంధ్రాల నుంచి మలినాలను తొలగించి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుతాయి. దీనికోసం కొన్ని చామంతి రేకులనుతీసుకొని నీళ్లలో వేసి మెత్తగా తయారుచేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె, కొన్ని పాలు కలిపి ఆ మిశ్రమాన్ని చర్మానికి పట్టించాలి. పదిహేను నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మంలోని మృత కణాలన్నీ తొలగిపోతాయి. దీంతో పాటు చామంతి రేకులు, తేనె, శెనగపిండి కలిపి చర్మానికి పట్టించి, పదిహేను నిమిషాల తర్వాత తడి బట్టతో తుడిచేస్తే సరి.మెరిసే చర్మం సొంతమవుతుంది.

**గులాబీ మెరుపులతో...** గులాబీ మన చర్మానికి ఎంత బాగా ఉపయోగపడు తుందో అందరికీ తెలిసిందే. అందుకే చర్మం సంరక్షణలో భాగంగా మనం



రోజ్‌వాటర్‌ని కూడా ఉపయోగిస్తూ ఉంటాం. ప్రకాశవంతమైన చర్మం కోసం గులాబీ రేకల పొడిలో కొన్ని పాలు, కొన్ని గోధుమ ఫ్లేక్స్ వేసి దానిన బాగా రుబ్బి చర్మానికి పట్టించాలి. పూర్తిగా ఆరిన తర్వాత తుడుచుకొని గోరువెచ్చని నీటితో కడివగేసుకుంటే సరినపోతుంది. అంతేకాదు.రెండు టేబుల్ స్పూన్ల చందనం, రెండు టేబుల్‌స్పూన్ల గులాబీ రెక్కల పొడి తీసుకొని నీళ్లు కలుపుతూ మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈపేస్ట్‌ని ముఖానికి అప్లై చేసి, అరగంట పాటు అలాగే ఉంచుకొని.. ఆ తర్వాత కడిగేసుకుంటే సరి. గులాబీ లాంటి మెరుపు సొంతమవుతుంది. ◻

# టాప్ జట్లకు లంక షాక్



## భారత్ సహా అగ్ర జట్లపై సంచలనాలు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌లో 3వ స్థానం

**న్యూఢిల్లీ:** ఒకప్పుడు ఏ ప్రధాన ఇంటర్నేనల్ క్రికెట్ టోర్నీ జరిగినా శ్రీలంక జట్టు టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉండేది. కాని దిగ్గజాలు కుమార సంగక్కర, మహేల జయవర్ధనే, తిలకరత్నే దల్షాన్, అజంతా మెండిస్, లసిత్ లింగ్‌లు రిటైర్మెంట్ అనంతరం లంక తన వైభవాన్ని క్రమంగా కోల్పోయింది. స్టార్ క్రికెటర్లు ఒక్కొక్కరుగా రిటైర్ కావడం వల్ల జట్టు బలహీన పడింది. ఆ తర్వాత వచ్చిన ప్లేయర్లు అంచనాలకు తగినట్లు రాణించ లేకపోయారు. జట్టులో సమన్వయం లోపం స్పష్టంగా కనిపించేది. వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజీ దాటడం కూడా కష్టమైపోయింది. గత కొన్నేళ్లుగా ఇదే తంతు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అంతర్జాయతీయ క్రికెట్‌లో శ్రీలంక మళ్లీ బలపడు తోంది. కొన్నేళ్లుగా చిన్న టీమ్‌లపై కూడా గెలవడా నికి చెమటోడ్చిన లంక, ఇప్పుడు బలమైన జట్లను చిత్తు చేస్తోంది. ఈ విధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఇటీల శ్రీలంక సంచలన ప్రదర్శన చేస్తోంది. బల మైన జట్లకు షాకిస్తూ విజయాలను అందుకుం టుంది. కొన్నినెలల్లోనే వరుసగా భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై సంచలన విక్టరీలు సాధించింది.


27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది అగస్టులో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత్ శ్రీలంకలో పర్యటించింది. శ్రీలంక స్పిన్‌ని ఎదుర్కోలేక భారత్ సిరీస్‌ను కోల్పోయింది. మొదటి మ్యాచ్ డ్రా కాగా, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక విజయం సాదించింది. దీంతో టీమిండియాపై శ్రీలంక ఏకంగా 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇక అగస్టు, సెప్టెంబరులో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక ఇంగ్లండ్‌లో అడుగు పెట్టింది. తొలి రెండు టెస్టుల్లో ఆతిధ్య జట్టు విజయం సాధించింది. శ్రీలంక 2-0తో సిరీస్ కోల్పోయింది. అయితే నామ మాత్రపు మూడో టెస్టులో లంక బలంగా పుంజు కుంది. 8 వికెట్లు తేడాతో ఇంగ్లండ్‌పై ఘన విజయం అందుకుంది. దశాబ్దం తర్వాత ఇంగ్లండ్ గడ్డపై శ్రీలంక విజయం రుచి చవిచూసింది. లాగే ఇటీవల సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌ని శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది. తొలి టెస్టులో 63 పరుగులు, రెండో టెస్టులో ఇన్నింగ్స్, 154పరుగుల తేడాతో విజయం సాధించింది. కివీస్‌పై దాదాపు 15 సంవత్సరాల తర్వాత లంకేయులు గెలుపు సాధిం చారు.

ఇక న్యూజిలాండ్‌పై టెస్టు సిరీస్ విజయంతో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ర్యాకింగ్స్ పాయింట్ల శాతాన్ని కూడా శ్రీలంక మెరుగుపరుచుకుంది. ఈ సిరీస్‌కు ముందు 49.9 గెలుపు శాతంతో 5వ స్థానంలో శ్రీలంక కివీస్‌పై క్లీన్‌స్వీప్‌తో 55.56 శాతానికిచేరి మూడో స్థానానికి ఎగబాకింది. దీంతో భారత్, ఆస్ట్రేలియాతో పాటు, వరల్డ్ టెస్టు ఛాంపి యన్‌షిప్ ఫైనల్ రేసులోకి వచ్చింది. ఈ సీజన్లో శ్రీలంకకు వరుసగాఇది మూడోవిజయం. మొత్తంగా 9మ్యాచ్‌ల్లో శ్రీలంక 5మ్యాచ్‌ల్లో నెగ్గింది.



# స్నూకర్ టోర్నీ విజేతగా పంకజ్

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ స్నూకర్ విజేతగా భారత్ నిలిచింది. భారత్ దిగ్గజ క్యూ స్పోర్ట్స్ (బిలియర్డ్స్-స్నూకర్) ప్లేయర్ పంకజ్ అద్వానీ అంతర్జాతీయ స్థాయిలో మరో టైటిల్ సాధించాడు. సింగపూర్‌లో ముగిసిన ఓపెన్ స్నూకర్ టోర్నమెంట్‌లో పంకజ్ అద్వానీ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌కు చెందిన జాడెన్ ఓంగ్‌తో జరిగిన ఫైనల్లో పంకజ్ 5-1 (65-57, 62-46, 85-18, 15-66, 71-62, 75-11) ఫ్రేమ్‌ల తేడాతో విజయం సాధించాడు. సెమీ ఫైనల్లో పంకజ్ 4-3తో ప్రపంచ మాజీ స్నూకర్ ఛాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన దెచావత్ పూమ్‌జేంగ్‌పై గెలుపొందాడు. ఐదు దేశాల నుండి మొత్తం 123 మంది ప్లేయర్లు ఈ టోర్నమెంట్‌లో పోటీపడ్డారు. వీరందరినీ అధికమించి టైటిల్ దక్కించుకుని విజేతగా నిలిచిన పంకజ్‌కు 11 వేల సింగపూర్ డాలర్లు (భారతన కరెన్సీలో 7 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. పుణేలో జన్మించి బెంగుళూరులో స్థిరపడ్డ 39 ఏళ్ల పంకజ్ తన కెరీర్‌లో వివిధ ఫార్మాట్లలో 27 ప్రపంచ టైటిల్స్‌ను సాధించాడు.




# భారత్‌కు ఎటిపి ఛాలెంజర్స్ డబుల్స్ టైటిల్

**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్ డబుల్స్ టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. స్పెయిన్‌లో జరిగిన విలేనా ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన అనిరుధ్ చంద్రశేఖర్, నిక్కీ కలియంద పునాదా జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్లో అనిరుధ్, నిక్కీ ద్వయం 7-6 (7/2), 6-4తో మొనాకోకు చెందిన రొమైన్ అర్నియోదో-స్పెయిన్‌కు చెందిన ఇనిగో సెర్వాంటెస్ జోడీపై గెలిచింది. 87 నిముషాలపాటు జరిగిన ఈమ్యాచ్‌లో అనిరుద్-నిక్కీ నాలుగు ఎస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశారు. టైటిల్ గెలిచే క్రమంలో భారత్ జంట ఈ టోర్నీలో ఒక్క సెట్ మాత్రమే కోల్పోయింది. అనిరుధ్-నిక్కీ జోడీకి 6,845 యూరోలు (భారత్ కరెన్సీ ప్రకారం 6 లక్షల 31 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 100 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. 26 ఏళ్ల అనిరుధ్ ఈ ఏడాది మనకోర్ ఓపెన్, ఓల్‌రాస్ ఓపెన్ టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచి ఓల్‌రాస్ ఓపెన్, విలేనా ఓపెన్‌లలో టైటిల్స్ సాధించాడు.



## భారత్ మహిళల రగ్బీ టీమ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా రగ్బీఎమిరేట్స్ సెవెన్స్ ట్రోఫీలో భారత్ మహిళల జట్టు రజత పతకం కైవసం చేసుకుంది. నేపాల్‌లో జరిగిన ఈ సెవెన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో భారత్ 5-7 పాయింట్ల తేడాతో ఫిలి ప్పీన్స్‌చేతిలో ఓటమి పాలైంది. శిఖాయాదవ్ సారథ్యంలోని భారత్ జట్టు అంతకు ముందు సెమీ ఫైనల్లో 24-7 తేడాతో గువామ్‌పై గెలిచి పట్టికలో అగ్రస్థానంతో తుది పోరుకు చేరింది. భారత్ రగ్బీ ప్లేయర్లంతా సమష్టిగా సత్తా చాటారు. కఠిన ప్రత్యర్థులపై చక్కటి ప్రదర్శన కనపర్చడంతో రజత పతకం సాధించింది.

# మహిళల వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ విజయం




## స్కాట్లాండ్‌కు రెండో ఓటమి

### 11.4 ఓవర్లలో 100 పరుగుల టార్గెట్ ఛేదన

**న్యూఢిల్లీ:** మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ జట్టు మహిళల టీ20 ప్రపంచ కప్‌లో తమ రెండో లీగ్ మ్యాచ్‌లో గెలుపు ఖాతా తెరిచింది. తొలి మ్యాచ్‌లో సఫారీ చేతిలో ఓడిన 2016 టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్ తాజాగా గ్రూప్ బిలో జరిగిన పోరులో 6 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి స్వల్పంగా 99 పరుగులు చేసింది. ఓపెనర్లు సారా బ్రిస్ 2 పరుగులు, సస్కియా హార్లీ 11 పరుగులను ఆరంభంలోనే ఔట్ చేయడంతో స్కాట్లాండ్ తిరిగి పుంజుకోలేకపోయింది. వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ కేథరిన్ బ్రిస్ 25 పరుగులు, 1 ఫోర్, అయిల్సా లిస్టెర్ 26 పరుగులతో కాసేపు క్రీజులో నిలబడటంతో స్కాట్లాండ్ ఆ మాత్రమైనా స్కోరు చేయగలిగింది. కరీబియన్ బౌలర్లలో అఫీ ఫ్లెచెర్ 3 వికెట్లు తీయగా, చినెల్లి హెన్రీ, హేలీ మాథ్యూస్, కరిష్మా తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆరంభంలోనే ఓపెనర్లు స్టెఫానీ టేలర్ 4 పరుగులు, హేలీ మాథ్యూస్ 8 పరుగులతో వికెట్లను కోల్పోయి తడబడింది. అయితే క్వినా జోసెఫ్ 31 పరుగులు, డియాంద్రా డాటిన్ 28 పరుగులతో నాటౌట్‌గా, చినెల్లి హెన్రీ 18 పరుగులతో ధనాధన్ ఆట ఆడి వేగంగా మ్యాచ్‌ను ముగించారు. దీంతో విండీస్ 11.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసి గెలిచింది. ఒలివియా బెల్‌కు 2 వికెట్లు దక్కాయి. రాచెల్, ప్రపియనాజ్ ఛటర్జీ చెరో వికెట్ తీశారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలునష్టాల్లో ముగిసాయి. ఉదయం ఐటి స్టాక్స్ అండతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఆరంభ లాభాలు కోల్పోయి వరుసగా ఆరోరోజూ నష్టపోయాయ. ముఖ్యంగా ఎఫ్ఐఐసి అమ్మకాలు, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటి కారణాలతో పతనమయ్యాయి. ముఖ్యంగా హెచ్‌డి ఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర పతనం కాగా, నిఫ్టీ 24,800 పాయింట్ల స్థాయికి చేరింది. ఉదయం సెన్సెక్స్ 81,926.99 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,137.77 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 638.45 పాయింట్ల నష్టంతో 81,050 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.85 పాయింట్ల నష్టంతో 24,795.75 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.46 డాలర్ల వద్ద ట్రేడయింది.




# జర్మనీ కంపెనీపై అదానీ ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశంలో తమ సిమెంట్ వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు అదానీ గ్రూప్ సిద్ధమైంది. జర్మనీకి చెందిన హైడెల్‌బెర్గ్ మెటీరియల్స్ ఇండియన్ యూనిట్ హైడెల్‌బెర్గ్ సిమెంట్ ఇండియాను కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అదానీ గ్రూప్ కంపెనీ అయిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10వేల కోట్లకు కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. అదానీ గ్రూప్ కొనుగోలు వార్తల నేపథ్యంలో హైడెల్‌బెర్గ్ ఇండియా షేర్లు సోమవారం దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 18శాతం మేర లాభపడ్డాయి. బిఎస్ఇలో 17.95శాతం లాభంతో 52 వారాల గరిష్ట స్థాయికి రూ.257.85కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ షేరు ధర రూ.258కి చేరింది.



తర్వాత షేరు ధర క్షీణించింది. దేశంలో సిమెంట్ రంగంలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో అదానీ గ్రూప్ దూసుకెళుతోంది. 2022లో అంబుజా, ఎసిసిని హోల్సిమ్‌గ్రూప్ నుంచి కొనుగోలు చేసిన అదానీ గ్రూప్ తర్వాత పెన్నా, సంఘీ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. మరిన్ని కంపెనీల్లో వాటాల కొనుగోలుకు సిద్ధమవుతోంది. తద్వారా సిమెంట్ రంగంలో అగ్రగామిగా ఉన్న బిర్లాగ్రూప్ నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌ను దాటేసి నంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమిం చాలనుకుంటోంది. అటు అల్ట్రాటెక్ సైతం విస్తరణ పథంలో నడుస్తోంది. మరోవైపు హిడెల్‌బెర్గ్ సిమెంట్ కంపెనీ మైసెమ్, జువారీ సిమెంట్స్ పేరిట దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# వాణిజ్యం

## నిరాశపరచిన ఫెయిల్డ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 7:** ఫెయిల్డ్ ఐపిఒ సాజ్ హోటల్స్ ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో సాజ్ హోటల్స్ ఐపిఒ షేర్లు వాస్తర ఇష్యూ రేటు కంటే 15శాతం తగ్గింపు రేటు రూ.55 వద్ద ఒక్కో షేరు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో డిస్కౌంట్ రేటు వద్ద తొలిరోజు మార్కెట్లోకి ఐపిఒ షేర్లు అడుగుపెట్టడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు పూర్తిగా నిరాశ చెందారు. దీనికి ముందు గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లు ఎలాంటి ప్రీమియం లేకుండా ట్రేడింగ్




కొనసాగించిన విషయం విదితమే. వాస్తవానికి గ్రేమార్కెట్లు అనధికారిక పర్యావరణ వ్యవస్థ ఇక్కడ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడక ముందే షేర్లు ట్రేడింగ్ జరుగుతుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.63 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా 42.5లక్షల తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో కంపెనీ తన ఇష్యూ ధరను ఒక్కో షేరుకు రూ.65గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.30 లక్షలు పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ఇప్పటికే ఉన్న రిసార్ట్‌లను విస్తరించడానికి, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, సాధారణ కార్పొరేట్ ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కంపెనీ నిర్వహిస్తున్న రిసార్టులు ఈవెంట్స్, వెడ్డింగ్స్, మీటింగులు నిర్వహించుకునేందుకు వీలుగా ఉన్నాయి.




# అమెజాన్ చేతికి ఎంఎక్స్ ప్లేయర్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన విడియో స్ట్రీమింగ్ పోర్ట్ ఫోలియోను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా దేశీయ ఫ్రీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఎంఎక్స్ ప్లేయర్‌ను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీన్ని తమ ప్రకటనలతో కూడిన ఒటిటి సేవలందించిన స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మినీటీవీలో విలీనం చేసి అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌గా తీసు కొచ్చినట్లు వెల్లడించింది. ఎంతకు కొనుగోలు చేశారనే వివరాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులకు ఉచితంగా ప్రీమియం కంటెంట్‌ను అందించనున్నట్లు అమెజాన్ ఈ సందర్భంగా తెలిపింది. ఎంఎక్స్ ప్లేయర్ సేవలను యాప్, అమెజాన్‌డాట్ ఇన్ షాపింగ్ యాప్, ప్రైమ్ విడియో, ఫైర్ టీవీ కనెక్టెడ్ టీవీల్లో వీక్షించొచ్చని అమెజాన్ తెలిపింది. అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ విలీనం ఆటోమేటిక్‌గా జరిగిపోతుందని, ఇందుకోసంయాప్‌ని ఈఇన్‌స్టాల్ గానీ, అప్‌గ్రేడ్‌గానీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది.

# సోషల్ మీడియా వార్‌తో ఓలా ఎలక్ట్రిక్ షేర్ల పతనం..

**ముంబై, అక్టోబరు 7:** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మరోసారి పతనమయ్యాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదైన ఈ కంపెనీ, గరిష్ఠ స్థాయిల నుంచి దాదాపు 43శాతం పతనమైంది. కంపెనీ సేవలపై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న ఫిర్యాదులు దీనికి కారణమయ్యాయి. సోమవారం కూడా ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు 8శాతం మేర క్షీణించి రూ.90.37 వద్ద ట్రేడవుతున్నాయి. తాజా పతనానికి కంపెనీ సిఇఒ భవీశ్ అగర్వాల్, ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కర్మల మధ్య సోషల్ మీడియాలో నడిచిన వివాదమే కారణమని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీసుల గురించి కమెడియన్ ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో వీరి మధ్య వివాదం మొదలైంది. ఓలాకు తగినన్ని సర్వీసు సెంటర్లు లేవని, దీంతో కస్టమర్లు విసుగు చెందుతున్నారని పేర్కొంటూ తొలుత కునాల్ కర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన భవీశ్ అగర్వాల్ 'నీ కామెడీ కెరీర్ పూర్తవడంతోనే ఇలాంటి పెయిడ్ పోస్టులు పెడుతున్నావు' అంటూ విరుచుకుపడ్డారు. తన సర్వీసు ఓల సర్వీసు స్టేషన్ వద్ద విధులు నిర్వహిస్తే కామెడీ షోల కంటే ఎక్కువ మొత్తం ఇస్తానంటూ పేర్కొన్నారు. దీనికి ప్రతిగా కునాల్ కూడా 'అసంతృప్తితో ఉన్న కస్టమర్లకు పూర్తి రిఫండ్ ఇవ్వగలరా?' అంటూ సవాల్ విసిరారు. ఇలా సిఇఒ కమెడియన్‌ల మధ్య నెలకొన్న ఈ మాటల యుద్ధంలో కొందరు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కొందరు కునాల్ మాటలతో



ఏకీభవించగా, మరికొందరు భవీశ్‌కు అండగా నిలిచారు. కస్టమర్ల ఇబ్బందులను పట్టించుకోకుండా ఓ కమెడియన్‌తో ఇలా వాదనకు దిగడం సరికాదంటూ కొందరు విమర్శించారు. తన వాహనాన్నిసర్వీసు చేయలేదన్న కారణంతో ఓ కస్టమర్ సర్వీసు సెంటర్‌కు నిప్పు పెట్టిన ఉదంతాన్ని ఈ సందర్భంగా ఓ నెటిజన్ గుర్తుచేశారు.

# నేను బాగానే ఉన్నా.. రతన్ టాటా

**ముంబై, అక్టోబరు 7:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా సోమవారం ఆసుపత్రికి వెళ్లారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆయన, తన ఆరోగ్యంపై స్పష్టతనిచ్చారు. తాను బాగానే ఉన్నానని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. ఐసియులో చేరినట్లు వస్తున్న వార్తలను ఖండించారు. బిపి లెవల్స్ పడిపోవడంతో 86 యేళ్ల రతన్ టాటా, సోమవారం ఉదయం ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి వెళ్లారు. దీంతో ఆయన ఆరోగ్యంపై కథనాలు వచ్చాయి. ఆయనను ఐసియులో చేర్చినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. దీంతో రతన్ టాటా తన ఎక్స్ ఖాతాలో ప్రకటన విడుదల చేశారు. నా గురించి ఆలోచిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు. నా ఆరోగ్యం గురించి జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. వయసు రీత్యా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో మెడికల్ చెకప్ చేయించుకుంటున్నా. ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను క్షేమంగానే ఉన్నా. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయొద్దని ప్రజలు, మీడియాను కోరుతున్నా అని ఆయన వెల్లడించారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.